ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు కార్యకలాపాలు

# ANDHRA PRADESH
# LEGISLATIVE COUNCIL DEBATES

అధికార నివేదిక

**OFFICIAL REPORT**

మంగళవారము, నవంబరు 13, 2007

1వ శా. ప. III స. వాల్యూం -- IV నంబరు -- 4

శక సంవత్సరము - 1929, కార్తీకం - 22

**TUESDAY, THE 13th NOVEMBER, 2007**

**1 L.C. III S. VOL-- IV No. - 4**

22 - Karthik, 1929 - S.E.

#

శాసన పరిషత్తు సచివాలయము
పబ్లిక్ గార్డెన్స్
హైదరాబాదు - 500 004

**LEGISLATURE SECRETARIAT**
**PUBLIC GARDENS**
**HYDERABAD**
**500 004.**

ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు

ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| ఛైర్మన్ | ః | డా. ఎ. చక్రపాణి |
| డెప్యూటి ఛైర్మన్ | ః | శ్రీ మహమ్మద్ జానీ |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | ః | శ్రీ వాసిరెడ్డి వరద రామారావు |
| | | శ్రీ బి.కమలాకర రావు |
| | | డా. రాయపాటి శ్రీనివాస్ |
| | | డా.(శ్రీమతి)మసాల పద్మజ |
| కార్యదర్శి | ః | శ్రీ కె. తుల్జానంద్ సింగ్ |
| అదనపు కార్యదర్శులు | ః | శ్రీ కె. గోపాలకృష్ణయ్య |
| | | శ్రీ ఎస్. రాజ సదారామ్ |
| సంయుక్త కార్యదర్శి | ః | శ్రీ ఎన్. అంజయ్య |
| ఉప కార్యదర్శులు | ః | శ్రీ డి.శివరావు |
| | | శ్రీ ఎం. పాండురంగాచార్య |
| | | శ్రీ ఎం.వి.వి.సత్యానందం |
| | | శ్రీ పి. సీతారాములు |
| | | శ్రీ కె.ఎ.నర్సింహరాజు |
| | | శ్రీ డి. నర్సింహులు |
| సహాయ కార్యదర్శులు | ః | శ్రీ పి.సత్యనారాయణ |
| | | శ్రీ కె. సుభాష్ చంద్రబోసు |
| | | శ్రీ కె. తులసీరాం |
| | | శ్రీ డి. సత్యనారాయణ |
| | | శ్రీ ఎ. రామిరెడ్డి |
| | | శ్రీ టి. రామచందర్ |
| | | శ్రీమతి వి. గిరిజా సుందరి |
| | | శ్రీ ఎస్. జయరాం |
| | | శ్రీ ఎన్.కె.బెంజమిన్ |
| | | శ్రీ కె. జగన్నాధరావు |
| | | శ్రీ మహ్మద్ జహీరుద్దీన్ |
| | | శ్రీమతి ఎ.సాయిలక్ష్మి |
| | | శ్రీ ఎం. నాగోరామ్ |
| | | శ్రీమతి పి.సుబ్బమ్మ |
| | | శ్రీమతి ఎస్.ఎ.జ్యోతి |
| | | శ్రీ జి.వెంకట కృష్ణ |
| చీఫ్ రిపోర్టర్ | ః | శ్రీమతి టి.సుశీల |

------

# ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు చర్చలు
## అధికార నివేదిక

**(మొదటి శాసన పరిషత్తు )**
**(మూడవ సమావేశము : నాల్గవ రోజు )**
**మంగళవారము, నవంబరు 13, 2007**
**సభ ఉ. గం. 10.00 లకు ప్రారంభమైనది**
**( గౌ. ఛైర్మన్ అధ్యక్ష స్థానములో వున్నారు )**

&&&&&&&&&&

విషయ సూచిక

1. సభా కార్యక్రమము
   వాయిదా తీర్మానముల గురించి
2. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు
3. సభా సమక్షము నందు ఉంచబడిన పత్రములు
4. ప్రత్యేక ప్రస్తావన
5. లఘుచర్చ
   స్థానిక సంస్థల పనితీరు గురించి

-------------

## సభా కార్యక్రమము

### వాయిదా తీర్మానముల గురించి

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావుః అధ్యక్షా, వాయిదా తీర్మానాలను చదవండి.

శ్రీ దాడి వీరభద్రరావుః అధ్యక్షా, గల్ఫ్ బాధితుల గురించి చర్చించడానికి ప్రశ్నోత్తరాల సమయం తర్వాత అవకాశమివ్వండి.

MR.CHAIRMAN: I have received four Adjournment Motions today:

1. Adjournment Motion given notice of by Sri Dadi Veerabhadra Rao garu and others regarding the suicides of people who came back from gulf countries and the failure of the Government in providing them financial assistance is disallowed.

2. Adjournment Motion given notice of by Sri Puvvada Nageshwara Rao garu and others regarding implementation of assurance given by the Government for protection of Government lands and distribution of lands to the landless poor is disallowed.

3. Adjournment Motion given notice of by Sri Cherupally Seetha Ramulu garu regarding the need to solve the problems of Handloom Weavers is disallowed and

4. Adjournment Motion given notice of by Sri Syed Altaf Hyder Razvi garu regarding unauthorised constructions on notified wakf land of Ashoorkhana Ali Saadh, Mamidipalli Village, Saroornagar Mandal, Ranga Reddy District is disallowed.

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

### ఇందిరమ్మ పథకం క్రింద గృహాల మంజూరు

ప్రశ్న నెం .31(198)

సర్వశ్రీ చుక్కా రామయ్య(వరంగల్, ఖమ్మం, నల్గొండ), బాలసుబ్రహ్మణ్యం విటపు(ప్రకాశం, నెల్లూరు, చిత్తూరు), కచ్చా జార్జి విక్టర్, కె.ఎస్.లక్ష్మణరావు(కృష్ణా, గుంటూరు), పువ్వాడ నాగేశ్వరరావు, జల్లి విల్సన్, పోచింరెడ్డి సుబ్బారెడ్డి – గౌరవనీయులైన గృహ నిర్మాణ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

అ) ఇందిరమ్మ పథకం క్రింద మంజూరుచేసిన మొత్తం గృహాల సంఖ్య ఎంత;

ఆ) ఇప్పటివరకు నిర్మించిన గృహాల సంఖ్య ఎంత;

ఇ) మిగిలిన గృహాలను పూర్తి చేయకపోవడానికి గల కారణాలు ఏమిటి;

ఈ) స్టీలు, సిమెంట్ ధరలలో పెరుగుదలవల్ల ఇందిరమ్మ లబ్ధిదారులకు ఇచ్చిన మొత్తాన్ని పెంచే ప్రతిపాదనలు ఏవైనా ఉన్నాయా?

గృహ నిర్మాణ శాఖామంత్రి ( శ్రీ బొత్స సత్యనారాయణ)ః

అ) ఇందిరమ్మ పథకం క్రింద గ్రామీణ ప్రాంతాలలో 16,77,976 గృహాలను, పట్టణ ప్రాంతాలలో 1,85,758 గృహాలను మంజూరు చేయడమయింది.

ఆ) 22.9.2007 తేదీనాటికి గ్రామీణ ప్రాంతాలలో 9,19,530 గృహాలు, పట్టణ ప్రాంతాలలో 36,182 గృహాలు పూర్తయ్యాయి.

ఇ) ఇళ్ల స్థలాలు లభ్యంగా లేకపోవడం, స్థలాలను చదును చేయలేకపోవడం మిగిలిన గృహాల నిర్మాణాన్ని పూర్తి చేయలేకపోవడానికి గల కారణాలలో ఒకటిగా వుంది. కొన్ని జిల్లాలలో, మారుమూల, సుదూర ప్రాంతాలకు సామాగ్రులను రవాణా చేయడంలో ఇబ్బందివల్ల నిర్మాణ ప్రగతి మందకొడిగా వుంది. ఏమైనప్పటికీ, ఆటంకాలను అధిగమించి, కార్యక్రమాన్ని పూర్తి చేయడానికి చర్యలను తీసుకొనడమయింది.

ఈ) అవునండీ. స్వయం సహాయక గ్రూపు (ఎస్‌హెచ్‌జి) ద్వారా బ్రిడ్జిలోన్ అందుబాటును రూ.20,000/-లకు పెంచడమయింది.

శ్రీ చుక్కా రామయ్యః అధ్యక్షా, ఇండ్ల నిర్మాణానికి ప్రభుత్వం ఇచ్చే డబ్బు కొరతగా ఉండడంవలన చాలా ఇండ్లు పునాదిలో ఆగిపోయాయి. కొన్ని ఇండ్లు కప్పు దశలో ఆగిపోయాయి. అలా కొన్ని ఇండ్లు పూర్తి చేయలేని పరిస్థితిలో ఉన్నాయి. కావున ఇంటి నిర్మాణానికి కేటాయించే మొత్తం డెబ్బై వేలకు పెంచే అవకాశాం ఉన్నదా అని అడుగుతున్నాను.

శ్రీ బొత్స సత్యనారాయణః అధ్యక్షా, ప్రభుత్వం ఇరవై ఐదు వేల నగదుతోబాటు మూడు వేల రెండు వందల రూపాయలు పనికి ఆహార పథకం కింద ఇస్తున్నాం. లోతట్టు ప్రాంతాలలో ఇండ్లు కడుతున్న ఇండ్లనన్నింటినీ గ్రౌండ్ లెవల్ చేసుకోవడానికి అయిదు వేల రూపాయలు కూడా ఇస్తున్నాం. వాటితోబాటు పది వేల రూపాయలు మొదటి విడద ఇందిరమ్మ కార్యక్రమంలో భాగంగా లబ్ధిదారులకు ఇండ్ల నిర్మాణంకోసం పావలా వడ్డీకి రుణం ఇవ్వడం జరుగుతుంది. రెండో విడతలో ఈ మొత్తాన్ని పది వేల రూపాయలనుంచి ఇరవై వేల రూపాయలకు పెంచుతూ బ్యాంకర్స్‌తో జరిగిన మీటింగ్‌లో నిర్ణయం తీసుకున్నాం. ఇప్పటినుంచి కడుతున్న ఇండ్లకు ఇరవై వేల రూపాయలు ఇస్తున్నాం. గత ప్రభుత్వ కాలంలో 22,500 రూపాయలు మాత్రమే ఇచ్చేవారు. ఇప్పుడు పావలా వడ్డీ రుణం కాంపొనెంట్‌తో, మిగతా కాంపొనెంట్స్‌తో కలిపి 41,250 రూపాయలు, రెండో విడత కార్యక్రమంలో 51, 250 రూ.లు ఇవ్వడం జరుగుతుందని మీద్వారా గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను.

శ్రీ చుక్కా రామయ్యః అధ్యక్షా, ఇండ్ల నిర్మాణ వ్యయం డెబ్బై వేల రూపాయలకు పెంచే అవకాశమున్నదా అని అడుగుతున్నాను.

శ్రీ విటాపు బాలసుబ్రహ్మణ్యంః అధ్యక్షా, మంత్రిగారు చెప్పిన లెక్కల ప్రకారం పట్టణాల్లో ఇండ్ల నిర్మాణానికి, గ్రామాల్లో ఇండ్ల నిర్మాణానికి చాలా తేడా కనిపిస్తుంది. పట్టణ ప్రాంతాలలో 1,75,758 ఇండ్లు మంజూరైతే కేవలం 30,600 మాత్రమే పూర్తి అయ్యాయి. నెల్లూరు నియోజకవర్గంలో రాష్ట్రంలో ఎక్కడా లేనంత దయనీయ స్థితిలో ఈ కార్యక్రమం అమలవుతున్నది. పట్టణాల్లో ఇది అమలుకావడానికి ప్రత్యేకమైన చర్యలేమైనా ప్రభుత్వం తీసుకుంటుందా అని మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను. రెండోది, మా జిల్లాలో ఉన్న చల్లా యానాది గిరిజనులు ఎవరూ ఇండ్లు కట్టుకొవడానికి ముందుకు రావడంలేదు. వారు పూరి గుడిసెల్లో ఉంటారు. వారికి ఇండ్లు కట్టుకొని నివసించే అలవాటు లేదు. వారు పేదవారిలో ఇంకా పేదవారు. అలాంటివారికి ఈ పథకం అమలుకావడానికి ప్రభుత్వం ఏమైనా ప్రత్యేక ఏర్పాటు చేశారా అని మీద్వారా తెలియజేయాలని కోరుతున్నాను. అట్లాగే గిరిజనులు సంఘాలుగా ఏర్పడి కలసికట్టుగా ముందుకు వచ్చి ఇండ్ల

నిర్మాణం కలిసి చేసుకోవాలంటే వారికి ఆ అవకాశం కల్పించే అవకాశముందా అని మీద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను.

శ్రీ బొత్స సత్యనారాయణః అధ్యక్షా, గౌరవసభ్యులు రామయ్యగారు ఇంటి నిర్మాణ వ్యయం డెబ్బై వేల రూపాయలకు పెంచే అవకాశమున్నదా అని అడిగారు. పట్టణ ప్రాంతాలలో యూనిట్ వ్యయం డెబ్బై వేల రూపాయలకు పెంచడం జరిగింది. బ్యాంకర్లు కూడా ఇందుకు అంగీకరించారు. ఇందులో లోన్ కాంపొనెంట్, ప్రభుత్వ సబ్సిడీతో నలభై వేల రూపాయలకు పెంచడం, బ్యాంకర్లు కూడా ముప్పై వేల రూపాయలకు పెంచడానికి అంగీకరించారు. ఇంకొక గౌరవసభ్యులు పట్టణ ప్రాంతాల్లో ఇండ్ల నిర్మాణం మందకొడిగా జరుగుతున్నదని, త్వరితగతిన జరగడానికి చర్యలేమైనా తీసుకుంటున్నారా అని అడిగారు. పట్టణ ప్రాంతాల్లో యూనిట్ నిర్మాణ వ్యయం నలభై వేలు సరిపోకపోవడంతో మరో ముప్పై వేల రూపాయలు పెంచడం జరిగింది. అంతే కాకుండా స్మార్ట్ సిస్టమ్‌ను కూడా ప్రారంభించడం జరిగింది. ఆసక్తి ఉన్న లబ్ధిదారులు ముందు పెట్టుబడి పెట్టి నిర్మాణం చేసుకుంటే తరువాత చెక్ మెజర్‌మెంట్స్ తీసుకొని బిల్లు చెల్లించే ఏర్పాటు చేయడం జరిగింది. అలా కాకుండా లబ్ధిదారులకు కావలసిన సిమెంట్, ఇటుకలు స్థానికంగా అందుబాటులో ఉన్న చోట నుంచి సేకరించే ఏర్పాట్లు చేస్తున్నాం.

ఇంతకు ముందు పునాది వేసుకుంటే పది బస్తాల సిమెంట్ ఇచ్చే వారం, ఇప్పుడు దానిని యాభై బస్తాలకు పెంచడం జరిగింది. స్థానికంగా అందుబాటులో ఉండే ఇనుము, సిమెంట్ సేకరించడంకోసం జాయింట్ కలెక్టర్‌కు అధికారం ఇవ్వడం జరిగింది. జిల్లాను యూనిట్ కాస్ట్‌గా తీసుకొని ఎస్ఎస్ఆర్ రేట్ల ప్రకారం స్టీల్, సిమెంట్ స్థానికంగా అందుబాటులో ఉన్నవి సేకరించి త్వరితగతిన ఇండ్ల నిర్మాణం పూర్తి చేయాల్సిందిగా ఆదేశాలిచ్చాం. పట్లణ ప్రాంతాల్లో ఇండ్ల నిర్మాణంకోసం ఇప్పటికే ఎక్స్‌ప్రెషన్ ఆఫ్ ఇంటరెస్ట్ పిలిచాం. గ్రౌండ్‌ఫ్లోర్ ప్లస్ వన్ నిర్మాణంకోసం త్వరలో సమావేశాలు జరిపి, సంబంధిత శాసనసభ్యులను, మున్సిపల్ అధికారులను, ఛైర్మన్లతో జాయింట్ కలెక్టర్‌తో ఒక సమావేశం ఏర్పాటు చేస్తున్నాం. అక్కడ స్థానికంగా ఉన్న పరిస్థితులను బట్టి కార్యక్రమాలను రూపొందిస్తున్నాం. రాష్ట్ర వ్యాప్తంగా పాలసీ తీసుకొనడమే కాకుండా స్థానికంగా ఉన్న మనోభావాలను, ఆలోచనలకు అనుగుణంగా ప్రభుత్వం ఆలోచన చేయాలని త్వరలో ఒక సమావేశాన్ని తిరుపతి నుంచి ప్రారంభిస్తున్నామని గౌరవసభ్యులకు మీద్వారా తెలియజేస్తున్నాను. మందకొడిగా జరుగుతున్న ఈ కార్యక్రమాన్ని వేగవంతం చేయడానికి ప్రయత్నిస్తున్నాం కావున గౌరవ సభ్యులు కూడా ఆ సమావేశాలకు వచ్చి మంచి సూచనలు, సలహాలు ఇవ్వవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ కె.ఎస్. లక్ష్మణరావుః అధ్యక్షా, మంత్రిగారు ఇండ్ల నిర్మాణం వేగంగా జరగకపోవడానికి కారణాలు చెప్పారు. నిరుపేదల్లో రెండు రకాలవారున్నారు. ఇండ్ల స్థలాలు ఉన్న నిరుపేదలు, ఇండ్ల స్థలాలు లేని నిరుపేదలు. ఇండ్ల స్థలాలున్న నిరుపేదలకు మాత్రమే ఇచ్చి ఇండ్ల స్థలాలు లేని అనేక వేల మంది నిరుపేదలకు ఈ అవకాశం కల్పించలేదని విమర్శలు వస్తున్నాయి. కావున, దీనికి మంత్రిగారు సమాధానం చెప్పవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ బొత్స సత్యనారాయణః అధ్యక్షా, ఇందాక గౌరవసభ్యులు అడిగిన ప్రశ్నలో గిరిజనుల గురించి అడిగారు. వారు కొండ ప్రాంతాల్లో నివసిస్తున్నందువల్ల అక్కడ వారికి ఇల్లు కట్టడానికి నిర్మాణ సామాగ్రి అక్కడికి చేరవేయడానికి చాలా కష్టముందని వారు చెప్పారు. అటువంటి ప్రాంతాలలోని వారు శ్లాబ్ వేసుకొని శాశ్వత గృ

హాలు నిర్మించుకొనే అవకాశం తక్కువగా ఉన్నందున సెమీ పర్మనెంట్ ఇల్లు నిర్మించుకోవడానికి మంజూరు చేయడం జరుగుతుంది. పెంకులతో లేదా రేకులతో ఇల్లు నిర్మించుకోవడానికి అవకాశమిస్తున్నాం. అంతే కాకుండా కొండ ప్రాంతాల్లో నిర్మాణ సామాగ్రి రవాణా చేయడం వ్యయంతో కూడుకున్న పని కాబట్టి అందుకు అదనంగా అయిదు వేల రూపాయలు రవాణా ఖర్చులకోసం ఇవ్వడానికి ప్రభుత్వం నిర్ణయించింది. ఈ కార్యక్రమం అమలు జరుగుతోంది.

ఉ.10.10

గిరిజనులు కొంతమంది కలిసి సంఘాలుగా ఏర్పడి మేమే కడతాము అని ముందుకు వస్తే మీరు అవకాశం ఇస్తారా? అని వారు అడుగుతున్నారు. ఎవరైనా వాలంటరీ ఆర్గనైజేషన్స్ గాని, గిరిజన సంఘాలు గాని ముందుకు వచ్చి ఇదిగో మేము వంద ఇళ్లు రెస్పాన్సిబిలిటి తీసుకుంటాము, మేము కట్టిస్తాము, తప్పకుండా చేస్తాము అని వస్తే అన్నింటికి ఒకే పాలసీ కాకుండా ఆ సంఘం తాలూకు స్థితిగతులను, పూర్వ పరిస్థితులను తెలుసుకొని తప్పకుండా దానికి కూడా అవకాశం యివ్వడం జరుగుతుంది అనే విషయాన్ని తమ ద్వారా తెలియజేస్తున్నాను. మరొక గౌరవసభ్యులు పట్టణ ప్రాంతాలకు సంబంధించి ఇళ్ల స్థలాలు లేవనే విషయాన్ని గుర్తించారు. స్థలాలు లేకపోవడం వల్ల, స్థల సేకరణ సమస్య వల్ల ఇళ్లు కట్టడం ఆలస్యమౌతుంది అని చెబుతున్నాను. మొదటి విడతలో ఇప్పటికే 80 నుంచి 85 శాతం ఇళ్ల స్థలాలను సేకరించడం, వారికి కేటాయించడం కూడా జరిగింది. రెండవ విడత ఇందిరమ్మ కార్యక్రమంలో మన రాష్ట్రం మొత్తం మీద నాలుగు లక్షల అరవై ఐదు ఇళ్ల స్థలాలు కావాలని లెక్కలు కూడా వచ్చాయి. కాబట్టి, తద్వారా మనకు అవసరమైనంత మేరకు ఇప్పటికే అధికారులకు ఆదేశాలిచ్చాము, దాని ప్రకారమే స్థల సేకరణ చేయడం జరుగుతుంది. వీటిన్నింటిని క్రోడీకరించి జరుగుతున్న ఆలస్యాన్ని మనం అధిగమించాలనే ఉద్దేశంతోనే ఈ సమావేశాలను పెట్టి పట్టణ ప్రాంతాల్లో ప్రత్యేకమైన దృష్టితో చేయాలనే ఆలోచనతో ఈ కార్యక్రమాన్ని చేస్తున్నామని మనవి చేస్తున్నాను. పట్టణ ప్రాంతాల్లో నిజంగా ఎవరైతే అర్హులు ఉన్నారో వారందరికి కూడా ఇళ్లు కట్టించడం అంటే పాకలో వున్న వారికైతే ఆ పాక తీసి కట్టే ఏర్పాటు చేయడం, పాకలో కాకుండా అద్దె ఇళ్లలో వుంటున్నవారిని రెండు విడతల్లోనూ గుర్తించడం జరిగింది. వారికే కాకుండా డిసెంబరు తరువాత ఇందిరమ్మ మూడవ విడతలో కూడా సెలక్షన్ ప్రారంభిస్తున్నాము, తప్పకుండా అందరికీ యివ్వడం జరుగుతుందనే విషయాన్ని తెలియజేస్తున్నాను.

మిస్టర్ చైర్మన్ ః శ్రీ పువ్వాడ నాగేశ్వర రావు గారు.

శ్రీ పువ్వాడ నాగేశ్వర రావు గారు ః అధ్యక్షా, ఈ ప్రభుత్వం చాలా ప్రెస్టీజియస్‌గా తీసుకున్న స్కీములో....

MR.CHAIRMAN: This subject has come before the house. I kept it as a subject for short duration discussion. Minister has got lot of information and material with him. So, he has given you all answers also. Why can't you take a chance next day? Four other Signatories four are also left the house Mr. Subba Reddy.

Sri Puvvada Nageswara Rao ః As suggested by you Sir, special discussion వుంది.

MR. CHAIRMAN ః You are signatory. That is why, I am calling you.

శ్రీ పువ్వాడ నాగేశ్వర రావు : ఈ లోపుగా చిన్న సబ్‌మిషన్ వుంది. సార్ అక్రమాలు జరగడానికి అవకాశాలు లేవన్నారు, ఒక వేళ జరిగితే సరిచేయడానికి ప్రభుత్వం వైపు నుంచి అన్ని చర్యలు తీసుకుంటామని చెప్పారు. రెస్పాన్సిబుల్ పర్సన్స్ నుంచి పబ్లిక్ రిప్రజెంటేటివ్స్ నుంచి అక్రమాలు కొన్ని జిల్లాల్లో జరిగాయని వాటిలో ప్రత్యేకంగా ఖమ్మం జిల్లాలో, కడప జిల్లాలో ఇంకా ఇతర జిల్లాల్లో మీ దృష్టికి ఏమన్నా వచ్చాయా? వస్తే వాటిని సరిచేయడానికి ఏమన్నా మెకానిజం వుందా? ఇంకా మీకు స్పెసిఫిక్‌గా కావాలంటే ఖమ్మం జిల్లాలో కూసుమంచి మండలంలో గైకోళ్లపల్లి అనే గ్రామంలో ఇటువంటి ఇర్రెగ్యులారిటీస్ మీద కలెక్టరుకు రిప్రజెంటేషన్ ఇచ్చాను. They have enquired. ఇర్రెగ్యులారిటీలు ఉన్న మాట వాస్తవమే. ఆ లిస్టులోకి రావాల్సిన లబ్ధిదారులు 22 మందిని ఎంపిక చేసి కూడా ఆ లిస్టులో వెయ్యలేదు. కారణాలేమైనా కూడా మొదటి విడతలోగాని, రెండవ విడతలోగాని వెయ్యలేదు. దీన్ని సరిచేస్తామని చెప్పారు గాని, సరిచెయ్యలేదు. నేను ఎందుకు చెబుతున్నానంటే గవర్నమెంట్ day in and day out. ఇందిరమ్మ కార్యక్రమాన్ని ప్రిస్టీజియస్‌గా తీసుకుని ఏమన్నా పొరపాట్లు జరిగితే బయట పెట్టండి. We take the challenge. రెస్పాన్సిబిలిటీ తీసుకుంటాము, అటువంటి వాళ్లు ఎవరికైనా డబ్బులు కూడా ఇప్పిస్తామని చెబుతున్నారు. ఇంత ప్రిస్టీజియస్ స్కీములో స్పెసిఫిక్‌గా పబ్లిక్ రిప్రజెంటేటివ్‌లు ఇచ్చినటువంటివి ఎంక్వైరీ చేయడానికి ఏదైనా స్పెషల్ మెకానిజం పెడతారా? చర్యలేమైనా తీసుకుంటారా? ఇటువంటివి ఏమైనా ఇంతకుముందు మీ దృష్టికి వస్తే తీసుకున్న చర్యలేమిటో దయచేసి చెబుతారా?

శ్రీ బొత్స సత్యనారాయణ : అధ్యక్షా, గౌరవ సభ్యులు నాగేశ్వరరావుగారు ఇర్రెగ్యులారిటీస్ మీద ప్రశ్నించడం జరిగింది. మరి స్పెషల్ మెకానిజం ఏమైనా పెట్టారా అని అన్నారు, అది ఇప్పటికే ప్రాసెస్‌లో వుంది. ముఖ్యంగా సి.పి.ఐ. పార్టీ వారు దీనికి సంబంధించి 240 ఉత్తరాలను మాకు వ్రాయడం జరిగింది. నిన్న గపూర్ గారు ఇచ్చిన దానితో కలిపి 241. అవి సి.పి.ఐ. నుంచి కాదు, సి.పి.ఎం. కర్నూలు నుంచి వచ్చాయి. ఉత్తరాలు రాగానే దీన్ని పరిశీలిస్తున్నాము అని ఏదో యాజ్ యూజ్వల్‌గా రాయడం సాంప్రదాయం కాదు కాబట్టి గౌరవ ప్రజా ప్రతినిధులు, ఎం.ఎల్.ఏలు, ఎం.ఎల్.సిలు, ఎంపిలు, క్షేత్రస్థాయిలో ఉన్న పార్టీ కార్యకర్తలు వారందరూ రాస్తున్నారు కాబట్టి దానికి తగ్గట్టుగా పూర్తి వివరాలను ఇవ్వాలన్న ఆలోచనతో ఇప్పటికే 175 ఉత్తరాలకు మేము సమాధానం చెప్పడం జరిగింది. వాస్తవ పరిస్థితిని తెలుపుతూ ఇచ్చిన లేఖలో వాస్తవం ఉంటే మీరు వ్రాసిన లేఖలో ఈ సమాచారం మాకు ఇచ్చారు, ఇది వాస్తంగా అక్కడ వుంది దీన్ని రెక్టిఫై చేస్తున్నాము, ఈ చర్యలు తీసుకున్నామని సమాచారం ఇస్తున్నాము. అది వాస్తవం కాకపోతే మీరు చెప్పిన విషయాలు వాస్తవం కాదు, ఈ విషయం మా అధికారుల దృష్టికి కూడా వచ్చింది, మా అధికారుల ద్వారా ఈ సమాచారం తెప్పించాము అని చెప్పి వివరాలను వారికి తెలియజేస్తున్నాము. వాస్తవంగా వారిచ్చిన సమాచారంలో ఇర్రెగ్యులారిటీస్ ఉన్నాయంటే, ముఖ్యంగా ఇక్కడ రెండు రకాల ఇర్రెగ్యులారిటీలు ఉంటాయి. ఒకటి వారు చెప్పిన దాంట్లో అర్హులైనవారు ఇంక్లూడ్ కాకపోతే అదొకటి, రెండవది మనమిచ్చిన నార్మ్స్ ప్రకారం కాకుండా పెద్దవారికెవరికైనా ఇల్లు ఇస్తే అదొక ఇర్రెగ్యులారిటి. ఇంక్లూషన్ అనే ఇర్రెగ్యులారిటీ కాకుండా రెండవ ఇర్రెగ్యులారిటీ గాని జరిగితే ప్రభుత్వం తరపు నుంచి వెయ్యి రూపాయల పారితోషికం ఇస్తామని ప్రకటించడం జరిగింది. ఆ వెయ్యి రూపాయలను ఎవరైతే ఇన్‌ఫర్మేషన్ పంపిస్తున్నారో వారికి, వెరిఫై చేసిన వారికి, సరియైన సమాచారం ఇచ్చిన ప్రతి ఒక్కరికి కూడా పారితోషికాన్ని ఇవ్వడానికి చర్యలు ఇప్పటికే చేపట్టాము. అటు సి.పి.ఎం. సోదరులు గాని, సి.పి.ఐ. సోదరులు గాని, మిగతా ప్రజాప్రతినిధులు ఎవరు పంపించినా, అధికారుల దగ్గర నుంచి వచ్చినా, అంతేకాకుండా నిన్న మొన్న నాలుగు రోజుల నుంచి ఆంధ్రజ్యోతి పత్రికలో కూడా దీనిపై కథనాలు వస్తున్నాయి. అందులో ఈ పథకంలో ఈ విధంగా జరిగాయని ఫోటోలతో సహా వస్తున్నాయి. అవన్నీ కూడా వెరిఫై

చేస్తున్నాము. అందులో ఎన్ని వాస్తవాలున్నాయో పరిశీలించి ఒక వేళ వాస్తవమైతే అధికారుల మీద కూడా చర్యలు తీసుకోమని చెప్పి మేము ఆదేశాలిచ్చాము. ఒకవేళ అది గాని కరెక్టుగా వుంటే అధికారుల మీద చర్యలు తీసుకోవడంతో పాటు, ఆంధ్రజ్యోతి పత్రికకు కూడా వెయ్యి రూపాయల పారితోషికాన్ని కూడా పంపించడానికి ప్రయత్నం చేస్తున్నాము. ఒక్క నిమిషం సమయాన్ని తమ దగ్గర తీసుకుంటున్నాను అధ్యక్షా. ఎందుకంటే ఇవాళ పరిస్థితుల్లో ఈ ప్రక్రియకు సంబంధించి దేశంలో ఎప్పుడూ కూడా ఇలాంటి ప్రయత్నం జరగలేదు. గౌరవ ముఖ్యమంత్రి రాజశేఖర రెడ్డి గారు ఎవరైతే నిరుపేదలు వున్నారో, ఎవరైతే నేను సొంత ఇంట్లో ఉండగలనని కలలు కంటున్నారో వారందరికీ కూడా ఇళ్లు ఇవ్వాలన్న ఆలోచనతో ఒక బృహత్తరమైన కార్యక్రమాన్ని రూపొందించారు. దేశం మొత్తం మీద భారత్ నిర్మాణ్ అనే ప్రణాళిక ప్రకారం యూ.పి.ఎ. ప్రభుత్వం 20 లక్షల ఇళ్లు కడుతుంటే, ఒక్క ఆంధ్ర రాష్ట్రంలోనే 20 లక్షల ఇళ్ల నిర్మాణం మొదటి విడత ఇందిరమ్మ కార్యక్రమంలో చేపట్టడం జరిగింది. ఇలాంటి పెద్ద కార్యక్రమం జరుగుతున్నపుడు ఎక్కడైనా చిన్న చిన్న పొరపాట్లు జరుగుతాయి. అయితే గత ప్రభుత్వం లాగా పొరపాట్లు జరిగితే జరుగుతాయి అని చెప్పడానికి మేము తయారుగా లేము. పొరపాటు జరిగిన దాన్ని, దృష్టికి వచ్చిన దాన్ని, తప్పకుండా ఆ పొరపాటు చేసిన వ్యక్తి మీద చర్యలు తీసుకోవాలి, చర్య తీసుకొని తద్వారా దాన్ని రెక్టిఫై చేసి రాబోయే కాలంలో మళ్లా ఆ పొరపాటు జరగకుండా చెయ్యాలి అని ప్రభుత్వం కృత నిశ్చయంతో చేస్తున్నాము, తప్పకుండా నాగేశ్వరరావు గారు చెప్పినట్లు ఇప్పటికే ప్రత్యేకంగా ఆ మెకానిజం ఇన్‌వాల్వ్ అయి వుంది అని వారికి మీ ద్వారా తెలియజేస్తున్నాను. తప్పకుండా ఈ కార్యక్రమాన్ని చేస్తామనే విషయాన్ని చెబుతూ, ఈ విధంగా సమాచారం వుంటే మాకు పంపిస్తే దాని మీద కూడా తప్పకుండా చర్యలు తీసుకుంటామనే విషయాన్ని తెలియజేస్తున్నాను.

శ్రీ పువ్వాడ నాగేశ్వర రావు ః అధ్యక్షా, నేను స్పెసిఫిక్‌గా మీ ద్వారా ప్రశ్న వేసాను. ఇర్రెగ్యులారిటీస్ కరెక్ట్ చేయడానికి మీ దగ్గర మెకానిజం ఏదైనా వుందా అన్నాను, వుందని చెప్పారు. నేను ఒక అభ్యంతరం తెలియజేస్తూ లెటర్ ఇచ్చానన్నాను. Is it correct or not? ఒకవేళ లేకపోతే సమాచారం తెప్పించండి, ఇప్పటికి రెండు నెలలు అయ్యింది. అయినాసరే ఈ వేదిక నుంచే మళ్లా నేను వారికి చెప్పాను, పలానా ఊళ్లో, పలానా మండలంలో ఇటువంటి ఇర్రెగ్యులారిటీ జరిగింది. వారు జరిగిందని ఒప్పుకున్నారు. కానీ రెక్టిఫై చెయ్యలేదు. రెక్టిఫికేషన్ చేస్తారా, చెయ్యరా? సభాముఖంగా వచ్చిన వాటికి కూడా సమాధానం ఇవ్వరా? ఇక్కడే ఇవ్వకపోతే ఇంకా బయట మీరు ఏం చేస్తారు?

శ్రీ బొత్స సత్యనారాయణ ః అధ్యక్షా, నేను ముందే చెప్పాను, నాగేశ్వరరావు గారు చెప్పిన విషయాన్ని తప్పకుండా మా దృష్టికి వచ్చిన వెంటనే మేము రెక్టిఫై చేస్తాము.

ఉ.10.20

ఇప్పుడేదైతే చెప్పారో దానిని ఎంక్వైరీ చేయించి అది వాస్తవం అయితే నూటికి నూరు శాతం అది చేసి మీకు తెలియజేస్తాను.

MR. CHAIRMAN: The subject has come before the house for discussion and Hon'ble Minister has got a lot of information with him. There are several signatories. Please co-operate with the Chair.

శ్రీ దాడి వీరభద్రరావు : అధ్యక్షా, ఈ రోజు పేపర్‌లో చదివాము. వాలంటరీ డిస్‌క్లోజర్ స్కీమును గురించి, ఆ స్కీమును ఏ అధికారంతో మీరు ప్రవేశ పెట్టారు. తప్పు చేసిన వాళ్లను శిక్షించాలి గాని, వారిని

విడుదల చేసే అధికారం, మినహాయింపు ఇచ్చే అధికారం ఎవరిచ్చారని, ప్రభుత్వాన్ని హైకోర్టు ప్రశ్నించింది. దానిని దృష్టిలో పెట్టుకొని, మీరు జారీ చేసిన వాలంటరీ డిస్క్లోజర్ స్కీముకు సంబంధించిన ఉత్తర్వులను రద్దుచేసి. అక్రమం చేసిన సంబంధిత అధికారుల పై చర్యలు తీసుకుంటారా? రెండవది, ఇందిరమ్మ గృహాలలో జరిగిన అవకతవకల గురించి వారిమీద రాస్తున్నారని, జర్నలిస్ట్లపై కేసులు పెట్టిన సంఘటన కర్నూలు జిల్లాలో జరిగింది. అటువంటి అరెస్టులను అరికడతారా? మూడవది, కొన్ని చోట్ల ఇందిరమ్మ గృహాలు పథకంలో అక్రమాలు జరిగాయని, ప్రజలు వెళ్లి అడుగుతూవుంటే. ఆ అధికారులందరు కూడా తిరిగి ప్రజల మీద యస్.సి, యస్.టి కేసులను దొంగ కేసులను బనాయించే పరిస్థితి అక్కడ వుంది. ఉదాహరణకు విశాఖపట్నం జిల్లాలో మీరు పరిశీలించండి అవసరమైతే యస్.పి గారికి కూడా ఫోన్ చేసి కనుక్కోండి. అటువంటి వాటిని మీరు అరికడతారా? నిజంగా అక్రమాలు జరిగినప్పుడు ప్రజలు అడుగుతారు. మీరు మమ్ములను క్వశ్చన్ చేస్తారా? అని ఈ అధికారులు తిరిగి సమాధానం చెప్పలేక వారి మీద ఎదురు కేసులు పెడుతున్నారు, దానిని మీరు అరికడతారా?

శ్రీ బొత్సా సత్యనారాయణ: అధ్యక్షా, గౌరవ సభ్యులు కోర్టుకు సంబంధించి న్యూస్ పేపరులో వచ్చిన విషయం అడుగుతున్నారు. ఆ ప్రశ్నకు, ఆ కోర్టులో వచ్చిన విషయానికి సంబంధం లేదు. ఒక వేళ ఆ కోర్టుకు సంబంధించిన విషయాలు మనం ఇక్కడ చర్చిస్తే, అది కోర్టుధిక్కారం అవుతుంది. ఎందుకంటే ఆవిషయం సబ్జ్యుడిస్ కాబట్టి తరువాత ఆ కోర్టు విషయాన్ని ఒన్ టు ఒన్ వారితోనైనా లేదా మీతోనైనా చర్చిస్తాను. కాబట్టి ఆ విషయాన్ని ప్రక్కన పెడదాం.

MR.CHAIRMAN: You can discuss that in mythe chamber.

శ్రీ దాడి వీరభద్రారావు : అలాగే అధ్యక్షా,

శ్రీ బొత్సా సత్యనారాయణ: అధ్యక్షా, రెండవ విషయానికివస్తే, యస్.సి, యస్.టిలకు సంబంధించి కేసులు పెడుతున్నారని గౌరవ సభ్యులన్నారు. రాష్ట్రంలో ఎక్కడ కూడా అలాంటి పరిస్థితి నా దృష్టికి రాలేదు. వీరభద్రరావు గారు ఏ విషయాన్ని దృష్టిలో పెట్టుకొని యస్.సి, యస్.టిల మీద కేసులు పెట్టారని అంటున్నారో దయచసి స్పెసిఫిక్గా ఈ గ్రామంలో ఈ వివాదం జరిగింది వాళ్ల పై ఈ విధమైన కేసులు పెట్టారని చెప్పినట్లైతే, దాని పూర్వాపరాలు తెలుసుకొని వారి దృష్టికి తీసుకువస్తాను. కాని మా దృష్టిలో రాష్ట్రంలో ఎక్కడ కూడా వారి యొక్క విశాఖపట్నంలో కూడా ఇళ్ల గురించి అడుగుతున్నప్పుడు ఈ విధమైన కేసులు పెట్టే సాంప్రదాయం ఎక్కడా లేదు. మూడవ విషయం, కర్నూలు జిల్లాలో పత్రికా విలేకర్ల అరెష్టు విషయంలో ఉన్నతమైన విచారణ జరుగుతుంది. ప్రస్తుత వాస్తవ పరిస్థితిని గౌరవ ప్రతిపక్ష సభ్యులు కర్నూలులో వున్న తమ సోదరులను అడిగితెలుసుకోవచ్చు. ఆ విషయాలు ఇక్కడ చర్చించి ఇక్కడ క్రొత్త వివాదాలకు తెర తీయడం భావ్యం కాదు. కాబట్టి దానికి సంబంధించిన పూర్వాపరాలన్నింటిని గౌరవ ముఖ్యమంత్రి గారి ద్వారా వచ్చిన తరువాత తమ ద్వారా తెలియజేయడం జరుగుతుందని మనవిజేస్తున్నాను.

## తెలంగాణ ప్రాంతంలో కొత్త వ్యవసాయ పరిశోధనా కేంద్రం స్థాపన గురించి

ప్రశ్న నెం.32(190)

శ్రీ రెడ్డిగారి వెంకట్ రామిరెడ్డి(నిజామాబాద్) - గౌరవనీయులైన వ్యవసాయ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

( అ ) తెలంగాణ ప్రాంతంలో కొత్త పరిశోధనా కేంద్రాన్ని స్థాపించుటకై ప్రతిపాదన ఏదైనా ఉన్నదా;

( ఆ ) రాష్ట్రంలోని మూడు ప్రాంతాలలో ఉన్న పరిశోధనా క్షేత్రాలతో సహా ప్రాంతం వారీగా వ్యవసాయ పరిశోధనా కేంద్రాల వివరాలు ఏవి?

**వ్యవసాయ శాఖ మంత్రి ( శ్రీ ఎన్.రఘువీరారెడ్డి):**

( అ ) లేదండి.

( ఆ ) రాష్ట్రంలోని మూడు ప్రాంతాలలో ఉన్న పరిశోధనా క్షేత్రాలతో పాటుగా వ్యవసాయ పరిశోధన కేంద్రాల ప్రాంతం వారీగా వివరాలను సభా సమక్షంలో వుంచడమయింది. (ప్రతిని జత చేస్తున్నాము)(అనుబంధము - 1)

# ప్రాంతాలవారీగా వ్యవసాయ పరిశోధనా కేంద్రముల వివరములు

అ. ఆంధ్ర ప్రాంతము:-

1. ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా కేంద్రము, అనకాపల్లి, విశాఖపట్టణం జిల్లా.
2. వ్యవసాయ పరిశోధనా కేంద్రము, యలమంచలి, విశాఖపట్టణం జిల్లా.
3. వ్యవసాయ పరిశోధనా కేంద్రము, ఆముదాల వలస, శ్రీకాకుళం జిల్లా.
4. వ్యవసాయ పరిశోధనా కేంద్రము, రాగోలు, శ్రీకాకుళం జిల్లా.
5. వ్యవసాయ పరిశోధనా కేంద్రము, విజయనగరము.
6. ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా కేంద్రము, మార్టేరు, పశ్చిమ గోదావరి జిల్లా.
7. వ్యవసాయ పరిశోధనా కేంద్రము, పూళ్ళ, పశ్చిమ గోదావరి జిల్లా.
8. వ్యవసాయ పరిశోధనా కేంద్రము, కొవ్వూరు, పశ్చిమ గోదావరి జిల్లా.
9. వ్యవసాయ పరిశోధనా కేంద్రము, విజయరాయి, పశ్చిమ గోదావరి జిల్లా.
10. విత్తన ఉత్పత్తి కేంద్రము, వి.ఆర్. గూడెం, పశ్చిమ గోదావరి జిల్లా.
11. వ్యవసాయ పరిశోధనా కేంద్రము, అంబాజి పేట, తూర్పు గోదావరి జిల్లా.
12. వ్యవసాయ పరిశోధనా కేంద్రము, పెద్దాపురం, తూర్పు గోదావరి జిల్లా.
13. ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా కేంద్రము, లాం, గుంటూరు జిల్లా.
14. వ్యవసాయ పరిశోధనా కేంద్రము, చింతలపూడి (బెటర్‌వైస్), బాపట్ల, గుంటూరు జిల్లా.
15. వ్యవసాయ కళాశాల, బాపట్ల, గుంటూరు జిల్లా.
    - అ. వరి పరిశోధన యూనిట్
    - ఆ. పోస్ట్ హార్వెస్ట్ టెక్నాలజీ సెంటర్
    - ఇ. ఉప్పు నీటి పరిశోధన పథకం
    - ఈ. ఆంధ్రప్రదేశ్ వాటర్ మేనేజ్‌మెంట్ రీసెర్చ్
16. జీడి మామిడి పరిశోధనా కేంద్రము, బాపట్ల, గుంటూరు జిల్లా.
17. బాక్టీరియల్ ఇనాక్యులెంట్స్ యూనిట్స్, అమరావతి, గుంటూరు జిల్లా.
18. విత్తన ఉత్పత్తి క్షేత్రం, జంగమహేశ్వర పురం, గుంటూరు జిల్లా.
19. వ్యవసాయ పరిశోధనా కేంద్రము, వుయ్యూరు, కృష్ణా జిల్లా.
20. వ్యవసాయ పరిశోధనా కేంద్రము, మచిలీపట్నం, కృష్ణా జిల్లా.
21. వ్యవసాయ పరిశోధనా కేంద్రము, గరికపాడు, ఎ.పి.డబ్ల్యు.ఎ.ఎమ్. కృష్ణా జిల్లా.
22. వ్యవసాయ పరిశోధనా కేంద్రము, ఘంటసాల, కృష్ణా జిల్లా.

23. వ్యవసాయ పరిశోధనా కేంద్రము, నూజివీడు, కృష్ణా జిల్లా.
24. వ్యవసాయ పరిశోధనా కేంద్రము, దర్శి, ప్రకాశం జిల్లా.
25. వ్యవసాయ పరిశోధనా కేంద్రము, సీతం పేట, శ్రీ కాకుళం జిల్లా.
26. ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా కేంద్రము, చింతపల్లి, విశాఖపట్నం జిల్లా.
27. వ్యవసాయ పరిశోధనా కేంద్రము, పందిరి మామిడి, తూర్పు గోదావరి జిల్లా.

## ఆ. రాయలసీమ

1. ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా కేంద్రము, తిరుపతి, చిత్తూరు జిల్లా.
   i) ఎ.ఐ.సి.ఆర్.పి. ఆన్ స్కిటస్, తిరుపతి.
   ii) ఎ.పి.డబ్ల్యు.ఎ.ఎమ్., తిరుపతి.
2. వ్యవసాయ పరిశోధనా కేంద్రము, పెరుమాళ్ళపల్లి, చిత్తూరు జిల్లా.
3. వ్యవసాయ పరిశోధనా కేంద్రము, నెల్లూరు.
4. వ్యవసాయ పరిశోధనా కేంద్రము, కావలి, నెల్లూరు జిల్లా.
5. వ్యవసాయ పరిశోధనా కేంద్రము, పెట్లూరు, నెల్లూరు జిల్లా.
6. వ్యవసాయ పరిశోధనా కేంద్రము, పొదలకూరు, నెల్లూరు జిల్లా.
7. వ్యవసాయ పరిశోధనా కేంద్రము, అనంతరాజు పేట, కడప జిల్లా.
8. వ్యవసాయ పరిశోధనా కేంద్రము, ఉటుకూరు, కడప జిల్లా.
9. ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా కేంద్రము, నంద్యాల, కర్నూలు జిల్లా.
10. ఉద్యానవన పరిశోధనా కేంద్రము, మహానంది, కర్నూలు జిల్లా.
11. వ్యవసాయ పరిశోధనా కేంద్రము, అనంతపూర్.
12. వ్యవసాయ పరిశోధనా కేంద్రము, రెడ్డిపల్లి, అనంతపూర్ జిల్లా.
13. వ్యవసాయ పరిశోధనా కేంద్రము, కదిరి, అనంతపూర్ జిల్లా.

## ఇ. తెలంగాణా ప్రాంతం:

1) ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా కేంద్రము, జగిత్యాల, కరీంనగర్ జిల్లా.
2) వ్యవసాయ పరిశోధనా కేంద్రము, కరీంనగర్.
3) వ్యవసాయ పరిశోధనా కేంద్రము, కూనారం, కరీంనగర్ జిల్లా.
4) ప్రాంతీయ చెరకు మరియు వరి పరిశోధనా కేంద్రము, రుద్రూర్, నిజామాబాద్ జిల్లా.
5) ఉద్యానవన పరిశోధనా కేంద్రము, ఆదిలాబాదు.

6) వ్యవసాయ పరిశోధనా కేంద్రము, ఆదిలాబాదు.

7) వ్యవసాయ పరిశోధనా కేంద్రము, ముధోల్, ఆదిలాబాదు జిల్లా.

8) ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా కేంద్రము, వరంగల్.

9) జె.వి.ఆర్. ఉద్యానవన పరిశోధనా కేంద్రము, మల్యాల, వరంగల్ జిల్లా.

10) వ్యవసాయ పరిశోధనా కేంద్రము, వైరా, ఖమ్మం జిల్లా.

11) వ్యవసాయ పరిశోధనా కేంద్రము, మధిర, ఖమ్మం జిల్లా.

12) వ్యవసాయ పరిశోధనా కేంద్రము, అశ్వారావుపేట, ఖమ్మం జిల్లా.

13) వ్యవసాయ పరిశోధనా కేంద్రము, బసంత్‌పూర్ - మామిడిగి, న్యాల్‌కల్ మండలం, మెదక్ జిల్లా.

14) వ్యవసాయ పరిశోధనా కేంద్రము, సంగారెడ్డి, మెదక్ జిల్లా.

15) వ్యవసాయ పరిశోధనా కేంద్రము, నత్నాయిపల్లి, నర్సాపూర్ డివిజన్, మెదక్ జిల్లా.

16) ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా కేంద్రము, పాలెం, మహబూబ్‌నగర్ జిల్లా.

17) వ్యవసాయ పరిశోధనా కేంద్రము, మల్లేపల్లి, నల్గొండ జిల్లా.

18) వ్యవసాయ పరిశోధనా కేంద్రము, కంపసాగర్, మిర్యాలగూడ, నల్గొండ జిల్లా.

19) వ్యవసాయ పరిశోధనా కేంద్రము, రాజేంద్రనగర్, రంగారెడ్డి జిల్లా.

ఎ. కూరగాయల పరిశోధనా పథకము, ఎ.ఆర్.ఐ., రాజేంద్రనగర్.

బి. పరిశోధనా యూనిట్, ఎ.ఆర్.ఐ., రాజేంద్రనగర్.

సి. క్షేత్ర పనిముట్లు మరియు యంత్రముల పథకము, రాజేంద్రనగర్.

డి. రేడియో ట్రేసర్ అండ్ అగ్రి కల్చరల్ కెమిస్ట్రీ, ఎ.ఆర్.ఐ., రాజేంద్రనగర్.

ఇ. ఎస్.టి.సి.ఆర్.

ఎఫ్. మైక్రో అండ్ సెంకడరీ న్యూటియంట్స్.

జి. జాతీయ విత్తన ప్రాజెక్టు, రాజేంద్రనగర్.

హెచ్. బయోటెక్నాలజీ యూనిట్, రాజేంద్రనగర్.

ఐ. ఎ.ఐ.సి.ఆర్.పి. ఆన్ ఎకనామిక్ ఆర్నితాలజీ, రాజేంద్రనగర్.

జె. కలుపు మొక్కల నియంత్రణ యూనిట్, రాజేంద్రనగర్.

కె. పెస్టిసైడ్స్ రెసిడ్యూ స్కీమ్, రాజేంద్రనగర్.

ఎల్. ఎ.ఐ.సి.ఎ.ఆర్.పి. పథకము, రాజేంద్రనగర్.

ఎమ్. బయోలాజికల్ కంట్రోల్ స్కీమ్, రాజేంద్రనగర్.

ఎన్. ద్రాక్ష పరిశోధన కేంద్రము, రాజేంద్రనగర్.

ఒ. సుగంధ మరియు ఔషధ మొక్కల పథకము (హెర్బల్ గార్డెన్)

పి. ఎ.ఐ.సి.ఆర్.పి. ఆన్ అగ్రో ఫారెస్ట్రీ.
క్యు. ఎ.ఐ.సి.ఆర్.పి. ఆన్ ఫోరేజ్ క్రాప్.
ఆర్. ఎ.ఐ.సి.ఆర్.పి. ఆన్ ఫ్లోరి కల్చర్.
ఎస్. పోస్ట్ హార్వెస్ట్ టెక్నాలజీ.
టి. అగ్రోమెట్ సెల్.
యు. పుట్టగొడుగుల పెంపకం.
వి. ఎ.ఐ.సి.ఆర్.పి. ఆన్ హోమ్ సైన్స్, రీసెర్చ్ సెంటర్ ఫర్ పోస్టు గ్రాడ్యుయేట్ స్టడీస్ ఇన్ హోమ్ సైన్స్, రాజేంద్రనగర్.

20) వ్యవసాయ పరిశోధనా కేంద్రము, తాండూరు, రంగారెడ్డి జిల్లా.
21) వ్యవసాయ పరిశోధనా కేంద్రము, అంబర్‌పేట్, హైదరాబాదు జిల్లా.

ఎన్. రఘువీరా రెడ్డి
వ్యవసాయ శాఖ మంత్రి

D:\assembly-nov-07\agri-190-tel.doc\tsu-3

4

శ్రీ రెడ్డి గారి వెంకట రామి రెడ్డి: అధ్యక్షా, నేను ప్రాంతీయ భేదముతో మాట్లడడం లేదు. కాని, ఎక్కడైతే అవసరం వుందో రిక్విజిషన్ ప్రకారం, రిసర్చ్ స్టేషన్ లను కేటాయించాల్సిన అవసరం వుంది. దానిని మంత్రిగారు దృష్టిలో పెట్టుకొని చేయాలని మనవిచేస్తున్నాను. రెండవది, రీజినల్ అగ్రికల్చర్ రిసర్చ్ స్టేషన్‌కు,

అగ్రికల్చర్ రిసర్చ్ స్టేషన్ కు తేడా చెప్పాలని కోరుతున్నాను. మూడవది, వరిని ఎక్కువగా పండించే జిల్లాలు, తూర్పు గోదావరి మరియు తెలంగాణ ప్రాంతంలో నిజామాబాద్, కరీంనగర్, నల్గొండ. కాని, అగ్రికల్చర్ రీసర్చ్ స్టేషన్‌లు ఏర్పాటు మాత్రం ఈ జిల్లాలలో చాలా తక్కువగా వున్నాయి. కాబట్టి నిజామాబాద్‌గాని, కరీంనగర్‌గాని, నల్గొండ గాని ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకొని ఏర్పాటు చేయాలని కోరుతున్నాను. నాలుగవది, నిజామాబాద్, కరీంనగర్ ప్రాంతాలలో పసుపు పండించే ప్రాంతాలు వున్నాయి. గనుక, పసుపు రీసర్చ్ స్టేషన్‌లను ఈ జిల్లాలలో ఏర్పాటు చేయాలని చాలాసార్లు కోరడం జరిగింది. ఇప్పుడు కూడా మీ ద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను. నిజామాబాద్ జిల్లాలో రుద్రూర్ రీసర్చ్ స్టేషన్‌ను పరిశీలించమని కోరుతున్నాను. వరంగల్, అదిలాబాద్ జిల్లాలలో కాటన్ ఉత్పత్తి ఎక్కువగా వుంది కాబట్టి, కాటన్ సెస్ సెంటర్లను ఆ ప్రాంతములో ఎక్కడైనా ఏర్పాటు చేస్తే బాగుంటుంది. బియ్యం, మిర్చి పంటలు మెదక్, వరంగల్ జిల్లాలలో పండిస్తారు. చర్చలలోకి పోవడం లేదు గనుక గౌరవ మంత్రిగారి నుండి సమాధానాన్ని కోరుతున్నాను.

శ్రీ ఎన్.రఘువీరారెడ్డి: అధ్యక్షా, గౌరవ సభ్యులు తెల్పిన దానిని బట్టి, భారతదేశంలో ఏ రాష్ట్రంలో లేనన్ని ఎక్కువ రిసర్చి స్టేషన్‌లు మన రాష్ట్రంలో వున్నాయి. 61 రిసర్చి స్టేషన్‌లు మన దగ్గర వున్నాయి. అంతేకాకుండా, మరో ఇరవై ఏడు రీసర్చ్ యూనిట్స్ కూడా మన దగ్గర వున్నాయి. మన రాష్ట్రంలో పండిస్తున్న ప్రధానమైన పంటకు సంబంధించి రిసర్చి స్టేషన్‌లున్నాయి. కొన్ని పంటలకు సంబంధించి రెండు మూడు రిసర్చ్ స్టేషన్‌లున్నాయ. ఇటీవల ఐ.సి.ఆర్ వాళ్లు ఒక పరిశోధలన చేసారు. సంఖ్య పెంచుతూ పోవడం వల్ల క్వాలిటీ అంతగా వుండదని, ఉన్న రిసెర్చ్ స్టేషన్‌లను బలపరచడం చాలా అవసరమని వాళ్లు చెప్పడం జరిగింది. గౌరవ సభ్యులకు ఒక ఉదాహరణ, మలేషియాలో పామ్ ఆయిల్‌ను ప్రపంచంలో ఎక్కడా లేనంతగా వారు పండిస్తున్నారు, కాని వాళ్లు కలిగి వున్నది మాత్రం పామ్ ఆయిల్‌కు సంబంధించి ఒకే ఒక్క రిసర్చ్ స్టేషన్. గనుగ సంఖ్య ఎక్కువగా వుండడం వల్ల ఫలితాలు వస్తాయనేది వాస్తవం కాదు. గనుక గౌరవ సభ్యులు ఏదైతే చెప్పారో రీజినల్ రీసర్చ్ స్టేషన్, రెగ్యులర్ రిసర్చ్ స్టేషన్ కు తేడా ఏమిటని, నిన్న యూనివర్సిటీ అధికారులతో మాట్లాడాను. ఆయా జిల్లాలలో ఆయా ప్రాంతాలలో ఉన్నటువంటి ప్రధానమైనటువంటి పంటలు ఏవైతే ఉన్నాయో దానికి సంబంధించి రిసర్చ్ కాన్సన్‌ట్రేట్ చేయమని చెప్పాను. ఈ 61 రిసర్చి స్టేషన్‌లలో కూడా ప్రతి జిల్లాలో వున్న ఒకటి రెండు రిసర్చి స్టేషన్ లను కాన్సనన్‌ట్రేట్ చేస్తాం. అదేవిధంగా మిగిలిన వాటిని కూడా డెవలప్‌చేస్తాము. ఒక వేళ పసుపు ఇక్కడ వుంది, వరి అక్కడ వుందని కాకుండా. ఒక జిల్లాలో మూడు, నాలుగు రిసర్చ్ స్టేషన్స్ వుంటే అన్నింటి పై దృష్టి సారించడం సరైంది కాదు. ఆ ఫలితాలు ఆ ప్రాంతానికి అందుతున్నాయా లేదా అనేది పరిశీలిస్తాం.

శ్రీ జి.వెంకట రమణా రెడ్డి(వరంగల్): అధ్యక్షా, వరంగల్ జిల్లాలో ప్రత్తి ఎక్కువగా ఉత్పత్తి అవుతుంది. వరంగల్ రీసర్చ్ సెంటర్ నిజాం కాలంలో స్థాపించబడింది. దానికి 74 నుండి 75 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా ఆ స్టేషన్‌ను Infrastracture provide చేయడం ద్వారా దానిని బలపరచాల్సిన అవసరం వుంది. దానితోబాటు, ప్రత్తికి సంబందించి, తెలంగాణా జిల్లాలన్నింటిలో వరంగల్ జిల్లాలో ప్రత్తి అధికంగా ఉత్పత్తి అవుతుంది. కాబట్టి ప్రత్తికి సంబందించిన రిసర్చ్ స్టేషన్ వరంగల్ ఏర్పాటు చేయాలని కోరుతు, దాని మీద గౌరవ మంత్రి గారిని స్పందించమని కోరుతున్నాను.

ఉ.10.30

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి : అధ్యక్షా, వరంగల్ రీసెర్చ్ స్టేషన్ 75 సంవత్సరాలు పూర్తి చేసుకుంది. కాబట్టి, ప్లాటినమ్ జూబ్లీ సెలబ్రేషన్స్ జరపాలని స్థానికంగా వారందరూ కోరుతున్నారు. ఆ విధంగా ప్లాటినమ్ జూబ్లీ సెలబ్రేషన్స్ జరగబోతున్న సందర్భంలో ఆ రీసెర్చ్ స్టేషన్‌ను పకడ్బందీగా బలోపేతం చేయడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది.

శ్రీ జి. వెంకట రమణా రెడ్డి : కాటన్ గురించి చెప్పండి.

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి : చెప్పడానికి నాకేమి అభ్యంతరం లేదు, కాని అధ్యక్షుల వారు ఇంతకు ముందే సమయం లేదు, ఇంకా తొమ్మిది ప్రశ్నలు ఉన్నాయని చెప్పడంతో నేను చెప్పలేదు.

SRI B.KAMALAKAR RAO: Sir, Karimnagar is famous for maize production. The Hon'ble Minister promised to have maize research centre there. The Hon'ble Chief Minister also promised turmeric research station at Nizamabad. I would like to know what has happened to them.

శ్రీ చుక్కా రామయ్య : అధ్యక్షా, వరంగల్‌కు సంబంధించి మీరేదో జి.ఓ. నంబరు 34 తీశారు. దాని వల్ల ప్రజలు ఆందోళన చెందుతున్నారు. దాన్ని విత్‌డ్రా చేసుకోవలసిందిగా కోరుతున్నాను. నేను ఒకటే రిక్వెస్టు చేస్తున్నాను-- ప్రజల నుండి అంతగా రెస్పాన్స్ రావడం లేదు కాబట్టి ఈ డ్రిప్ ఇరిగేషన్‌ను ఏ ఉద్దేశ్యంతో చేపట్టినా, తెలంగాణ ప్రాంతంలో ముఖ్యంగా వరంగల్, నల్గొండ జిల్లాల్లో రీసెర్చ్ స్టేషన్లు పెట్టాలని ప్రభుత్వం ఏదైనా ఆలోచిస్తున్నదా?

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి : అధ్యక్షా, పెద్దలు చుక్కా రామయ్యగారు చెప్పినట్లు ఈ మూడున్నర సంవత్సరాల్లో డ్రిప్ ఇరిగేషన్ ద్వారా రాష్ట్రంలో సుమారు ఆరున్నర లక్షల ఎకరాలకు నీటిసౌకర్యం కల్పించడమయింది. వారు రిఫర్ చేస్తున్నటువంటి కెనాల్ సిస్టమ్ కింద కూడా కడప, తెలంగాణ వంటి ప్రాంతాల్లో కూడా కొన్ని చోట్ల డ్రిప్ ఇరిగేషన్ వేయడం ద్వారా ఇంకా ఎక్కువుగా నీటి వినియోగం చేసుకోవాలని ప్రయత్నం చేస్తున్నాము. అయితే కొంత మంది తెలిసో, తెలియకో కొంత ఆందోళన చెందుతున్నారు. కాని ఆందోళన పడవలసిన అవసరం లేదు. పెద్దలు సూచించినట్లు, ప్రస్తుతం ఎక్కడయితే existing Research Stations ఉన్నాయో, ఎక్కడయితే కెనాల్ ద్వారా నీళ్లు వచ్చే అవకాశం ఉందో, అక్కడ డ్రిప్ ఇరిగేషన్‌కు ప్రత్యేకంగా ఒక పరిశోధనా కేంద్రాన్ని పెట్టి రైతాంగానికి ఉపయోగపడే విధంగా చర్యలు తీసుకుంటున్నాము.

అదే విధంగా కొంత మంది సభ్యులు అడిగారు. టర్మరిక్‌కు సంబంధించి జగిత్యాలలో రీసెర్చ్ స్టేషన్ ఉంది. అదే విధంగా కాటన్‌కు సంబంధించి ఆదిలాబాద్‌లోనూ, వరంగల్‌లోనూ ఉన్నాయి. అదే విధంగా మొక్కజొన్నకు సంబంధించి కరీంనగర్‌లో రీసెర్చ్ స్టేషన్ ఉంది. అది బాగా పనిచేస్తోంది. ఐసిఏఆర్ ద్వారా నిజామాబాద్ జిల్లాలో ఆర్మూర్ లో పసుపుకు సంబంధించి పరిశోధనా కేంద్రం ఉంది. ఈ విధంగా అన్ని పంటలకు సంబంధించి పరిశోధనా కేంద్రాలు పనిచేస్తున్నాయి.

## బుగ్గవంక నదిపై వంతెన నిర్మాణం గురించి

ప్రశ్న నంబరు 33 (368)

శ్రీ పోచింరెడ్డి సుబ్బారెడ్డి(కడప, అనంతపురం, కర్నూలు) – గౌ.రోడ్లు భవనాల శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా:

(అ) కడప పట్టణాన్ని కార్పొరేషన్‌గా ప్రకటించిన తర్వాత, అధికారుల నిర్లక్ష్య వైఖరి కారణంగా, బుగ్గవంక నదిపై ఉన్న వంతెనలు వరదలలో కొట్టుకుపోయాయన్న విషయం వాస్తవమేనా?

(ఆ) కోట్లాది రూపాయలతో, బుగ్గవంక సుందరీకరణ పనులు చేపట్టినప్పటికీ, సదరు వంతెనల నిర్మాణం చేపట్టలేదన్న విషయం కూడా వాస్తవమేనా?

(ఇ) పాత బస్‌స్టాండును, రవీంద్రనగర్‌ను కలుపుతూ 2002లో వంతెనను ప్రారంభించినప్పటికీ, ఇప్పటి వరకు అసంపూర్తిగా మిగిలిపోయిన విషయం కూడా వాస్తవమేనా?

(ఈ) అయితే, వంతెనను ఎప్పటిలోగా పూర్తి చేయడమవుతుంది?

రోడ్లు, భవనాల శాఖ మంత్రి (శ్రీ టి. జీవన్ రెడ్డి ) :

(అ) లేదండీ. కడప పట్టణాన్ని కార్పొరేషన్‌గా ప్రకటించిన తర్వాత, వరదలలో బుగ్గవంక పైన ఉన్న ఆర్ అండ్ బి వంతెన ఏదీ కొట్టుకుపోలేదు.

(ఆ) లేదండీ. బుగ్గవంక సుందరీకరణ పనులు సాగునీటి శాఖ చేపడుతున్నది.

(ఇ) ఈ బ్రిడ్జి ఆర్ అండ్ బి డిపార్టుమెంట్‌కు సంబంధించినది కాదు.

(ఈ ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

బుగ్గవంకపై ఉన్నటువంటి 8 వంతెనలలో, 5 వంతెనలను ఆర్ అండ్ బి శాఖ ద్వారా నిర్మించడమవుతున్నది. అంటే వాటిలో 4 వంతెనలను ప్రణాళిక కింద, ఒకటి నాబార్డు --ఆర్ఐడిఎఫ్ X కింద నిర్మించడమవుతున్నది. వంతెనల తూముల పనులు పూర్తయ్యాయి. రెవిన్యూ శాఖచే భూసేకరణ పనులు ఇంకా పూర్తి కానందున, అప్రోచ్ పనులు చేపట్టలేదు. 5 వంతెనల అంచనా వ్యయం సుమారు రూ. 15.37 కోట్లు. ఇందులో భూసేకరణకు సంబంధించి రూ. 469.15 లక్షలు, కడప రెవిన్యూ డివిజన్ అధికారి వద్ద ఇప్పటికే డిపాజిట్ చేయడమయింది. భూసేకరణ పనులు వివిధ దశలలో పెండింగులో ఉన్నాయి. అంటే పి.వి. స్టేజి, డిఎన్ పబ్లిష్డ్ మొదలైన దశల్లో ఉన్నాయి. మిగిలిన 3 వంతెనలలో 2 సాగునీటి శాఖకు, 1 పంచాయితీరాజ్ శాఖకు చెందినవి.

శ్రీ పోచింరెడ్డి సుబ్బారెడ్డి : అధ్యక్షా, మీ ద్వారా మంత్రిగారి దృష్టికి తీసుకుని వస్తున్నాను. అసలు వారు చెపుతున్న సమాచారమే సరిగా లేదు అనేది నా అభిప్రాయం. కడప పట్టణాన్ని కార్పొరేషన్‌గా ప్రకటించిన తర్వాతనే మొన్న వరదలు వచ్చాయి. వరదలు అంటే అవి మానవ కల్పిత వరదలు. బుగ్గవంక గేట్లు ఎత్తివేయడం వల్ల మొత్తం వరద వచ్చింది. దానివల్ల బ్రిడ్జిపై నుండి ఆటోలు గాని, మనుష్యులు గాని నడవడానికి వీల్లేకుండా పోయింది. బ్రిడ్జిలు అన్నీ కొట్టుకొనిపోయాయి. అసలు బ్రిడ్జిలు అంటూ లేవు. ఈ మూడున్నర సంవత్సరాల కాలంలో పనులు చేపట్టలేదు. దాని దగ్గరగా ఉన్న పంచాయితీలో 20 వేల జనాభా ఉంది. ఈ బ్రిడ్జి కొట్టుకొనిపోవడం వల్ల ఆ జనం అంతా ఇబ్బందుల పాలయ్యారు. ఎప్పుడో బ్రిటీష్ కాలంలో కట్టినఆ బ్రిడ్జే అక్కడి జనానికి ఆధారం. ఏదైనా అనారోగ్యం పాలైతే కనీసం వారం రోజులపాటు రాకపోకలు లేకపోవడం వల్ల కనీసం ఆసుపత్రులకు వెళ్లడానికి కూడా వీల్లేకుండా అయింది. మరి మంత్రిగారు ఏ పద్ధతిలో

సమాచారం తెప్పించుకున్నారో నాకైతే అర్థం కావడం లేదు. వారు ఇచ్చిన సమాధానం సరిగా లేదని నేను భావిస్తున్నాను.

రెండవది, నాకు ఇచ్చిన సమాధానంలో సి ప్రశ్నకు సమాధానం లేదు. బహుశా తెలుగులో ట్రాన్సలేట్ చేయలేదనుకుంటా.

తరువాత కడప పట్టణంలోని పాతబస్టాండ్‌ను కలిపే రవీంద్రనగర్ వద్ద 2002లో బ్రిడ్జికు శంకుస్థాపన చేశారు. గోడలు వరకు లేచాయి. అయితే ఇంతవరకు పైపులైన్ పనులు చేపట్టలేదు. ఎందుకు పూర్తి కాలేదు? దానికి మంత్రిగారి నుండి సరైన సమాధానం రాలేదు. సమాధానం చెప్పవలసిందిగా కోరుతున్నాను.

అయిదు బ్రిడ్జిలు పూర్తిగా కొట్టుకొనిపోయాయి. మంత్రిగారు ఆర్ అండ్ బి డిపార్టుమెంట్ నుండి మరొక్కసారి సమాచారం తెప్పించుకోవలసిందిగా కోరుతున్నాను. రవీంద్రనగర్‌లోని బ్రిడ్జిని ఎప్పటిలోగా పూర్తి చేస్తారు?

శ్రీ టి. జీవన్ రెడ్డి : రవీంద్రనగర్ దగ్గర వంతెన నిర్మాణ పనుల్ని పంచాయితీరాజ్ శాఖ ద్వారా చేపట్టడం జరిగింది. కాబట్టి ఆర్ అండ్ బి మినిస్టర్‌గా నేను జవాబు ఇచ్చే పరిస్థితిలో లేను. బుగ్గవంక నిర్మాణం చేపట్టినపుడు ఆర్ అండ్ బి శాఖకు చెందిన అయిదు వంతెనలను పూర్తి చేయడమయింది. అయితే వాటిని ఇంకా ఉపయోగంలోకి తీసుకొని రాలేదు. ల్యాండ్ అక్విజిషన్ ప్రాబ్లమ్ వల్ల అప్రోచ్ రోడ్ల నిర్మాణం పూర్తి కాలేదు. అయితే ఆర్ అండ్ బి శాఖకు డిపాజిట్ చేయవలసిన సొమ్మును రెవిన్యూ శాఖకు డిపాజిట్ చేయడమయింది. రెవిన్యూ శాఖ ఈ వంతెనకు సంబంధించిన టెక్నికల్ ఫార్మాలిటీస్ పూర్తి చేయడంలో కొంత జాప్యం చేయడం వల్ల ఆలస్యమవుతోంది.

శ్రీ పోచింరెడ్డి సుబ్బారెడ్డి : అధ్యక్షా, నేను అడిగింది అది కాదు. మీరు డబ్బు కేటాయించి, రెవిన్యూ శాఖ దగ్గర పెట్టారు. బాగానే ఉంది. రెండు బ్రిడ్జిలు తయారైనా, ఈ బ్రిడ్జికు ముందు ఉన్న ల్యాండ్‌ను కొట్టేస్తే, కొన్ని ఇళ్లు పోతాయి. దాని వల్ల పెండింగులో ఉంది. దానిని ఏ విధంగా పరిష్కరిస్తారు? ఆ బిల్డింగుల్ని పడగొట్టేసి అక్కడ ఉన్న రోడ్డు లెవల్‌కు తీసుకుని వస్తే తప్ప రాయచోటి రూట్‌లో బస్సులు పోయే పరిస్థితి లేదు. మీరు డబ్బులు కట్టారు. బాగానే ఉంది. సైడ్‌కు గోడలు కడుతూనే ఉన్నారు. బ్రిడ్జిను ఉపయోగంలోకి తీసుకుని రాకపోవడం వల్ల 20 వేల జనాభాకు చాలా అసౌకర్యంగా ఉంది. బుగ్గవంక గేట్లు ఎత్తివేయడం వల్ల ఇదంతా జరిగింది. కాబట్టి కనీసం ఆటోలు, రిక్షాలు, మనుష్యులు నడిచే పరిస్థితులైనా కల్పించే అవకాశం ఉందా?

శ్రీ టి. జీవన్ రెడ్డి : అధ్యక్షా, నేను ఇంతకు ముందే మనవి చేయడం జరిగింది. ఇంటర్ కాజ్ వేస్ పూర్తయ్యాయి. అయితే గౌరవ సభ్యులు చెప్పినట్లుగా ల్యాండ్ అక్విజిషన్ ప్రాబ్లమ్ వల్ల అప్రోచ్ రోడ్స్ నిర్మాణంలో జాప్యం జరుగుతోంది. స్థానికంగా ఉండే ప్రజాప్రతినిధుల సహకారంతో సమస్య పరిష్కారం చేయడం జరుగుతుంది. ప్రస్తుతానికి డైవర్షన్ సౌకర్యం కల్పించి, ప్రయాణికులకు ఏ విధమైన అసౌకర్యం కలగకుండా సమస్య పరిష్కారం చేయడం జరుగుతుందని మనవి చేస్తున్నాను.

ఉ.10.40

శ్రీ ఎం.వెంకట శివారెడ్డి (కడప, అనంతపురం, కర్నూలు): అధ్యక్షా, సుమారు రు.32 కోట్లతో బుగ్గవంక బ్యూటిఫికేషన్ పనులను చేపట్టారు. కాని ఇప్పటి వరకూ ఎంత మేరకు పనులు జరిగాయి ? ఆ ప్రాజక్ట్ వల్ల నష్టపోయిన వారికి నష్టపరిహారం ఇంత వరకూ చెల్లించలేదు. వారి కొరకై కనీసం స్థల సేకరణ కూడా జరగలేదు. వారికి ఇళ్ల పట్టాలు ఇవ్వలేదు. అప్రోచ్ రోడ్లు గురించి చెప్పారు. అప్రోచ్ రోడ్లను వేసే పరిస్థితులలో ఏ నాయకులూ లేరు. ఎందుకంటే ఆ బ్రిడ్జ్ ప్లానింగే రాంగ్. డబుల్ బ్రిడ్జ్ వేసారు, సుమారు 100 ఫీట్ పోతుంది. దానికి మళ్లీ అప్రోచ్ రోడ్డు వేయాలంటే జిల్లా పరిషత్ బిల్డింగ్‌తోసహా కొట్టెయ్యాల్సిన పరిస్థితి వుంది. ప్రాపర్ ప్లానింగ్ లేకపోవడం వల్ల ఈ పరిస్థితి వచ్చింది.

సింగిల్ బ్రిడ్జ్ వేసుకుని అప్రోచ్ రోడ్డు కనుక వేసుకోకపోయినట్లయితే కడపలో అటువైపున ఇటు వైపున ట్రాఫిక్ ఎక్కడికక్కడే నిలిచిపోయిన పరిస్థితిని మొన్న మనం చూసాము కాబట్టి తక్షణమే అందుకు తగిన చర్యలను చేపట్టాలని కోరుతున్నాను. రు.31 కోట్లతో పనులను మొదలుపెట్టి మధ్యలోనే ఆపేసి వెళ్లిపోయిన కాంట్రాక్టర్‌ను వదిలిపెట్టడం జరిగింది. దానిపై ఎటువంటి చర్యలు తీసుకున్నారో చెప్పాలని మంత్రిగారిని తమరి ద్వారా కోరుతున్నాను.

శ్రీ టి.జీవన్‌రెడ్డి : అధ్యక్షా, బుగ్గవంక ప్రాజక్ట్ బ్యూటిఫికేషన్ పనులు ఇరిగేషన్ శాఖ ద్వారా చేపట్టబడుతున్నాయి. ఆర్ అండ్ బి శాఖ ద్వారా వంతెనలకు సంబంధించిన పనులు చేపట్టబడుతున్నాయి కాబట్టి నేను ఆ సమాచారాన్ని మాత్రమే ఇవ్వగలుగుతాను. వంతెనకు సంబంధించి వెంటెడ్ పోర్షన్ నిర్మాణం పూర్తయింది. అప్రోచ్ రోడ్లకు సంబంధించి కొన్ని ఇబ్బందులు వున్న విషయం వాస్తవం, స్థల సేకరణ విషయంలో జాప్యం జరుగుతోంది. కలెక్టర్ గారితో ఒక సమావేశాన్ని ఏర్పాటు చేయించి, స్థానిక ప్రజాప్రతినిధుల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుని ఏ విధంగా చేస్తే బాగుంటుందో ఆ విధంగా సమస్యను పరిష్కరించడానికి తగు చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

శ్రీ ఎం.వెంకట శివారెడ్డి : అధ్యక్షా, అర్బన్ డవలప్‌మెంట్ క్రింద కడప కార్పొరేషన్‌కు రు.72 కోట్లను ఇవ్వడం జరిగింది. డ్రైనేజ్ వ్యవస్థను బాగు చేయడానికి ఇవ్వడం జరిగింది. ఒకటిన్నర సంవత్సరాల క్రితం ఆ డబ్బులు ఇచ్చి వున్నట్లయితే, అప్రోచ్ రోడ్లకు, డ్రైనేజ్‌కు, బుగ్గవంక ప్రాజక్ట్‌కు ఎటువంటి సమస్యలూ వచ్చి వుండేవి కాదు. టెండర్లు కాల్‌ఫర్ చేసి కూడా వర్క్ జరగలేదు. ముఖ్యమంత్రి గారి జిల్లాలోనే ఇటువంటి పరిస్థితి వుంటే మిగతా జిల్లాలలో ఎటువంటి పరిస్థితి వుందో గమనించాలని తమరి ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ షేక్ హుస్సేన్ : అధ్యక్షా, గౌరవ మంత్రి గారిని నేను కోరేది, జలాశయాలలో నీరు ఎక్కువగా చేరడం వల్ల అవి ఆగకుండా నిర్మాణంలో వున్న బ్రిడ్జెస్ యొక్క కట్టలు తెగ్గొట్టిన విషయం వాస్తవమా కాదా ?

శ్రీ టి.జీవన్ రెడ్డి : అధ్యక్షా, నేను ముందే మనవి చేసాను. ఈ ప్రశ్న ఆర్ అండ్ బి, ఇరిగేషన్, పంచాయతీరాజ్ శాఖ, అర్బన్ డవలప్‌మెంట్ శాఖలకు సంబంధించింది. ఆర్ అండ్ బి శాఖకు సంబంధించిన సమాచారం మాత్రం నేను కలిగి వున్నాను. ఏది ఏమైనప్పటికీ సంబంధిత శాఖలను సమన్వయం చేసి ఈ బ్రిడ్జ్ పనులను పూర్తి చేయడానికి చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

## పెనుగొండ నుండి కర్ణాటకలోని హిరియూర్ వరకు ఎన్‌హెచ్-7ను అనుసంధానించడం గురించి

ప్రశ్న నెం.34(289)

శ్రీ జి.తిప్పేస్వామి - గౌరవనీయులైన రోడ్లు, భవనాల శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా :

(అ) ఎన్‌హెచ్-7 ను పెనుగొండ నుండి కర్ణాటకలోని హిరియూర్ వద్ద ఎన్‌హెచ్-4 తో అనుసంధానించే ప్రతిపాదనలు ఏమైనా వున్నాయా ?

(ఆ) అయితే, సదరు అనుసంధానింవచే రోడ్ల పనులు ఎప్పటిలోగా పూర్తతాయి ?

**రోడ్లు, భవనాల శాఖా మంత్రి ( శ్రీ టి. జీవన్‌రెడ్డి ):**

(అ) కృష్ణపట్నం పోర్టు - నెల్లూరు - రాపూర్ - రాజంపేట - రాయచోటి - కదిరి - పెనుగొండ - మడకశిర - అమరాపురం - కర్ణాటక రాష్ట్రంలోని హిరియూర్ 470 కిలోమీటర్ల పొడవుగల రోడ్డు స్థాయిని పెంచాలని 30-12-2004 తేది, లేఖ నెం.1909/ఆర్.2(1)/01 ద్వారా కొత్త ఢిల్లీలోని కేంద్ర ప్రభుత్వం, షిప్పింగు రోడ్డు ట్రాన్స్‌పోర్టు, హైవేస్ మంత్రిత్వ శాఖను కోరడమయింది.

(ఆ) కేంద్ర ప్రభుత్వ షిప్పింగు, రోడ్డు ట్రాన్స్‌పోర్టు హైవేస్ మంత్రిత్వ శాఖ నిర్ణయం అందవలసి వుంది. కేంద్ర మంత్రిత్వశాఖ, 2004 సంవత్సరం నుంచి కొత్తగా ఎట్టి జాతీయ రహదారిని ప్రకటించలేదు.

శ్రీ జి.తిప్పేస్వామి : అధ్యక్షా, ఈ ప్రశ్నలో రెండు అంశాలు ఇమిడి వున్నాయి. ఎన్.హెచ్.7 ను ఎన్.హెచ్. 4 తో అనుసంధానిస్తూ వయా మడకశిర, అమరాపురం ద్వారా రోడ్ వేసినట్లయితే 200 కి.మీ. కలిసి వస్తుంది. రెండో విషయం మంగుళూరు పోర్టు నుంచి నెల్లూరు జిల్లాలోని కృష్ణపట్నం పోర్టు వరకూ ఈ రోడ్డును అనుసంధానం చేయడం వల్ల దాదాపు 300 కి. మీ. మేరకు దూరం తగ్గడమే కాక సిమెంట్ కాని, స్టీల్ కాని ఈ పోర్టు నుంచి ఆ పోర్టు వరకూ ట్రాన్స్‌పోర్టేషన్ చేయడానికి చాలా దూరం తగ్గి దగ్గర అవుతుంది.

అంతే కాకుండా పుణ్య క్షేత్రమైన శ్రీశైలం రావాలన్నా కూడా చాలా దగ్గర అవుతుంది. గౌరవ ముఖ్యమంత్రి గారు హిందూపురం, మడకశిర రాజీవ్ పల్లెబాటకు వచ్చిన సందర్భంలో ఆ రోడ్డును వేస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఇటువంటి పరిస్థితులలో బాక్‌వర్డ్ ఏరియా అభివృద్ధి విషయంలో దృష్టి సారించాలి. దాదాపు 200 నుంచి 300 కిలో మీటర్ల మేరకు ఎక్కువగా మనం ఇప్పుడు ప్రయాణం చేస్తున్నాము. దానిని తగ్గించి మంగుళూరు పోర్టు నుంచి కృష్ణపట్నం పోర్టు వరకూ రెండింటినీ అనుసంధానం వచేస్తూ ఒక రోడ్డు వేయడం ద్వారా ప్రభుత్వానికి కాని, ప్రజలకు కాని చాలా సౌకర్యాలు కలుగుతాయి. మంత్రిగారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుతం 2004 నుంచీ నిషేధం విధించిందని అన్నారు.

ఈ దేశంలో నేషనల్ హైవేస్ తమిళనాడు రాష్ట్రంలో వున్న విధంగా మరే రాష్ట్రంలోనూ లేవు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి గత దశాబ్ద కాలంగా నేషనల్ హైవేస్ విషయంలో చాలా అన్యాయం జరుగుతోంది కాబట్టి ప్రభుత్వం దీనిపై వెంటనే స్పందించి మనకు ఏదైతే అన్యాయం జరిగిందో, దానిని సవరించి న్యాయం చేయవలసిన అవసరం వుంది. ఆ న్యాయంలో భాగంగా ఎన్.హెచ్. 7 నుంచి 4 వరకు, మంగుళూరు పోర్టు నుంచి కృష్ణపట్నం పోర్టు వరకూ రోడ్డు వేసేందుకు చర్యలు తీసుకోవాలని తమరి ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ టి.జీవన్‌రెడ్డి : అధ్యక్షా, ఎన్.హెచ్.7 మరియు 4 ను కలిపే ప్రతిపాదిత రోడ్డు యొక్క ఆవశ్యకతను దృష్టిలో వుంచుకుని గౌరవ ముఖ్యమంత్రి గారు ప్రత్యేకంగా ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించడంతోపాటుగా సంబంధిత మంత్రి గారికి లేఖలు కూడా వ్రాయడం జరిగింది. కాని కేంద్ర ప్రభుత్వం ఎన్.హెచ్. కన్వర్షన్‌కు సంబంధించి నిలిపివేయడం వల్ల, ముందు జాగ్రత్త చర్యలు తీసుకోకపోవడం వల్ల ఇంతవరకూ ప్రోగ్రెస్ లేదు. తప్పకుండా రాష్ట్రానికి సంబంధించి జాతీయ రహదారుల లెంగ్త్‌ను తమిళనాడు రాష్ట్రంతో పోల్చి చూస్తే తక్కువగా వున్నాయని చెప్పక తప్పదు. ఏది ఏమైనప్పటికీ కేంద్రప్రభుత్వంతో సంప్రతింపులు జరిపి సాధ్యమైనంత త్వరలో ఎన్.హెచ్. రోడ్లుగా అదనంగా కన్వర్ట్ చేయడానికి, 4,832 కి.మీ. లెంగ్త్ అవసరమయ్యే 19 రోడ్లను కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదించడం జరిగింది. అందులో సభ్యులు ప్రతిపాదించిన కృష్ణపట్నం పోర్టు ప్రతిపాదనలు కూడా వున్నాయి. తప్పకుండా కేంద్ర ప్రభుత్వం ద్వారా టేకప్ చేయడం జరుగుతుంది.

SRI MALKUD MANIK RAO: Sir, the length of national highways in Tamil Nadu is more than that of Andhra Pradesh. There are funds available with Government of India to connect one port to another. It is the responsibility of the Government of India to provide fund. We can tap it. Fund is there. I don't know why our Hon'ble Minister and our Government failed miserably to get the necessary funds. I request the Hon'ble Minister to get it. The fund is there.

శ్రీ టి.జీవన్‌రెడ్డి : అధ్యక్షా, పోర్టుకు సంబంధించి ప్రత్యేకంగా నిధులు వున్నట్లయితే, దానికి కూడా ప్రయత్నం చేయడం జరుగుతుంది. ప్రస్తుతం కేంద్ర ఉపరితల రవాణా మంత్రిత్వ శాఖతో ఎప్పటికప్పుడు గౌరవ ముఖ్యమంత్రి గారు ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకుని కేంద్రంపై వత్తిడి తేవడం జరుగుతోంది. గత 2, 3 సంవత్సరాలుగా బ్యాన్ చేయడం వల్ల జాతీయ రహదారులుగా ప్రకటించడంలో జాప్యం జరుగుతోంది. చేయలేకపోయారనే మాట వాస్తవం. ఏది ఏమైనప్పటికీ కేంద్ర ప్రభుత్వంతో ఈ విషయాన్ని టేకప్ చేయడం జరుగుతుంది.

## మేఘమధనం ద్వారా నమోదైన వర్షపాతం గురించి

ప్రశ్న నెం.35(387)

శ్రీ కపిలవాయి దిలీప్‌కుమార్(వరంగల్, ఖమ్మం, నల్గొండ) – గౌరవనీయులైన వ్యవసాయ, వర్షాభావ ప్రాంతాల అభివృద్ధి శాఖా మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా :

(అ) ఈ సంవత్సరం మేఘమథన కార్యకలాపాల ప్రభావం ఏమిటి ?

(ఆ) మేఘ మథన కార్యకలాపాల తరువాత, పంటలను వేసుకోవడానికి గాను రైతులకు దోహదపడేందుకు నమోదయిన వర్షపాతం ఎంత ?

(ఇ) ఇతర జిల్లాలకు కూడా మేఘ మథన కార్యకలాపాలను విస్తరింపజేసే ప్రతిపాదన ఏదైనా వుందా ?

**వ్యవసాయ శాఖా మంత్రి (ఎహెచ్ఎస్, ఆర్ఎస్ఎడి శాఖామాత్యుల తరపున ) ( శ్రీ ఎన్.రఘువీరారెడ్డి ):**

(అ, ఆ) ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మేఘమథన కార్యకలాపాలు 16-7-2007 తేదీన 12 జిల్లాలలోని 546 మండలాలలో ప్రారంభమయ్యాయి.

ఒప్పందం కుదుర్చుకున్న మొత్తం 120 రోజులకు గాను 83 రోజుల పాటు మేఘమథన కార్యకలాపాలను చేపట్టడమయింది. మేఘమథనం నిర్వహించిన మండలాలలో నమోదయిన సంచిత వర్షపాతం 55961 ఎం ఎం గా వుంది.

మేఘమథన కార్యకలాపాల వల్ల వర్షపాతంలో 15 శాతం పెరుగుతుందని అంతర్జాతీయంగా వెల్లడయిన ప్రమాణంగా వుంది. 2007 సంవత్సరానికి మేఘమథనం వల్ల 8394 ఎం.ఎంల వర్షపాతం నమోదయింది.

(ఇ) లేదండీ

ఉ.10.50

శ్రీ కె.దిలీప్ కుమార్ : అధ్యక్షా, మేఘ మదనం ఏ ఏ జిల్లాల్లో నిర్వహించాలన్న విషయంలో ఏదైనా ప్రాతిపదిక ఉందా. తెలంగాణా జిల్లాలో సాధారణ వర్షపాతం కంటే తక్కువగా ఉంది. అదిలాబాద్ జిల్లాలో 23%, కరీంనగర్ జిల్లాలో 7%, వరంగల్‌లో 8 శాతం కంటే తక్కువగా వర్షపాతం నమోదయింది. ఈ జిల్లాలో మేఘమదనం నిర్వహించకపోవడానికి కల కారణమేమిటి. గత రెండు పర్యాయాలుగా మేఘమదనం నిర్వహించినటువంటి అగ్ని ఏవియేషన్ సంస్థ పై కొన్ని ఆరోపణలు ఉన్నాయి. ఈ సంస్థకు తగిన సామర్థ్యం లేదని చాలాసార్లు పత్రికల్లో వచ్చింది. ఈ మేఘమదనం ద్వారా చేసే కార్యక్రమాలు విజయవంతమౌతున్నాయా, లేదా ? ఈ మేఘమథనానికి కేంద్రం నుండి నిధులు అడిగారని తెలిసింది. మన రాష్ట్రానికి నిధులేమైనా వచ్చాయా. జె.ఎన్.టి.యు. కేంద్రంగా ఈ మేఘమదనానికి శాశ్వత పరిశోధనా కేంద్రం ఏర్పాటు చేయాలనే ప్రతిపాదన ఉందన్న విషయాన్ని పత్రికల్లో చూశాము. అచరణ సాధ్యమేనా?

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి : అధ్యక్షా,దుర్భిక్ష ప్రాంతాలైన పది జిల్లాల్లో ఈ మేఘమథనం కార్యక్రమాన్ని ప్రారంభించాని 2004వసంవత్సరంలో ప్రభుత్వం నిర్ణయించింది. ఆర్.ఎస్.ఎ.డి. అనే శాఖను ఏర్పాటు చేసి ఈ దక్షిణ తెలంగాణా జిల్లాల్లో, రాజయలసీమ జిల్లాల్లో ఈ మేఘ మదనం కార్యక్రమం జరుగుతోంది. ఈ సంవత్సరం పది జిల్లాలకు అదనంగా మెదక్, కరీంనగర్ జిల్లాల్లో కూడా ఈ మేఘమదనం కార్యక్రమాన్ని

విస్తరించడం జరిగింది. గౌరవ సభ్యులు చెప్పినట్లు అదిలాబాద్ జిల్లాలో చేయలేదు కానీ ఈ సంవత్సరానికి సబంంధించి వీటిని 12కి పరిమితం చేయడం జరిగింది.

అగ్ని ఏవియేషన్ వారికి కాంట్రాక్ట్ ఇచ్చామని, దానిపై అనేక ఆరోపణలు ఉన్నాయని అన్నారు. దీనికి గ్లోబల్ టెండర్స్‌ని పిలుస్తాము. మొదట మేఘమధనం చేసిన సంవత్సరం ఈ శాఖ ద్వారానే పిలవడం జరిగింది. తరువాత మొత్తం ఈ బాధ్యతను జె.ఎన్.టి.యు.కి అప్పగించాము. గ్లోబల్ టెండర్స్‌ని పిలవడం జరిగింది. అగ్నీ ఏవియేషన్ వారు తక్కువ ధరను కోట్ చేశారు. టెక్నికల్ బిడ్‌లో కూడా క్వాలిఫై అయ్యారు. ఈ టెండర్స్‌కి టెండర్స్ కమిటి ఒకటి ఉంది. దాంట్లో ప్రిన్సిపాల్ సెక్రెటరీ ఆర్.ఎస్.ఏ.డి. ప్రిన్సిపాల్ సెక్రెటరీ ఫైనాన్స్ అలా నలుగురితో కూడిన కమిటి ఉంది. మొదటి టెండర్లు వచ్చినప్పుడు రూ.26.50 లక్షలకు వస్తే, అది కమిటి వారు ఇది మరీ ఎక్కువగా ఉందని ప్రభుత్వానికి వ్రాస్తే దాన్ని రద్దు చేసి మళ్లీ టెండర్లను పిలవడం జరిగింది. అప్పుడు 20కోట్ల79లక్షల నాలుగు వందల రూపాయలకు టెండర్ కన్‌ఫర్మ్ చేయడం జరిగింది. టెక్నికల్ బిడ్, ఫైనాన్షియల్ బిడ్, అగ్ని వారు క్వాలిఫై అయ్యారు. అందుకే వారికి ఇవ్వడం జరిగింది. సెంట్రల్ ఫండ్స్ గతంలో కేంద్రప్రభుతం వారు హామీ ఇచ్చారు. వారు మళ్లీ ఫైనాన్స్ కమీషన్‌కి రాయమని అన్నారు. మొన్న ముఖ్యమంత్రి గారు, ఢిల్లీ వెళ్లినప్పుడు కపిల్‌సిబాల్ గారితో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఆ సమావేశంలో ముఖ్యమంత్రి గారు ఈ మేఘమదనం గురించి మా ఎన్నికల మ్యానిఫెస్టోలో పెట్టాము. అనంతపూర్, మెహబూబ్‌నగర్ అటువంటి దుర్భిక్ష జిల్లాలు, వర్షాధారంతోనే ఆధారపడ్డ వాటికి ఈ మేఘ మదన కార్యక్రమాన్ని నిరంతరం కొనసాగించాలని చెప్పాము. జల యజ్ఞం అనేది పెద్ద ప్రయత్నమైతే, ఈ మెట్ట ప్రాంతంలో ఈ ప్రయత్నం కూడా కొనసాగించాలి, రాబోయే 5 సంవత్సరాలకు ఒకసారి టెండర్స్ పిలవాలని ఇన్ ప్రిన్సిపుల్ ప్రభుత్వం అగ్రీ అయింది. దీనికి కేంద్ర ప్రభుత్వం తరఫున మీరు కూడా సహకరించండి. మా రాష్ట్రానికైనా ఇవ్వండి లేకపోతే ప్రక్కనున్న రెండు, మూడు రాష్ట్రాలకు కలిపి మీరు పని చేయాలని కోరితే, కపిల్ సిబాల్ గారు చెప్పారు. గత మూడు నాలుగు సంవత్సరాలుగా మేఘమదనం కార్యక్రమాలు జరిగిన తీరు, వాటి రిజల్ట్స్ ఏవిధంగా ఉన్నాయి వంటి డీటేల్స్‌తో మీరు రండి, దీనికి తప్పకుండా మా కేంద్ర ప్రభుత్వం నుండి మీకు సహాయం ఉంటుందని చెప్పారు. అధికారులకు ఆదేశాలు ఇచ్చాము. యూనివర్శిటీ వారికి చెప్పాము. ఈ మొత్తం ఇవాల్యుయేషన్ జరుగుతోంది. ఈ మేఘ మదనంపై రాష్ట్రంలో, దేశంలో, ప్రపంచంలో ఉన్న అనుభవజ్ఞులైన వారితో ఇవాల్యూయేషన్ జరుగుతోంది. వారు ఇచ్చిన సూచన ఇది 5 సంవత్సరాలుగా నిరంతరంగా కొనసాగించాలని చెపుతున్నారు. దానికి కూడా రెండు, మూడు మాసాల్లో పిలుస్తాము. ఈ సారి నాలుగైదు మాసాలు సమయం ఇస్తాము. ప్రపంచంలో ఎవరైనా వచ్చి పార్టిసిపేట్ చేసే విధంగా, ఈసారి నాలుగైదు మాసాల సమయం ఇవ్వాలని మేము భావిస్తున్నాము. జె.ఎన్.టి.యు.కి సంబంధించి పర్మనెంట్‌గా రీసెర్చ్ స్టేషన్ పెట్టాలని అన్నారు. దానికి కావాల్సిన నిధులు ఇస్తాము. జె.ఎన్.టి.యు ద్వారా తప్పకుండా కార్యక్రమాలు భవిష్యత్తులో జరుగుతాయి. ఈ కార్యక్రమం బాగా జరగాలని మేము అనుకొంటున్నాము.

శ్రీ పల్లె రఘునాథ రెడ్డి (అనంతపురం): అధ్యక్షా, మెదక్ జిల్లాలో సాధారణ వర్షపాతం 789.5మిల్లీ మీటర్లు. మేఘమదనం జరిగిన తరువాత 643.4 అంటే మైనస్ 19 పర్సంట్ తగ్గింది. అదిలాబాద్ జిల్లాలో మేఘమదనం జరగలేదు. సాధారణ వర్షపాతం 959.4 ఎమ్.ఎమ్. మేఘమదనం జరగకపోయినా 732ఎమ్.ఎమ్. అంటే మైనస్ 24 పర్సెంట్ తగ్గింది. మేఘమదనం జరిపిన తరువాత వర్షాపాతం తగ్గింది. మేఘమదనం జరగని తూర్పు గోదావరి జిల్లాలో 29శాతం వర్షపాతం పెరిగింది. మేఘమదనం వల్ల వర్షాలు

పద్దాయని నిర్ధారించడానికి ఏమైనా సైంటిఫిక్ ఆధారాలు ఉన్నాయా? ఏ విధంగా ఋజువు చేయగల్గుతున్నారు? మేఘమదన కార్యక్రమంలో నిధులు దుర్వినియోగం అయ్యాయని, కాంట్రాక్టులు ఇవ్వడంలో అక్రమాలు చోటుచేసుకొన్నాయని సెక్రెటరీ మనోహర్‌ప్రసాద్ ఒక ఫైల్లో వ్రాశారు. ప్రభుత్వం సహకరించకపోవడం వలన ఆయన వాలెంటరీ రిటైర్‌మెంటు తీసుకుని వెళ్లిపోయారు. ఈ అవినీతిని తొలగించడానికి ప్రభుత్వం నిర్దిష్టమైన చర్యలు తీసుకొంటుందా? చెప్పాలి.

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి : అధ్యక్షా, ఈ మేఘమదనం కార్యక్రమాన్ని కర్నాటక, మహారాష్ట్రల్లో ప్రారంభం చేశారు. 2003వ సంవత్సరంలో ఇక్కడ ప్రారంభించారు. మనం కంటిన్యూ చేస్తున్నాము. 26 దేశాల్లో గత 30,40 సంవత్సరాలుగా కంటిన్యూ చేస్తున్నారు. ఈనాటికి కంటిన్యూ అవుతోంది. అమెరికాలో ఇటువంటి ప్రాజెక్టులు 45 నడుస్తున్నాయి. చైనా, రష్యా, కెనడా, ఆస్ట్రేలియా, థాయిల్యాండ్ వంటి దేశాల్లో కూడా ఈ మేఘ మదనం కార్యక్రమం కంటిన్యూ అవుతోంది. చైనాలో 1958 నుండి ఇప్పటికి కంటిన్యూ అవుతోంది. నేను, ముఖ్యమంత్రి గారు వెళ్లి చూసి వచ్చాము. 13 మంత్రిత్వ శాఖల సమన్వయంతో ఈ కార్యక్రమం జరుగుతోంది. వాటిని దృష్టిలో పెట్టుకొని ఇక్కడ చేయాలని అనుకొంటున్నాము. ఇక్కడ రిసెర్చ్ డెవలప్‌మెంట్ అండ్ ఆపరేషన్ చేయాలని అనుకొంటున్నాము. ఇతర ప్రపంచ దేశాల్లో వీటి ఫలితాలు ఎట్లా ఉన్నాయని అడిగినప్పుడు వారు మాకు చెపింది, మాకున్న సమాచారం ప్రకారం 15 నుండి 30 శాతం సహజంగా వచ్చే వర్షపాతం కంటే, ఈ మేఘమదనం ద్వారా 15 నుండి 30 శాతం అదనంగా వర్షపాతం నమోదయ్యే అవకాశలు ఉన్నాయని అంటున్నారు.

**ఉ.11.00**

ఇక్కడ కోల్డ్ క్లౌడ్స్‌లో మొదట ఆపరేషన్ స్టార్ట్ చేశాము. దానివల్ల ఫలితాలు పెద్దగా రాలేదన్నారు. రెండవ సంవత్సరం వార్మ్ క్లౌడ్స్‌లో చేస్తే ఇంప్రూవ్‌మెంట్ బాగా వచ్చిందన్నారు. తగిన వర్శపాతం లేకపోయిన సందర్భాలలో ఎక్కడైతే అనువైన మేఘాలున్నాయో అక్కడ రాడార్ స్టేషన్ ద్వారా ఈ మేఘమథనం కార్యక్రమం చేయడం జరుగుతుంది. ఇప్పుడు రాడార్ స్టేషన్‌లు హైదరాబాదు మరియు అనంతపురంలలో వున్నాయి. అట్లాగే మచిలీపట్నంలో కాని చెన్నైలో కాని వున్న వాటిని కూడా అనుసంధానం చేయడం జరిగింది. అనువైన మేఘాలు వున్నప్పుడు మాత్రమే ఈ మేఘ మథనం కార్యక్రమం ఉపయుక్తంగా వుంటుందని చేయడం జరుగుతున్నది తప్ప అనువైన మేఘాలు లేనప్పుడు చేయడం లేదు. మేఘ మథనం జరిపినా తక్కువ వర్షాలు వచ్చాయని, కొన్ని చోట్ల అసలు రాలేదని, మరి కొన్నిచోట్ల మేఘ మథనం జరపకపోయినా వర్షాలు వచ్చాయని కొందరు గౌరవ సభ్యులు లెక్కలు చెబుతున్నారు. ఆ గౌరవ సభ్యులకున్నంత నాలెడ్జ్ నాకు లేదు. వారు బాగా స్టడీ చేసి వుంటే వారి అనుభవాలు తప్పకుండా తీసుకొని రెక్టిఫై చేసుకోవడానికి మాకు ఎటువంటి భేషజం లేదు. ఎందుకంటే గౌరవ సభ్యులు లెక్చరర్‌గా వున్నారు. అవసరమైతే జేఎన్‌టియు లెక్చరర్లను కూడా పిలిచి వారి సలహాలు కూడా తీసుకుంటాము. ఇక ఈ కార్యక్రమంలో అవినీతి గురించి చెప్పారు. ఒక అధికారి చెప్పారన్నారు. ఆయన రిజైన్‌చేస్తానని మీతో చెప్పారా? పేపర్లలో ఏదో వస్తే దాని గురించి మాట్లాడడం మంచిది కాదు. మేము పారదర్శకంగా చేస్తున్నాము. రెప్యూటెడ్ యూనివర్సిటీ ద్వారా చేయిస్తూ గ్లోబల్ టెండర్స్ పిలుస్తూ చేయిస్తుంటే ఏదో ఆరోపణలు చేయాలని మీరు రాజకీయ లబ్దికోసం మాట్లాడితే మేమూ రాజకీయాలు మాట్లాడడానికి తయారుగా వున్నాము. ఇంతకూ ఈ క్లౌడ్ సీడింగ్ ఆపరేషన్ కొనసాగించాలా వద్దా అనే దానిపై మీ తెలుగుదేశం పార్టీ స్టాండ్ ఏమిటో చెప్పాలని గౌరవ సభ్యులను కోరుతున్నాను.

శ్రీ కె.దిలీప్ కుమార్: అధ్యక్షా చైన్నైకి అనుసంధానించబడిన మన రాష్ట్రంలోని రాడార్ స్టేషన్ల ద్వారా నో ఫ్లయింగ్ ఏర్‌క్రాఫ్ట్ విధానంలో ఉష్ణ మేఘాల నుంచి కూడా మేఘమథనం చేయవచ్చని మంత్రిగారు అంటున్నారు. వర్షాభావ పరిస్థితులున్న ప్రాంతాలలో కూడా ఉష్ణ మేఘాల ద్వారా మేఘమథనం జరిపి వర్షాలు కురిపించే అవకాశముందా? దాని గురించి వివరించాలని మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ జె.సిదివాకర్‌రెడ్డి: అధ్యక్షా, ఈ మేఘమథనం కార్యక్రమం ఒక పార్టీకో లేక ఒక రాష్ట్రానికో లేక జిల్లాకో సంబంధించినది కాదు. తెలుగుదేశం పార్టీ వారు ఈ విధానాన్ని మన రాష్ట్రంలో కొనసాగించాలా వద్దా అనే దానిపై వాళ్ల అభిప్రాయమేమిటో చెబితే బాగుంటుంది.

శ్రీ పల్లె రఘునాథ రెడ్డి: అధ్యక్షా, మేము మేఘ మథనం కార్యక్రమాన్ని కొనసాగించడానికి వ్యతిరేకం కాదు. కాని ఆ కార్యక్రమంలో జరుగుతున్న అవినీతి, అక్రమాలను వ్యతిరేకిస్తున్నాము.

శ్రీ ఎన్.రఘువీరా రెడ్డి: థ్యాంక్స్ రఘునాథ రెడ్డి గారూ..... కాని ఈ కార్యక్రమం కంటిన్యూ కావడం దండగ అని అనంతపూర్‌లో స్టేట్‌మెంట్ ఇచ్చారు. ఇక్కడేమో ఈ విధంగా చెబుతున్నారు. ఏపూటకాపూట రంగులు మార్చే ఊసరవెల్లిలాగా మీరు మాట్లాడుతున్నారు. మేము అమలు చేస్తున్న ఏ ఒక్క కార్యక్రమం కూడా జరగడం మీకు ఇష్టం లేదు.

జలయజ్ఞం దండగ అన్నారు. ఇందిరమ్మ కార్యక్రమం కాని, ఈ మేఘమథనం కాని దండగ అన్నారు. ఆరోగ్యశ్రీ కార్యక్రమం క్రింద ఏడువేల మందికి ఆపరేషన్లు చేస్తే అందులో ఏ ఒక్కరో ఇద్దరో చనిపోతే ఆ కార్యక్రమం కూడా దండగ అన్నారు. ఇలా మేం ఏ కార్యక్రమం చేపట్టినా మీరు దండగ అంటున్నారు.

శ్రీ గండ్ర వెంకట రమణా రెడ్డి: అధ్యక్షా, ఈ మేఘమథనం కార్యక్రమాన్ని కేవలం పది జిల్లాలకే విస్తరించినట్లు మంత్రి గారు చెప్పారు. కాని రాష్ట్రంలో ఎక్కడైతే వర్షాభావ పరిస్థితులున్నాయో ఆ జిల్లాలన్నిటికి విస్తరిస్తే బాగుంటుంది. మా వరంగల్ జిల్లాలో వర్షపాతం తక్కువగా వుంటుంది. కాబట్టి అక్కడ ఒక రాడార్ స్టేషన్ ఏర్పాటు చేసి విమానం ద్వారా అక్కడ మేఘమథనం కార్యక్రమాన్ని కొనసాగిస్తే బాగుంటుందని నేను మంత్రివర్యులను కోరుతున్నాను.

శ్రీ ఎన్.రఘువీరారెడ్డి: అధ్యక్షా, ఇందాక దిలీప్‌కుమార్ గారు ఉష్ణ మేఘాల ద్వారా మేఘమథనం గురించి అడిగారు. ఉష్ణ మేఘాల ద్వారా మేఘమథనం జరిపేందుకు గల అవకాశాల గురించి ఒక ఇంటర్నేషనల్ ఏజెన్సీ వారు ఎన్యూమరేట్ చేసి ఒక నివేదిక ఇవ్వడం జరిగింది. దాని ప్రకారం ఈ సంవత్సరం నాలుగువేల నుండి తొమ్మిది వేల అడుగుల ఎత్తు వున్న మేఘాల మీద ఈ క్లౌడ్ సీడింగ్ ఆపరేషన్ జరిపించేందుకు అవసరమైన ఎక్విప్‌మెంట్స్ మరియు ఆ టెక్నాలజీని ఉపయోగించడం జరుగుతుంది. రాష్ట్రంలో వర్షాభావ పరిస్థితులు తలెత్తిన చోట మేఘమథనం జరపడం వల్ల వర్షాలు ఖచ్చితంగా కురుస్తాయని చెప్పడం లేదు. కాని 40, 50 సంవత్సరాలుగా ఇతర దేశాలలో ఎవరైతే చేస్తున్నారో వారి అనుభవాలను ఆధారంగా 15 నుండి 30 శాతం వరకు మాత్రమే ఆ అవకాశాలున్నాయన్న విషయాన్ని దృష్టిలో పెట్టుకొని మేము కేవలం 15 శాతం మాత్రమే లెక్కలోకి తీసుకొని రాబోయే ఐదు సంవత్సరాల కాలంలో దానిని కంటిన్యూగా నిర్వహించి ఒక నిర్ధారణకు రావడానికి అవకాశముంటుంది. ప్రస్తుతం నిర్వహిస్తున్న పది జిల్లాలకు

తోడు అవసరమైతే మరో ఒకటి, రెండు జిల్లాలలో కూడా చేపట్టడానికి కేంద్ర ప్రభుత్వ సహాయం తీసుకొని మరి కొన్ని నెలల్లో మిగతా వర్షాభావ ప్రాంతాలకు కూడా విస్తంచడానికి చర్యలు తీసుకోవడం జరుగుతుంది. ఈ విషయంలో అన్ని రాజకీయ పార్టీల వారిని పిలిచి మాట్లాడడం జరుగుతుందని హామీ ఇస్తున్నాను. ఎవరికి ఎటువంటి అనుమానాలుంటే వారినిపిలిపించి వారి యొక్క సలహాలు కూడా తీసుకోవడం జరుగుతుంది. ఈ కార్యక్రమం క్రింద 1053 శాంపుల్స్ ఇచ్చారు. వాటిలో 780కి సిల్వర్ క్లోరైడ్ వుందని రిపోర్టు వచ్చింది. అంటే అక్కడ మేఘమథనం వల్ల వర్షం వచ్చినట్లు ఖరారైంది. అదేవిధంగా అవసరమైన ప్రతి చోట రెయిన్‌గేజ్‌ను పెట్టే ప్రయత్నం చేస్తున్నాము. ఈ విధంగా మేఘమథనం ద్వారా వర్షాభావ పరిస్థితలను అధిగమించడానికి చేస్తున్న ఈ చిన్న ప్రయత్నాన్ని రాబోయే రోజులో మరింత బలోపేతం చేసి టెండర్ల విషయంలో కాని మిగతా వాటిలో కాని మీరిచ్చే విలువైన సూచనల మేరకు మరింత పారదర్శకంగా చేయడం జరుగుతుంది.కాబట్టి ఈ కార్యక్రమం విషయంలో మీరంతా ఎంకరేజ్ చేయాలని కోరుతున్నాను.

## గ్రామపంచాయతి కార్యాలయాల పేరును గ్రామ సచివాలయాలుగా మార్చుట గురించి

**ప్రశ్న నెం.36(175)**

శ్రీ బి.చెంగలరాయుడు – గౌరవనీయులైన పంచాయతీరాజ్ శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ. గ్రామపంచాయతి కార్యాలయాల పేరును గ్రామ సచివాలయాలుగా మార్చిన విషయం వాస్తవమేనా?

ఆ. అయితే, వాటి పేర్లను ఎప్పటి నుండి మార్చడమయింది?

ఇ. స్వంత భవనాలు కలిగిన గ్రామ సచివాలయాల సంఖ్య ఎంత?

పంచాయతిరాజ్ శాఖ మంత్రి (శ్రీ జె.సి.దివాకర రెడి)ః

అ. లేదండీ.

ఆ. ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

ఇ. 14804 గ్రామ పంచాయతీలు తమ స్వంత భవనాలలను కలిగివున్నాయి.

శ్రీ బి.చెంగల్రాయుడుః అధ్యక్షా, ఇప్పుడు నేను చూపిస్తున్నది మీకు కూడా కనపడుతుందనుకుంటున్నాను. గ్రామ సచివాలయ నిర్వహణా మార్గదర్శిణి...... అధ్యక్షా, గ్రామ పంచాయతీ కార్యాలయం పేరును గ్రామ సచివాలయంగా మార్చారా అంటే మంత్రి గారు లేదన్నారు. 1.12002లో అప్పటి ముఖ్యమంత్రి మరియు పంచాయతిరాజ్ శాఖ మంత్రి గారు నిజామాబాదు జిల్లాలోని ఒక గ్రామ పంచాయితి కార్యాలయాన్ని గ్రామ సచివాలయంగా పేరు మార్చడం జరిగిందన్నది వాస్తవం.

ఉ. 11.10

ఇందులో అనుమానం లేదు. పేర్లు మారాయి. పోలయ్య , నా ఒళ్లు అంతా బంగారం అవుతుందని బంగారయ్య అని పేరు పెట్టుకున్నట్టుగా ఉంది. అంటే గ్రామ సచివాలయం బంగారం అవుతుంది. నా ఆవేదన రెండు నిమిషాలు చెబుతాను. 1995 లో గ్రామ పంచాయితీ కార్యాలయాన్ని పూర్తి చేయాలని ముఖ్య మంత్రిగారు ఒక జిఒ రిలీజ్ చేశారు. ఇప్పటి వరకు 22 వేల పంచాయితీలుంటే 8 వేల గ్రామ పంచాయితీ కార్యాలయాలున్నాయి. దీని వల్ల చాలా మార్పు రావలసి ఉంది. ఎమ్ఆర్ఒను తహశీల్దారు

అంటున్నారు.  అలాగే ఎమ్‌డిఒ  స్థానంలో  బ్లాక్స్ రావాలని మీ ద్వారా కోరుకుంటున్నాను.  గవర్నమెంట్ ఆఫ్ ఇండియా రిలీజ్ చేసే ఫండ్సు అన్నీ బ్లాక్స్ రూపంలో వస్తున్నాయి.  నాలుగు ముఖ్యమైన కార్యాలయాలున్నాయి. పంచాయితీ డిస్కషన్‌లో  దాని గురించి మాట్లాడుతాను.

శ్రీ జె.సి. దివాకర్ రెడ్డిః  అధ్యక్షా, 21,807 పంచాయితీలున్నాయి.  వాటిలో 14,804 పంచాయితీలకు స్వంత భవనాలున్నాయి.  మిగతా 6వేలకు స్వంత భవనాలు లేవు.  వాటిని ఇందిరమ్మ ప్రోగ్రామ్‌లో కట్టాలని ఆలోచన చేస్తున్నాము.  ఫేజ్-1, 2లో  లేని వాటిని కట్టాలని ఈ ప్రభుత్వం యొక్క ఆశయం .  వారు చెప్పినట్లుగా బ్లాక్స్ కాకుండా మండలాలని ఉన్న ఫలితంగా  కొన్ని  ఇబ్బందులకు గురి అవుతున్న మాట వాస్తవము.  ఇది అన్ని రాజకీయ పార్టీల వారు ఒప్పుకుంటే బ్లాక్స్‌గా చేయడానికి మాకు ఎలాంటి అభ్యంతరం లేదు.  అది మంచిదని ఉంది.  కాని రాజకీయ పార్టీలు కూడా ఒప్పుకోవలసిన అవసరం ఉంది.  ఈ సచివాలయాలనేది ఆనాటి తెలుగుదేశం ప్రభుత్వానికి  పేర్లు పెట్టడంలో  ప్రసిద్దులు కాబట్టి వారు సచివాలయం అని అన్నారు.  ఏ ప్రభుత్వం జిఒ ఇష్యూ చేయలేదు.  ఆ పేరును తెలుగుదేశం వారు  ముద్దు ముద్దుగా , కొత్త కొత్తగా పెట్టాలని పెట్టారు.  ప్రభుత్వం ఇప్పటి వరకు సచివాలయం అనే మాట ఎక్కడా వాడలేదు.

## కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుండి స్థానిక సంస్థలకు నిధుల విడుదల

**ప్రశ్న నెం . 37 (371)**

సర్వశ్రీ/శ్రీమతి  యలమంచిలి  వెంకట  బాబు  రాజేంద్ర  ప్రసాద్(కృష్ణా),  నిమ్మకాయల చినరాజప్ప(తూర్పు గోదావరి), మసాల పద్మజ, పల్లె రఘునాథరెడ్డి, బొమ్మిరెడ్డి రాఘవేంద్ర రెడ్డి (నెల్లూరు) - గౌరవనీయులైన పంచాయితీ రాజ్ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా:

అ.  కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్థానిక సంస్థలకు నిధులను విడుదల చేస్తున్నాయా?
ఆ.  స్థానిక సంస్థలను ఆర్థికంగా బలోపేతం చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలేమిటి?

**పంచాయితీరాజ్ శాఖామాత్యులు(శ్రీ జె.సి. దివాకర్ రెడ్డి ):**

అ.  రాష్ట్ర ప్రభుత్వం పంచాయితీ రాజ్ సంస్థలకు ఈ క్రింది నిధులను విడుదల చేయడమైంది.

| వరుస సంఖ్య | వివరణ | మొత్తం (రు.లుకోట్లలో) |
|---|---|---|
| 1. | తలసరి గ్రాంటు | 83.04 |
| 2. | సీనరేజి ఫీజు | 86.82 |
| 3. | వృత్తి పన్ను | 43.94 |
| 4. | సి.సి.ఛార్జీలు | 22.00 |
| 5. | ఎస్.ఎఫ్.సి. గ్రాంటు | 200.00 |
| | | మొత్తం 435.80 |

| వరుస సంఖ్య | వివరణ | మొత్తం (రు.లుకోట్లలో) |
|---|---|---|

| | | |
|---|---|---|
| 1. | టిఎఫ్‌సి | 317.40 |
| 2. | ఎస్‌జిఆర్‌పై | 45.80 |

-----------------

మొత్తం 363.20

-----------------

శ్రీ వై. వెంకట బాబు రాజేంద్ర ప్రసాదుః మంత్రిగారు కేంద్ర ప్రభుత్వం టిఎఫ్‌సి ఫండ్ రు.317 కోట్లు, ఎస్‌జిఆర్ పై కి రు.45.80 కోట్లు రిలీజ్ చేశామని అన్నారు. నాకు తెలుసు సెల్ఫ్ ఫైనాన్సుకు సంబంధించి రెండు విడతల ఫండ్సు రిలీజ్ అయ్యాయి అని మంత్రిగారు ఒకసారి చెప్పారు. స్టేట్ గవర్నమెంట్ ఫండ్సు ఇచ్చిన లిస్టులో నిన్ననే మైనింగు మంత్రిగారు మాట్లాడుతూ రు.600 కోట్లు పంచాయితీరాజ్‌కు విడుదల చేశామని సభ ద్వారా చెప్పారు. రు.600 కోట్లు ఏమైందో వివరం లేదు. కేవలం రు.86 కోట్ల గురించి పేర్కొనడం జరిగింది. మిగతా నిధులు ఏమయ్యాయి? ఎస్‌ఎఫ్‌సి నిధులలో రు.100 కోట్లు, టిఎఫ్‌సి నిధులలో రు.88 కోట్లు ఇందిరమ్మ పథకానికి మళ్లించిన మాట వాస్తవమా , కాదా? తలసరి గ్రాంట్సు రెండింతలు, మూడింతలు పెరిగింది కాబట్టి ఈ రాష్ట్ర ప్రభుత్వం తలసరి గ్రాంటును పంచాయితీలకు పెంచి మండల పరిషత్తులకు ఇస్తారా, లేదా?

శ్రీ జె.సి. దివాకర్ రెడ్డిః అధ్యక్షా, ఇందిరమ్మ పథకం గురించి డైవర్షన్ అని అంటున్నారు. ఇందిరమ్మ గ్రామాలు కూడా పంచాయితీ గ్రామాలే. వాటి అభివృద్ధి కోసమే అక్కడ ఖర్చు పెడుతున్నాము తప్ప మరొకటి కాదు. డైరెక్టుగా పంచాయితీలకు ఇవ్వలేదు. పంచాయితీల ద్వారా ఖర్చు పెట్టాలనేది వారి అభిప్రాయం అనుకుంటాను. ఈ కమిటీ హెడ్డెడ్ బై ది సర్పంచ్. సర్పంచ్ కూడా ఆ కమిటీలో ఉన్నారు. వారు కూడా చూస్తున్నారు. ఎక్కడ ఏమి జరుగుతుందో వారు చూస్తున్నారు. ఇది పంచాయితీలోనే ఖర్చు పెడుతున్నాము. పంచాయితీ అధ్యక్షులకు తెలిసి ఖర్చు పెడుతున్నామని గ్రహించాలని కోరుతున్నాను. రెండు ఇన్‌స్టాల్‌మెంట్సులో రు.317 కోట్లు ఇప్పటికే ఇవ్వడం జరిగింది. ఇంకా మూడు, నాలుగు ఇన్‌స్టాల్‌మెంట్సు రిలీజ్ చేయాలి. సీనరేజి విషయంలో రు.600 కోట్లు ఇచ్చారని మైనింగ్ మంత్రిగారు చెప్పారని వారు చెప్పారు. వారు ఎంత రిలీజ్ చేశారో, ఎంత మాకు ఇచ్చారో తెలియదు. ఎందుకంటే ఇది రాష్ట్ర బడ్జెట్ సెంట్రల్ బడ్జెట్‌కు వెళుతుంది తరువాత అక్కడి నుండి మాకు వస్తుంది. రిలీజ్ చేసిన మాట పంచాయితీలకు ఇచ్చేది చెప్పాను. ఎంత వచ్చిందనేది నాకు ఇంకా తెలియదు. ఆర్థిక మంత్రిత్వ శాఖతో మాట్లాడి ఖచ్చితంగా సీనరేజ్ క్రింద పంచాయితీలకు రావలసిన డబ్బు అంతా వసూలు చేసి వారికి ఇవ్వడం జరుగుతుంది.

## ఐటిఐల ఆధునీకరణ

ప్రశ్న నెం . 38 (238)

సర్వశ్రీ గిడుగు రుద్రరాజు(తూర్పు గోదావరి), కందుల లక్ష్మీ దుర్గేష్ ప్రసాద్ ఎం .ఎల్.సిలు

గౌరవనీయులైన న్యాయ, కోర్టులు, పారిశ్రామిక శిక్షణా సంస్థల శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా?

అ. ప్రభుత్వ, ప్రయివేటు యాజమాన్యాల క్రిందగల ఐటిఐలను ఆధునీకరించే ప్రతిపాదనలు ఏమైనా ఉన్నాయా?
ఆ. అయితే , ఇందుకోసం నిధులను ఏ విధంగా సమకూరుస్తారు.

**న్యాయ, కోర్టులు, సాంకేతిక విద్య, పారిశ్రామిక శిక్షణా సంస్థల శాఖా మంత్రి (శ్రీ ఆర్. చెంగారెడ్డి):**

అ. అవునండీ, ప్రభుత్వ ఐటిఐల విషయంలో మాత్రమే ఆధునీకరణ చేపట్టాలని ప్రతిపాదించడమయింది.
ఆ. ఐటిఐలను ఎక్సెలెన్స్ సెంటర్లుగా మార్చడానికి కేంద్ర ప్రభుత్వం, ప్రభుత్వ ఐటిఐల ఆధునీకరణ కోసం 2005-6 సంవత్సరం నుండి నిధులు ఇవ్వడం ప్రారంభించింది. పథకాల వివరాలను, ప్రతి పథకం క్రింద వర్తింప చేసి ప్రభుత్వ ఐటిఐల సంఖ్యను దిగువ పేర్కొనడమయింది.

| పథకం పేరు | నిధులు అందించే పద్ధతి | సంవత్సరం | వర్తింప చేసిన ఐటిఐలసంఖ్య |
|---|---|---|---|
| కేంద్ర ప్రతిపాదిత ప్రణాళికా పథకం | ఐటిఐ ఒక్కొంటికి రు.1.6కోట్లు 75శాతం కేంద్ర వాటా 25 శాతం రాష్ట్ర మ్యాచింగ్‌వాటా | 2005 | 5 |
| ప్రపంచ బ్యాంకు నిధులందించే వృత్తివిద్యాశిక్షణ అభివృద్ధి ప్రాజెక్టు | ఐటిఐ ఒక్కొంటికి రు.1.6కోట్లు 75శాతం కేంద్ర వాటా 25 శాతం రాష్ట్ర మ్యాచింగ్‌వాటా | 2006 | 5 |
| | | 2007 | 7 |
| | | 2008 | 8 |
| | | మొత్తం | 20 |
| పబ్లిక్ ప్రయివేటు పార్ట్‌నర్‌షిప్ మోడ్‌ఆఫ్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ | రు.2.5 కోట్లు | 2007-8 | 17 |
| | | వెరసి మొత్తం | 42 |

ఉ. 11.20

శ్రీ గిడుగు రుద్రరాజు: అధ్యక్షా, రాజశేఖరరెడ్డి గారి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన అయిదేళ్లలో సుమారు పది లక్షల మందికి ఉద్యోగాలు, ఉపాధి కల్పిస్తామని చెప్పడం జరిగింది. దానిని హరిస్తున్నాము. ముఖ్యంగా మధ్యతరగతి, బడుగు, బలహీన వర్గాలకు చెందిన వారు మాత్రమే ఈ ఐ.టి.ఐలో చదువుతున్నారు. ఆర్థికస్తోమత లేకుండా ఎవరైతే ఉంటారో, ఇంజనీరింగ్, పాలిటెక్నిక్ అటువంటివి చదవలేనివారు ఐ.టి.ఐ విద్యను ఆశ్రయిస్తున్నారు. ఉపాధి అవకాశాలకు సంబంధించి రాష్ట్రంలో పరిశ్రమలు చాలా ఉన్నాయి. మేజర్ ఇండస్ట్రీస్, మైనర్ ఇండస్ట్రీస్ చాలా ఉన్నాయి. వాటికి ఇన్‌స్టిట్యూషనల్ మేనేజ్‌మెంట్ కమిటీని వేసి, ఐ.టి.ఐ విద్యార్థులకు ఉద్యోగాలు కల్పించే అవకాశం ఏదైనా ఉందా అని మంత్రి గారిని అడుగుతున్నాను. అదే విధంగా ఐ.టి.ఐకి టెంత్ క్లాస్‌ని ప్రామాణికంగా పెట్టారు. చాలా మంది ఏడు, ఎనిమిదవ తరగతి మధ్యలోనే చదువు ఆపేస్తున్నారు. డ్రాపవుట్స్ ఎక్కువగా ఉంటున్నందున టెంత్ క్లాస్ కాకుండా ఏడవతరగతిని ప్రామాణికంగా పెట్టే అవకాశం ఉందా అని మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ ఆర్. చెంగారెడ్డి: అధ్యక్షా, కేంద్రప్రభుత్వం, రాష్ట్రప్రభుత్వం సెంట్రల్లీ స్పాన్సర్డ్ స్కీమ్, అప్‌గ్రెడేషన్ ఆఫ్ ఐటిఐ సెంటర్స్‌తో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌ని పెట్టి ఉద్యోగాలు ఎక్కువ కల్పించాలనే ఉద్దేశ్యంతో ఈరోజు బ్యాంక్ అసిస్టెన్స్‌తో రిట్రాక్టీవ్ ఫైనాన్స్ కాంపిటేటీవ్ ఫండింగ్, అప్‌గ్రెడేషన్ ఆఫ్ ఐటిఐ త్రూ పబ్లిక్ ప్రైవేట్ పార్ట్‌నర్ షిప్ ఇవన్నీ చేస్తున్నాము. దీంట్లో ఫండ్స్ రిలీజ్ చేసి Institute of Management Committee అందులో ఇండస్ట్రియలిస్ట్‌ని ఛైర్మన్‌గా చేసి ఒక సొసైటీని పెట్టి, సొసైటీ యాక్ట్ క్రింద రిజిస్టర్ చేసి representative nominated by the Industries who will act as Chairperson, four other persons of local units nominated by the industries partners and five representative nominated by the Government. The Principal of ITI and Ex-officio Member Secretary వీళ్లందరూ ఈ Institute of Management Committeeలో ఉంటారు. ఇది చెయ్యడం వల్ల ఎక్కువ ఉద్యోగావకాశాలు వస్తాయి. అన్ని డిపార్ట్‌మెంట్స్‌లో కలిపి ఇంతవరకూ 96 వేల ఉద్యోగాలు కల్పించడం జరిగింది. మళ్లీ రెండు లక్షల యాభై వేల ఉద్యోగాలు మ్యానిఫ్యాక్చరింగ్ సెక్టార్‌లో జాబ్ పొటెన్షియల్ ఉండి దానికి స్కిల్డ్ అండ్ సెమీ స్కిల్డ్ పర్సన్స్ కావాలని మేము కోరాము. అది కూడా చెయ్యడం జరుగుతుంది. ఆదర్శవంతమైన మూడు ఇన్‌స్టిట్యూషన్స్‌ని మెదక్‌లో పెట్టడం జరిగింది. 450 మందిని train చేసి మెకానిస్టులను తయారుచెయ్యడం జరిగింది. వారికి ట్రైనింగ్ ప్రోగ్రామ్ క్రింద ఉద్యోగావకాశాలు కల్పించాలనే ఉద్దేశ్యంతో సర్టిఫికేట్స్ కూడా ఇవ్వడం జరుగుతోంది. ఇంకా షార్ట్‌టర్మ్ కోర్సులు చేసే వారికి చాలా మంది ట్రైనింగ్ ఇవ్వడం జరుగుతోంది. ఏడవ తరగతి చదువుకునే వారిని ఐటిఐలో చేర్చుకుని, ఇండస్ట్రియలిస్ట్స్‌తో ఇంటరాక్ట్ అయి, వారికి ఉద్యోగావకాశాలు కల్పించాలని ప్రభుత్వం ఏర్పాటు చేస్తుంది.

శ్రీ కందుల లక్ష్మీ దుర్గేష్ ప్రసాద్ : అధ్యక్షా, ప్రస్తుత పోటీ ప్రపంచంలో విద్యార్థులకు ఉపయోగ పడే విధంగా ఏర్పాటు చేసినటువంటి ఈ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ అనే భావనను కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు తీసుకొచ్చినందుకు ముఖ్యమంత్రి గారికి ప్రధాన మంత్రి గారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఈ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ అనే పదం ఉపయోగించినప్పుడు ఉపాధి శిక్షణ విషయంలో ఇప్పుడు ఉపయోగపడే విధంగా శిక్షణా విధానాలుండాలి. దానికి సంబంధించి మేనేజ్‌మెంట్ కమిటీని ఏది ఏర్పాటు చేసినా కూడా అది విస్తృత స్థాయిలో ఏర్పాటు చేసి అందరి అభిప్రాయాలు తీసుకొని, ఇప్పుడు ఉపయోగపడే విధంగా ఆ అంశాలను చేర్చాలని కోరుతున్నాను. రెండవది, మారటోరియం పది సంవత్సరాలకు విధించామని చెబుతున్నారు. ఆ

మారటోరియం పది సంవత్సరాలతోపాటు రీపేమెంట్ ఇరవై సంవత్సరాలలో చేసుకునే విధంగా ఉందని పత్రికల ద్వారా తెలుసుకున్నాను. అది వాస్తవమా కాదా?

శ్రీ ఆర్. చెంగారెడ్డి: ఈ సెంటర్ అఫ్ ఎక్సలెన్స్ ఏర్పాటు చెయ్యడం యొక్క ముఖ్యోద్దేశం ఉపాధి అవకాశాలు కల్పించడం. పాజిటివ్ ట్రైనింగ్ ఇచ్చి వారికి ఇండస్ట్రీస్‌లో ఎక్కడ వీలైతే అక్కడ ఉపాధి కల్పించడమే ప్రభుత్వ ఉద్దేశ్యం. రాజశేఖర రెడ్డి గారి ప్రభుత్వం ఈ సెంటర్ అఫ్ ఎక్స్‌లెన్స్‌ను ప్రతి ఇన్స్‌టిట్యూట్‌లో పెట్టి దగ్గర, దగ్గర 87 ఐటిఐలను మాడ్రనైజ్ చేసి, ఒకొక్క ఐటిఐకి మూడు కోట్ల రూపాయలు ఖర్చుపెట్టాలని ప్రభుత్వం సంకల్పించింది. ఆ విధంగా అన్ని సదుపాయాలు కల్పించి ట్రైనింగ్ ఇవ్వడం జరుగుతుంది. అదే విధంగా ప్రైవేట్ అండ్ పబ్లిక్ పార్ట్‌నర్‌షిప్ క్రింద మేనేజ్‌మెంట్ కమిటీ ఇండస్ట్రీస్‌లో ఏర్పాటు చెయ్యడం జరుగుతుంది. ఆ ఇండస్ట్రియలిస్ట్‌ను ఛైర్మన్‌గా పెడుతున్నాము కాబట్టి ఉపాధి అవకాశాలను కూడా వారే చూసుకోవడం జరుగుతుంది.

## ఆర్.టి.సి. పని తీరును మెరుగు పర్చుట గురించి

ఆంధ్రప్రదేశ్ శాసనపరిషత్తు

3వ సమావేశం

ప్రశ్న నెం.421 శ్రీ బొమ్మిడి నారాయణరావు,

శ్రీ అనుముల రేవంత్ రెడ్డి,

ఎం.ఎల్.సిలు.,

గౌరవనీయులైన రవాణాశాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

(ఏ) ఆర్ టి సి గత సంవత్సరం లాభాలను ఆర్జించిన విషయం వాస్తవమేనా;

(బి) ఆర్ టి సి పనితీరును మెరుగు పరిచేందుకోసం తీసుకుంటున్న చర్యలేమిటి;

(సి) సెట్‌విన్ ద్వారా నడుపుతున్న బస్సుల సంఖ్య ఎంత; పర్మిట్లు ఇచ్చిన బస్‌ల సంఖ్య ఎంత;

(డి) రాష్ట్రంలో ప్రస్తుతం తిరుగుతున్న ప్రయివేటు బస్సులు, కాంట్రాక్టు బస్సులు, స్టేజి క్యారేజీలు ఎన్ని?

సమాధానం

(ఏ) అవునండి. 2006-07 సంవత్సరంలో ఎ.పి.ఎస్.ఆర్.టి.సి. ఆ సంవత్సరానికి సంబంధించిన వ్యయం పోను రూ. 40.59 కోట్ల లాభాన్ని ఆర్జించింది.

(బి) 1. ఎ పి ఎస్ ఆర్ టి సి ఆర్థిక స్వావలంబనను మెరుగుపరచేందుకు గాను, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఎ పి ఎస్ ఆర్ టి సి బస్సుల మొఫుసిల్ సర్వీసులకు 12.5 శాతం నుండి 7 శాతానికి, సిటీ సర్వీసులకు 10 శాతం నుండి 5 శాతానికి

మోటారు వాహనాల పన్నును 1.7.2005 తేదీనుండి తగ్గించడం ద్వారా ఆర్థిక సహాయాన్ని విస్తరించింది. ఎ పి ఎస్ ఆర్ టి సి వివిధ వర్గాల కమ్యూటర్లకు అందజేసిన రాయితీల ఖర్చును నూటికి నూరు శాతం ప్రభుత్వం తిరిగి చెల్లిస్తున్నది. మోటారు వాహనాల పన్ను బకాయీలను ప్రభుత్వ ఈక్విటీ షేర్లుగా మార్పు చేయాలని మంత్రివర్యుల బృందం సిఫారసు చేసింది. ఈ ప్రతిపాదనలను ప్రభుత్వం చురుకుగా పరిశీలిస్తున్నది.

2. ఎ పి ఎస్ ఆర్ టి సి నిర్వహణను మెరుగుపరిచేందుకు అనేక చర్యలు తీసుకున్నది; సత్ఫలితాలను పొందింది. వాటిలో కొన్ని ప్రధాన చర్యలు ఈ క్రింది విధంగా వున్నాయి:-

i) సమగ్రమైన నిర్వహణ చర్యలు కొన్నింటిని పాటించడం ద్వారా ఆక్యుపెన్సీ రేషియోను మెరుగు పరచడం. కార్పొరేషను 2006-07 సంవత్సరంలో తమ ఆక్యుపెన్సీ రేషియో 65 శాతం నుండి 68 శాతానికి పెంచుకున్నది. ఇంతవరకు ఏ సంవత్సరంలోను ఇంత పెరుగుదల లేదు. ప్రస్తుత సంవత్సరంలో ఆక్యుపెన్సీ రేషియో 70 శాతంగా వుంది. మార్కెటు అవసరాలు, మార్కెటు ధోరణులను దృష్టిలోకి తీసుకొని, ఎ పి ఎస్ ఆర్ టిసి మెరుగైన, ఆధునాతన అప్‌గ్రేడెడ్ సౌకర్యాలతో పల్లెవెలుగు అనే పేరుతో కొత్తగా రూపొందించిన ఆర్డినరీ బస్సులను ప్రవేశ పెట్టింది.

ii) నిర్వహణ ఖర్చు కనీస స్థాయికి తగ్గించేందుకుగాను, అన్ని స్థాయిలలోను ఖర్చు నియంత్రణ కొలమానాలను నిరంతరం పర్యవేక్షించడం.

iii) "బంగారు భవిత", రోజువారీ సిబ్బందిని క్రమ బద్ధీకరించడం వంటి పునశ్చరణ కార్యక్రమాల ద్వారా కార్మికులలో ప్రేరణను పెంచడం.

-3-

iv) సర్వీసుల ప్రమాణాలను మెరుగు పరిచేందుకు గాను, వివిధ ప్రదేశాలలో కంప్యూటరైజ్డు టికెట్ బుకింగ్ ఏజంట్ల సంఖ్యను పెంచడం కోసం ప్రణాళికలను రూపొందించడమయింది.

V) ప్రస్తుత సంవత్సరంలో రీ ప్లేస్‌మెంటు క్రింద 3000 బస్సులను సేకరించాలని ప్రణాళికను రూపొందించడమయింది. ఇప్పటివరకు, 963 బస్సులను ఇదివరకే సేకరించడం జరిగింది. మిగతావాటిని రాబోయే కొద్ది నెలల్లో సేకరించడమవుతుంది.

(సి) అనుమతించిన 100 బస్సులకు గాను, హైదరాబాదు, సికింద్రాబాదు జంట నగరాలలో సెట్విన్ 97 బస్సులను నడుపుతున్నది.

(డి) రాష్ట్రంలో నడుస్తున్న కాంట్రాక్టు క్యారేజీలు, స్టేజి క్యారేజీల సంఖ్య ఈ క్రింది విధంగా వుంది:-

(ఎ) కాంట్రాక్టు క్యారేజీలు : 2530

(బి) స్టేజి క్యారేజీలు : 1462

(పై సమాధానం గౌరవనీయులైన రవాణాశాఖ మంత్రి శ్రీ కన్నా లక్ష్మీనారాయణగారి ఆమోదం పొందింది.)

**టి ఆర్ అండ్ బి శాఖ, యు.ఓ. నోటు నెం.16598/ట్రాన్స్-II(1)/2007-2,**

**తేది: 12-11-2007.**

ఉ. 11.30

శ్రీ బి.నారాయణ రావు : అధ్యక్షులవారికి అభినందనలు, కనీసం మైకు ఇచ్చారు. అయ్యా, ఆక్యుపెన్సీ రేషియో పెరిగినా ఆర్‌టిసి లాభాల స్థాయికి చేరినా ప్రజలపై భారం మోపుతూ ప్రభుత్వానికి ఆర్‌టిసి బస్సు టికెట్ రేట్లు పెంచే ఆలోచన ఎందుకు వచ్చిందో తెలపాలని ప్రశ్నిస్తున్నాను. రెండవ ప్రశ్న, ఆర్‌టిసి టికెట్ రేటు పెంచడం లేదని ఒక ప్రక్క ప్రకటన చేస్తూ ప్రతి టికెట్‌కు అదనంగా ఆర్డినరీ బస్సు టికెట్ కి రూపాయి, ఎక్స్‌ప్రెస్ బస్సు టికెట్ కి రెండు రూపాయలు వసూలు చేయడం వాస్తవమేనా? టోల్‌గేట్ మీద వసూలు చేసే రుసుము రద్దు చేసే ఆలోచన ఉందా? మూడవ ప్రశ్న, ప్రైవేటు బస్సులకు ధీటుగా అధునాతన సౌకర్యాలతో స్లీపర్ కోచ్‌లుగా కొత్త బస్సులు వేసే ఉద్దేశం ఉందా? కొన్ని సెంటర్లలో నుంచి వేసారు. భీమవరం, తాడేపల్లిగూడెం వంటి ప్రాంతాల నుంచి హైదరాబాదు నగరానికి రావడానికి ఎటువంటి సౌకర్యాలతో కూడిన బస్సులు వేస్తున్నారు? ఈస్ట్, వెస్ట్ గోదావరిలో లేదా ఆంధ్రప్రదేశ్ అంతటా కూడా కొత్త బస్సులు వేసే ఆలోచన ప్రభుత్వానికి ఉందా? నాలుగవ ప్రశ్న రాష్ట్ర ప్రభుత్వం అధికారం లోకి వచ్చాక రాష్ట్ర వ్యాప్తంగా ఏవైనా బస్సు డిపోలను మూసివేయాలనే ఆలోచన ఏమైనా ఉందా? ఆర్‌టిసి అంటే అది కేవలం ఒక వ్యాపార సంస్థ కాదు. అది ప్రజల సేవ కొరకు ఉద్భవించిన సంస్థ. ఎక్కడైనా ఏదైనా నష్టము వస్తే ఆ డిపోను మూసివేయాలనే ఆలోచన ప్రభుత్వానికి ఉంటే దానిమీద వారి ఆలోచన ఏమిటి? ఈ ప్రశ్నలకు ప్రతిపక్షం వారు కూడా హర్షించే విధంగా గౌరవ రవాణా శాఖా మంత్రిగారు సమాధానం చెబుతారని ఆశిస్తున్నాను.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ : అధ్యక్షా, ఇదే ప్రశ్న తెలుగుదేశం పార్టీ వారు వేసారు. ప్రస్తుతం ఆర్‌టిసి లో లాభాలు వస్తున్నా కూడా ప్రజల మీద భారం వేసే ఆలోచన ఉందా అని గౌరవసభ్యులు అడిగారు. అలాగే ప్రస్తుతం ఆర్డినరీ బస్సుకు టికెట్‌కు ఒక రూపాయి మరియు ఎక్స్‌ప్రెస్ బస్సుకు టికెట్‌కు రెండు రూపాయలు భారం వేస్తున్నారని వారడిగిన విషయం పూర్తిగా అవాస్తవం. ప్రస్తుతం ఈ రకంగా వసూలు చేయడం లేదు. ఆర్‌టిసికి సంవత్సరానికి సుమారు ఆరు వందల కోట్ల రూపాయల దాకా ఆదాయం వస్తున్నా, ఆక్యుపెన్సీ రేటు పెరుగుతున్నప్పటికి కూడా ఖర్చుల భారం అంతే పెరుగుతున్నది. ఈ మధ్య 2005-06 లో పే రివిజన్ వేస్తే దాని బకాయిలు కూడా సుమారు సంవత్సరానికి నాలుగు వందల కోట్ల రూపాయల దాకా ఈ ఫైనాన్షియల్ సంవత్సరంలో గానీ, గత ఫైనాన్షియల్ సంవత్సరంలో గానీ భారం పడే అవకాశం ఉంది. అదొక అదనపు భారం అయింది.

అదే కాకుండా ఈ మధ్య 3750 మంది క్యాజువల్ కార్మికులను పర్మినెంట్ చేసాము. ఆ రకంగా పర్మినెంట్ చేయడం వల్ల సుమారు ఎనభై కోట్ల రూపాయల దాకా భారం పడే అవకాశం ఉంది. అలాగే ఇప్పుడున్న పరిస్థితుల్లో ఏడు లక్షలు, పదకొండు లక్షల కన్నా ఎక్కువ దూరం తిరిగిన బస్సుల సంఖ్య చాలా ఎక్కువగా ఉంది. ఏడు లక్షల కన్నా ఎక్కువ దూరం తిరిగిన బస్సుల సంఖ్య 12159 ఉన్నాయి. పదకొండు లక్షల కన్నా ఎక్కువ తిరిగిన బస్సుల సంఖ్య 6339 ఉన్నాయి. వీటి అన్నిటిని దృష్టిలో పెట్టుకొని ఈ రోజు మనం సివిక్ ఎమినిటీస్ క్రియేట్ చేయాలన్నా, కమ్యూటర్స్‌కు బెటర్ ఫెసిలిటీస్ క్రియేట్ చేయాలన్నా ఆర్‌టిసి వాళ్లు చెప్పిన విషయం ఇంతవరకు ప్రభుత్వం దృష్టికి రాలేదు. టికెట్ రేట్లు పెంచాల్సిన అవసరం ఉందని కార్పోరేషన్ వారు అడుగుతున్నారు. అది ఇంకా పరిశీలించే స్థితిలోనే ఉంది. ఇంత వరకు ప్రభుత్వ పరంగా ఎలాంటి నిర్ణయం వెలువడలేదు.

ఈ ప్రభుత్వం అధికారం లోకి వచ్చాక ఆర్‌టిసికి పూర్తిగా స్వయం ప్రతిపత్తి ఇచ్చింది. ఆర్‌టిసి కి సంబంధించిన రోజు వారీ కార్యక్రమాల్లో జోక్యం చేసుకోకుండా రేట్లు పెంచే విషయంలో గానీ, తగ్గించే విషయంలో గానీ ఆర్‌టిసికి సర్వాధికారాలు ఇవ్వడం జరిగింది. దాన్ని దృష్టిలో పెట్టుకొని ఆర్‌టిసి వారు ఛార్జీలు పెంచే విషయం మీద కసరత్తు చేస్తున్నారు. సామన్య ప్రజలకు భారం పడకుండా ఈ పెరుగుదల ఉండాలని ముఖ్యమంత్రి గారు చెప్పడం జరిగింది. కానీ ఒక్కసారి ఆలోచించండి. మనకు చాలా బస్సుస్టేషన్లు ఉన్నాయి. ఏ బస్సు స్టేషను లో కూడా పూర్తిగా సిమెంట్ రోడ్లు ఉన్నపరిస్థితి గానీ, సిమెంట్ ఫ్లాట్‌ఫారమ్‌లు ఉన్న పరిస్థితి గానీ, సరియైన బస్సు స్టేషనులు ఉన్న పరిస్థితి గానీ, పాత బస్సులకు మరమ్మత్తు సౌకర్యాలు కూడా లేవు. ఇవన్నీ చూస్తే ఆర్‌టిసికి ఆర్థికంగా నిధులు పెంచుకోవాల్సిన అవసరం ఉంది. నారాయణ రావు గారు ఈస్ట్, వెస్ట్ గోదావరి నుంచి బస్సులు వేస్తారా అని అడిగారు. ఆలోచిస్తాము.

టోల్‌గేట్ల రుసుము గురించి అడిగారు. ఈ రాష్ట్రప్రభుత్వం వచ్చిన తరువాత టోల్‌గేట్లను ఎత్తేసాము. నేషనల్ హైవేస్ మీద మాత్రం టోల్‌గేట్లు ఉన్నాయి. ప్రజల ప్రయోజనాలు దృష్టిలో పెట్టుకొని ఆర్‌టిసి వరకు ఈ టోల్‌గేట్ల రుసుము మినహాయింపు ఇవ్వమని కేంద్రప్రభుత్వాన్ని అడుగుతున్నాము. కానీ దాని మీద కేంద్రప్రభుత్వం నుంచి సానుకూల స్పందన రాలేదు. ఆర్‌టిసి డిపోలను మూసివేయాలనే ఆలోచన ప్రభుత్వానికి ఉందా అని నారాయణ రావు గారు అడిగారు. కానీ ఈ ప్రభుత్వం డిపోలను మూసివేయాలనే నిర్ణయం తీసుకోలేదు. 2002 లో అనగా గత ప్రభుత్వం అధికారంలోఉన్నప్పుడు రివ్యూ చేసేటప్పుడు అప్పటి ఆర్‌టిసి బోర్డు ఏ పరిస్థితి లో రివ్యూ చేయాలనే ఆలోచన చేసినప్పుడు ఒక కమిటీని వేసి కొన్ని పారామీటర్స్‌ను పెట్టి వాటిలో ఏ డిపోలయితే భవిష్యత్తులోబాగు కావో వాటిని మాత్రం మూసివేయాలని 2002 వ సంవత్సరం లో తీసుకొన్న నిర్ణయం. ఆ నిర్ణయాన్ని అనుసరించి కమిటీ రిపోర్టు ఇచ్చింది. ఆ నిర్ణయం మేరకు 16 డిపోలు భవిష్యత్తులో కూడా బాగుపడవు అవి మూసివేసినా కూడా బస్సుల ఆపరేషన్‌కు గానీ, బస్సు స్టేషన్లకు గానీ ఏ విధమైన ఇబ్బంది ఉండదు అని అనుకొన్న తరువాతనే ఆనాటి ప్రభుత్వ నిర్ణయం మేరకు, ఆనాటి కమిటీ రిపోర్టు మేరకు ఈ ప్రభుత్వం అమలు పరచవలసి వచ్చింది కానీ ఈ ప్రభుత్వం తీసుకొన్న నిర్ణయం కాదని మీ ద్వారా నారాయణ రావు గారికి తెలియ చేస్తున్నాను. ప్రస్తుతం పూర్తిగా మూసివేసిన డిపోలను అవసరమైన చోట తెరవాలనే విషయం ఆర్గనైజేషన్ దృష్టిలో పెట్టుకొని ఆ 9 డిపోలను తెరవటానికి పనులు జరుగుతున్నాయి. హైదరాబాదులో కూడా ఒక బస్సు డిపో పని జరుగుతున్నది. పూర్తిగా ఆర్గనైజేషన్‌ను దృష్టిలో పెట్టుకొనే ఈ పనులు జరుగుతున్నాయి తప్ప ఆర్గనైజేషన్ నష్టపడే పరిస్థితి కాదు. గౌరవసభ్యులకు ఇంకొక విషయం చేప్పేదేమంటే ఈ బస్సు డిపోలు మూసివేయడం వలన ఆర్‌టిసికి ఎలాంటి నష్టం లేదు. డిపోలు బస్సుల మెయింటెనెన్సుకు మాత్రమే ఉన్నాయి. ప్రజలకు డిపోకు ఏమాత్రం సంబంధం లేదు. డిపోలు మూసి వేయడం వలన ఆర్‌టిసి బస్సులు తీసివేస్తున్నారనే దురభిప్రాయం ప్రజల్లో, ప్రజా ప్రతినిధుల్లో ఉంది. ఈ విషయం కరెక్ట్ కాదు. బస్సు సర్వీసు, మెయింటెనెన్సు ఎక్కడ తీసుకొన్నా ప్రధానంగా టైముకి బస్సులు బస్సు స్టేషను కి రావాలి తప్ప డిపోల మూత వల్ల ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలుగదని మీ ద్వారా గౌరవ సభ్యులకు, ప్రజలకు తెలియచేస్తున్నాను.

ఉ.11.40

శ్రీ ఎ. రేవంత్‌రెడ్డి : అధ్యక్షా, యువజన శాఖ మంత్రిగారు ఇటీవల ప్రకటించినట్లు, హైదరాబాద్‌లో 100 సెట్విన్ బస్సులకు పర్మిషన్ ఇస్తే 95 బస్సులు నడుస్తున్నాయని, జిల్లాలలో అయితే ఆర్‌టిసి కి నష్టాలు వచ్చే రూట్లలో మాత్రమే సెట్విన్ బస్సులకు పర్మిషన్లు ఇస్తున్నామని అన్నారు. వాటిలో కొన్ని కాంగ్రెస్ కార్యకర్తలకు

కూడా ఇవ్వడం జరుగుతోందని అన్నారు. హైదరాబాద్‌లో ఎన్ని మిని బస్సులకు పర్మిషన్ ఇచ్చారు? హైదరాబాద్‌లో కాని, జిల్లాలలో కాని కాంగ్రెస్ కార్యకర్తలకు ఎన్ని ఇవ్వనున్నారు ? సామాన్య ప్రజలకు ఎన్ని ఇస్తారు ? మంత్రి గారు సమాధానం చెప్పవలసిందిగా కోరుచున్నాను. అంతేగాకుండా, కాంట్రాక్టు క్యారియర్స్ మీద పర్మిషన్ తీసుకొన్న చాలా బస్సులు స్టేజ్ క్యారియర్స్‌గా నడుపుతుంటే ఈ మధ్య రవాణాశాఖాధికారులు చాలా బస్సులను సీజ్ చేశారు. అయితే రాష్ట్రంలో ఒక ముఖ్య పోర్టుపోలియోలో ఉన్న మంత్రిగారి సోదరుడు మిగతా ప్రైవేటు ఆపరేటర్లను వారి దగ్గరకు తీసుకుని వెళ్ళి రాష్ట్రంలో మాకు చాలా పలుకుబడి ఉంది కాబట్టి, తనిఖీ పేరుతో బస్సులు ఆపే అధికారం మీకు లేదని వాదించారు. ఇది వాస్తవమా ? కాదా?

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ : అధ్యక్షా, గౌరవ సభ్యులను క్వశ్చన్ అడగవద్దని నేను అనడం లేదు కాని మీరు క్రొత్తగా వచ్చారు. ఆర్‌టిసీ గురించి మీకు తెలియదు. మీ నాయకుడు చంద్రబాబునాయుడు గారు ఆర్‌టిసీని సముద్రంలో ముంచితే మా నాయకుడు రాజశేఖర్ రెడ్డి గారు సముద్రం అట్టడుగు నుండి తీసుకువచ్చి లాభాల బాటలో నడిపిస్తున్నారు. దానికనుగుణంగా మీరు క్వశ్చన్ అడగండి.

(పాలక పక్షం సభ్యుల నుండి హర్షధ్వనాలు)

MR. CHAIRMAN: It is already 11.45 a.m. Now, Mr.Indrasain Reddy, please put your question to the Minister for Municipal Administration. Time is very precious for the House. Please bear with me. It is already 11.45 a.m.

(INTERRUPTIONS)

There is a discussion on Local Bodies. Today it is listed in the business. You come with full details.

## రాష్ట్రంలో ఎపియుఎస్‌పి (ఆంధ్రప్రదేశ్ పట్టణ పేదలకు సేవలు) అభివృద్ధి కార్యక్రమాల అమలు గురించి

ప్రశ్న నెం.40( 169)

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి – గౌరవనీయులైన మున్సిపల్ పరిపాలన మరియు పట్టణాభివృద్ధి శాఖ మంత్రిగారు దయచేస ఈక్రింది సమాచారం తెలియజేస్తారా :

(అ) రాష్ట్రంలో ఎపియుఎస్‌పి (ఆంధ్రప్రదేశ్ పట్టణ పేదలకు సేవలు) అభివృద్ధి కార్యక్రమాన్ని అమలు చేస్తున్న విషయం వాస్తవమేనా ?

(ఆ) అయితే, ఈ కార్యక్రమం వర్తించే మున్సిపాలిటీలు / కార్పోరేషన్ల సంఖ్య ఎంత?

(ఇ) ఇందుకోసం ఏవేని శిక్షణ కార్యక్రమాలను నిర్వహిస్తున్నారా ; అయితే, ప్రతి ప్రదేశానికి నిర్ధారించిన ట్రైయినీల సంఖ్య ఎంత?

(ఈ) ఎపియుస్‌పి కార్యక్రమాన్ని రాష్ట్రవ్యాప్తంగా చేపట్టవలసిందిగా ఆంధ్రప్రదేశ్ మహిళా ఆర్థిక సంస్థ కోరిన విషయం వాస్తవమేనా; అయితే ఈ విషయంలో తీసుకున్న చర్యలేమిటి?

మున్సిపల్ పరిపాలన మరియు పట్టణాభివృద్ధి శాఖ మంత్రి (శ్రీ కోనేరు రంగారావు) :

(అ) అవునండి.

(ఆ) 42 క్లాస్-1 పట్టణాలను ఈ కార్యక్రమం క్రిందకు తేవడమయింది.

(ఇ) అవునండి. ఎట్టి సంఖ్యను నిర్ధారించలేదు. ఆ సంఖ్య డిమాండును బట్టి ఉంటుంది. సమాజంలో, మార్కెటులో స్థానిక అవసరాన్ని ఆధారంగా చేసుకొని శిక్షణలు ఇవ్వడమయింది.

(ఈ) అవునండి. ఆంధ్రప్రదేశ్ మహిళా ఆర్థిక సంస్థ ద్వారా చేపట్టడానికి ప్రతిపాదనలను పంపవలసిందిగా ప్రాజెక్టు పట్టణాలకు సర్క్యులర్ ఆదేశాలు ఇవ్వడమయింది. పదహారు పట్టణ స్థానిక సంస్థల నుండి ప్రతిపాదనలు అందాయి. 2007-08 సంవత్సరంలో రూ.133.46 లక్షల వ్యయంతో 3262 మంది లబ్దిదారులకు శిక్షణ ఇవ్వవడానికి పరిపాలక మంజూరు ఇవ్వడమయింది.

SRI S.INDRASAIN REDDY: How much money is received from the Government of India and how much money received from the State Government? ఈ స్కీముకు ఎంత ఎమౌంట్ మనం ఖర్చు పెట్టాం? ఈ మొత్తానికి టైమ్ లిమిట్ ఏదైనా ఉందా? 22 లక్షల మంది ప్రజలకు అవసరం అయినవి ఐడెంటిఫై చేసి urban areas లో ఆ టైమ్ లిమిట్ లోపల ఖర్చు పెడతామా, లేదా అనేది మంత్రిగారిని అడుగుచున్నాను.

శ్రీ కోనేరు రంగారావు: అధ్యక్షా, ముందుగా మహిళా సంఘాల వారికి ఈ అవకాశం ఇవ్వడం జరిగింది. వారు ట్రైనింగ్ ఇస్తున్నారు, కాని ఉద్యోగ అవకాశాలు కల్పించడం లేదు. ట్రైనింగ్ ఇచ్చిన ఏ సంస్థ అయినా 70% ఉద్యోగ కల్పన చేయాలని ముఖ్యమంత్రి గారి ప్రధానమైన ఉద్దేశం. ఊరికే ట్రైనింగ్ ఇచ్చి వదిలి పెట్టడం కాదు, ఏ సంస్థ కైతే మనం డబ్బులు ఇస్తామో, వారు మాత్రం తప్పకుండా 70% ఉద్యోగ కల్పన చేయాలి. మహిళా సంఘాల వారు ట్రైనింగ్ ఇస్తున్నారు కాని ఉద్యోగ కల్పన చేయడం లేదు, మరియు వారే ట్రైనింగ్ ఇవ్వకుండా ఇతరులకు సబ్‌లీజుకు ఇస్తున్నారని మా పరిశీలన లో గుర్తించి, మీరు ట్రైనింగ్ ఇచ్చి ఉద్యోగాలు ఇప్పిస్తేనే మీకు ఆర్థిక సహాయం చేయడం జరుగుతుందని స్పష్టం చేయడం జరిగింది. ముఖ్యంగా 70% ఉద్యోగ కల్పన అనేది మన గౌరవ ముఖ్యమంత్రి గారి ప్రధానమైన ఉద్దేశం. అదే విధంగా డాక్టర్ రెడ్డీస్ ఫౌండేషన్ వారికి 34679 మందికి ట్రైనింగ్ కోసం ఆర్థిక సహాయం చేస్తే, వారు 25100 మందికి వారు ఉద్యోగాలు కల్పించారు. అదే విధంగా National Academy of Construction వారికి 4185 మందికి ట్రైనింగ్ కోసం ఆర్థిక సహాయం చేస్తే వారు 3597 మందికి వారు ఉద్యోగాలు కల్పించారు. ఈ విధంగా మొత్తం 28697 మందికి ఉద్యోగాలు కల్పించడం జరిగింది. ఎవ్వరైతే ఉద్యోగ కల్పన చేస్తామని ముందుకు వస్తారో వారికి ఆర్థిక సహాయం అందించి వారిని తప్పకుండా ప్రోత్సహిస్తాం. ఏ సంస్థ అయితే పూర్తి స్థాయిలో ఉండి, మంచి సేవాభావం కలిగివుంటుందో ,ఎవ్వరైతే గుర్తింపు కలిగివుంటారో, వారికి మాత్రమే తప్పనిసరిగా మా ప్రోత్సాహం వుంటుంది. ఈ విధమైన సహాయంతో దాదాపు ఒక లక్ష మందికైనా మనము ఉపాది కల్పించాలని మన ముఖ్యమంత్రి గారి ప్రధానమైన ఉద్దేశమని నేను మనవి చేస్తున్నాను.

శ్రీ ఎస్ . ఇంద్రసేన్‌రెడ్డి: అధ్యక్షా, మంత్రిగారిని అడిగేది ఏమిటంటే Our Chief Minister is giving number of good programmes. But in this programme, speedy implementation is not there. Why? We would like to know as to when it will be completed. You have not laid any time limit. I want an answer for that.

శ్రీ కోనేరు రంగారావు : అధ్యక్షా, ఈ పథకం స్పీడుగానే జరుగుతుంది. ఎవ్వరైతే ఈ కార్యక్రమాన్ని మంచి స్పీడుగా నిర్వర్తించడానికి ముందుకు వస్తారో వారికి ఆర్థిక సహాయం చేస్తున్నాం. నేను చెప్పిన రెండు సంస్థలు చాలా మంచిగా స్పీడుగా చేశాయి. కాని మహిళా సంఘాల వారికి 900 మందికి ట్రైనింగ్ కోసం ఆర్థిక సహాయం చేస్తే వారిలో కొంత మందికి కూడా ఉద్యోగ కల్పన చేయలేదు. ఆ బాధ్యత వారు తీసుకోవడం లేదని, వారికి ఆర్థిక సహాయం చేయడంలో కొంచెం ఆలోచన చేయవలసి వచ్చింది. అందుచేత ఇప్పటివరకు ముఖ్యమంత్రి గారు ప్రవేశపెట్టిన చాలా పథకాలు సత్ఫలితాలు ఇస్తున్నాయి. దీనికి కూడా సత్ఫలితాలు ఎవ్వరైతే ఇవ్వగలరో వారికి మాత్రమే ప్రోత్సాహకరంగా ఆర్థిక సహాయం ఇవ్వడం జరుగుతుందని గౌరవ సభ్యులకు తమ ద్వారా తెలియచేస్తున్నాను.

## సభా సమక్షములో ఉంచిన పత్రములు

MR.CHAIRMAN: Question Hour is over. All Papers are deemed to have been laid on the Table.

1. A copy of the Annual Report and Accounts of the Andhra Pradesh State Minorities Finance Corporation Limited for the year ended 31st March 2002, in compliance with Section 619-A of the Companies Act, 1956 along with reasons for delay.
2. A copy of the 23rd Annual Report and Accounts of the Andhra Pradesh State Housing Corporation Limited for the year 2001-2002, in compliance with Section 619-A(3) of the Companies Act, 1956.

MR.CHAIRMAN:Now, Tea break for 15 minutes.

(Then the House adjourned for tea break at 11.49 a.m.)

**(The House re-assembled at 12.13 p.m. with the Hon'ble Chairman in the Chair)**

MR.CHAIRMAN: Now, short discussion.

(INTERRUPTIONS)

You meet me in my chambers.

SRI CHENNADI SUDHAKAR RAO: Chairman Sir, Special Mention.

MR.CHAIRMAN: Yes, Special Mention on Gulf Victims.

## ప్రత్యేక ప్రస్తావన

శ్రీ చెన్నాడి సుధాకర్ రావు (కరీంనగర్): అధ్యక్షా, 1980 నుండి గల్ఫ్ దేశాలకు మన భారత దేశం నుండి దాదాపు 14 లక్షల మంది పోయినారు. దాంట్లో 9 లక్షల మంది మన రాష్ట్రం నుండే పోయినారు. అంటే గల్ఫ్‌లో వుండే జనాభాలో 25 శాతం మంది ప్రజలే ఉన్నారు. అక్కడ నైపుణ్యంలేని వారు చాలామంది ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గత జులై నుంచి ఇప్పటివరకు ఎన్నోసార్లు ప్రభుత్వం హామీలు ఇచ్చినా ప్రభుత్వంయొక్క వైఫల్యంతో చాలా మంది చచ్చిపోతున్నారు. అందులో ఉత్తర తెలంగాణా నుంచి దాదాపు 2 లక్షల మంది ఉన్నారు. పర్మినెంటు వీసాలు లేని వాళ్లు దాదాపు 35 వేల మంది ఉన్నారు. వారు గత సెప్టెంబరు ఆఖరు తేదీ వరకు గడువు ఇచ్చిన తరువాత మా నాయకుడు దేవేందర్‌గౌడ్, వాయిలాల్‌రవి, ప్రణబ్‌ముఖర్జీ దగ్గరకు వెళితే నవంబరు ఆఖరు వరకు టైమ్ ఇచ్చారు. అప్పటికే అక్కడ ఉన్న గల్ఫ్ బాధితుల కోసం షబ్బీర్ ఆలీ నాయకత్వాన అక్టోబరు 29,తేదీన వెళ్లారు 300 మంది విమాన టికెట్లు ఇచ్చి మిగతా వాళ్లు ఎవరు

దొరకడంలేదు వాళ్లు వస్తే ఇస్తామన్నారు, అక్కడ ఉన్న వాళ్లు టికెట్స్ లేక అనారోగ్యంతో జైలుపాలైన వాళ్లు చాలామంది ఉన్నారు. వాళ్లు వచ్చే దానికి ప్రభుత్వం ఏమి చర్యలు తీసుకోవడం లేదు. వాళ్లు వచ్చిన తరువాత ఇందిరమ్మ పథకం ద్వారా ఉపాధి కల్పిస్తామని ముఖ్యమంత్రిగారు స్వయంగా చెప్పారు. గల్ఫ్ నుంచి వచ్చిన వారు ఇప్పటికే చాలా ఇబ్బందులు పడుతున్నారు. రీసెంటుగా కరీంనగర్ జిల్లాలో 10 మంది నిజామాబాదు జిల్లాలో 6గురు చనిపోయారు. వారికి సహాయం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాను. వాళ్లకి మనోధైర్యం ఇవ్వాలని మాయొక్క ముఖ్య ఉద్దేశ్యం . ఈ సమస్య కరీంనగర్, నిజామాబాదు, వరంగల్ జిల్లాలో చాలా తీవ్రంగా ఉన్నది. వారికి ప్రత్యేక శాఖ పెట్టాలని మా డిమాండ్, ఎందుకంటే తమిళనాడు, కేరళ రాష్ట్రాలలో ప్రత్యేక శాఖ వున్నది. మన ప్రభుత్వం వాళ్లను తీసుకునే వచ్చే దానికి తప్పకుండా స్పందించాలని కోరుతున్నాను.

## లఘుచర్చ
## స్థానిక సంస్థల పనితీరు గురించి

MR.CHAIRMAN: Yes, now Short Discussion on 'Functioning of Local Bodies'.

శ్రీ యలమంచిలి వెంకట బాబు రాజేంద్ర ప్రసాద్: అధ్యక్షా, మన రాష్ట్రంలో ఉన్న పంచాయితీరాజ్ వ్యవస్థ మీద ఈ రోజు మనం మాట్లాడుకుంటున్నాము. మన దేశంలో ఉన్న అత్యంత పురాతనమైన పంచాయితిరాజ్ వ్యవస్థలో రాజస్థాన్ ఉన్నది. మన ఆంధ్రప్రదేశ్‌లో అధికార వికేంద్రీకరణ క్రింద నుంచి ప్రారంభం అయితేనే స్థానికసంస్థలు పరిడిల్లుతున్నాయి. అలాగే పంచాయితీరాజ్ సంస్థలు పటిష్టం అయితేనే నిజమైన గ్రామ స్వరాజ్యం సిద్దిస్తుందని మహాత్మా గాంధీ గారు చెప్పడం జరిగింది. మన రాష్ట్రంలో మొత్తం 21,807 గ్రామ పంచాయితీలు, 1096 మండల పరిషత్తులు, 22 జిల్లా పరిషత్తులు ఉన్నాయి. మొత్తం రెండు లక్షల 30 వేల మంది వార్డు మెంబర్సు, 21,807 సర్పంచులు, 16,133 మంది ఎంపిటిసిలు, 1096 మంది ఎంపిపిలు, 1096 మంది జడ్‌పిటిసిలు, 22 మంది జిల్లా పరిషత్తు ఛైర్‌పర్సన్స్ ప్రాతినిధ్యం వహిస్తున్నారు. మన రాష్ట్రంలో ఉన్న 78 శాతం భూభాగానికి 72 శాతం ప్రజానీకానికి ప్రాతినిధ్యం వహించడం జరుగుతోంది. ముఖ్యంగా పంచాయితీరాజ్ సంస్థలకు 73,74 రాజ్యాంగ సవరణలో పెట్టుకున్నటువంటి ఆర్టికల్ 243, 11 షెడ్యూలులో 29 అంశాలు అంటే త్రాగునీరు దగ్గర నుంచి వైద్యం, విద్యా, ఆరోగ్యం, ఇవి బదలాయించమని అనేక సంవత్సరాలుగా అనేకమంది పెద్దలు చెబుతున్నారు. స్థానికసంస్థల ప్రజాప్రతినిధులు ఉద్యమాలు చేయడం జరుగుతోంది. మాటలు కోటలు దాటుతున్నా కాళ్లు గుమ్మం దాటనటువంటి పరిస్థితి వున్నది. 2003, అక్టోబరు 19వ తేదీన మన ముఖ్యమంత్రిగారు ప్రతిపక్షనాయుకుడుగా వుండగా కోటి సంతకాలు లోక్‌సత్తా ఆధ్వర్యంలో సేకరించి మేము అందరం వెళ్లి ఇచ్చినప్పుడు వారు ఆరోజు చెప్పడం జరిగింది. నేను అధికారంలోకి వస్తే తొలి ఫైలు, తొలి సంతకం చేసి రాజ్యంగం 73 చట్టం ప్రకారం నిధులు, విధులు, అధికారాలు ఇస్తామని అన్నారు. అదే రకంగా2004 సంతవత్సరం కాంగ్రెస్ పార్టీ జనరల్ ఎన్నికలకు పోయినప్పుడు వాళ్ల మ్యానిఫెస్టోలో స్పష్టంగా 73 రాజ్యాంగం చట్టం ప్రకారం పంచాయితిరాజ్ సంస్థలకు నిధులు, విధులు, అధికారాలు ఇస్తామని చెప్పడం జరిగింది. గత సంవత్సరం 2006 ఏప్రియల్‌లో కేంద్ర పంచాయితీరాజ్‌శాఖ మంత్రి మణిశంకర్ అయ్యర్ మన రాష్ట్రానికి వచ్చినప్పుడు 31.3.07 లోపు 10 అధికారాలకు సంబంధించి వెంటనే బదిలీ చేస్తామని చెప్పి మన ముఖ్యమంత్రిగారితో ఎంఒయు కుదుర్చుకొని సంతకం కూడా పెట్టడం జరిగింది.

మ.12.20

కాని ఆ యొక్క గడువు హామీ లన్నీ దాటిపోయి ఇప్పటికి మూడున్నర సంవత్సరాలు గడిచి, నప్పటికి సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ ఇప్పటికీ ముఖ్యమంత్రి గారు ఇచ్చిన తొలి సంతకం హామీ అమలు కాక ఒక్కటంటే ఒక్క అధికారం కూడా బదిలీ చేయని దారుణమైన పరిస్థితి కనిపిస్తోంది మనకు. ముఖ్యమంత్రి గారు, కేంద్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి గారు, రాష్ట్ర పంచాయతీరాజ్ మంత్రి జె.సి. దివాకర రెడ్డి గారు మాకు ఎప్పుడు అధికారాలు ఇస్తారు అంటే వాయిదాల మీద వాయిదాలు వేస్తూ రావడం జరుగుతోంది. ఇటీవలనే లేటెస్టుగా పంచాయతీరాజ్ శాఖ మంత్రి గారు 16వ వాయిదా వేశారు. అంటే రేపు. నవంబరు 14 లోపు ఆ 10 శాఖలకు సంబంధించిన అధికారాలను ఇస్తామని చెప్పడం జరిగింది. కాని ఇప్పటి వరకూ వాటిపైన ఏమీ చెప్పని దారుణమైన పరిస్థితి ఉంది. అదేమిటని అడిగితే ఆల్‌రెడీ వైద్య ఆరోగ్య శాఖకు సంబంధించినవి, అలాగే ఆ 4 శాఖలకు సంబంధించిన అధికారాలను, 4 జీవోలను ఇచ్చేశామని చెప్పడం జరుగుతోంది. ఈ జీవోలు మొత్తం మీకు పంపిస్తాను అధ్యక్షా. అన్నీ రెవ్యూ చేయడం, పరిశీలించడం మామూలు సాధారణంగా ఇప్పటికే సర్పంచులకు, ఎంపిటిసిలకు, జడ్‌పిటిసిలకు అధికారాలు ఉన్న పాతవాటినే మళ్లీ కొత్తగా జీవోలో ఇస్తూ పాత సారానే కొత్త సీసాలో పోసి, జీవో లిచ్చారే తప్ప, ఎందుకూ నాలుక గీసుకోడానికి కూడా పనికి రాని దారుణమైన పరిస్థితి అధ్యక్షా. ఎంత దారుణమైన పరిస్థితి అంటే, చివరికెలా తయారయ్యిందంటే, పంచాయతీరాజ్ శాఖా మంత్రి గారంటే వాయిదాల మంత్రి గా మా వద్ద ముద్దుగా పిలుచుకుంటున్నారు అధ్యక్షా. ఇటువంటి పరిస్థితులలో ముఖ్యమంత్రి గారు, కేంద్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి గారు, మన పంచాయతీరాజ్ శాఖా మంత్రి గారు ఇచ్చిన హామీల ప్రకారం కొత్తగా మరిన్ని అధికారాలను ఇవ్వకపోగా ఆల్‌రెడీ మేము పోరాడి సాధించుకున్న మా పాత అధికారాలను, ఇతర విధుల్ని వెనక్కు లాక్కునే దారుణమైన పరిస్థితి ఈ రోజు రాష్ట్ర పంచాయతీరాజ్ చరిత్రలో కనిపిస్తోంది.

గ్రామ పంచాయతీలకు 2002 జనవరి 1న ఆనాటి తెలుగుదేశం ప్రభుత్వం గ్రామ సచివాలయాలను ప్రకటించి, అందులో 64 అధికారాలను రెవెన్యూ, పోలీసింగ్ వంటి అధికారాలను గ్రామ సచివాలయ కార్యదర్శులను నియమించి, పంచాయతీలకు అప్పగిస్తే, మన కాంగ్రెసు ప్రభుత్వం, మన మంత్రి గారు వచ్చేక అందులో 54 అధికారాలను తీసి వేసి, వాటిని తీసుకువెళ్లి మరల రెవెన్యూకు దఖలు చేయడం జరిగింది. ఆనాటి బ్రిటిష్ సామ్రాజ్యవాద సాంఘిక పరిపాలనకు నిదర్శనంగా, జాత్యహంకారానికి ప్రతీకలుగా నిలిచిపోయిన కరణాలు, మున్సబులు, తాసిల్దారులను తిరిగి తీసుకువచ్చి, విఆర్‌వోల రూపంలో ఈ రోజు అమాయక గ్రామీణ ప్రజల మీద బలవంతంగా రుద్దడం జరుగుతోంది. గ్రామ పంచాయతీలకు ఇచ్చిన 54 అధికారాలను తీసుకువచ్చి విఆర్‌ఓలకు అప్పగించారు. ఆ రకంగా మార్పు చేయమని ఎవరడిగేరు? గ్రామీణ ప్రజలెవరైనా అడిగేరా? గ్రామ పంచాయతీలకు మరిన్ని నిధులు, విధులు ఇస్తామని చెప్పి, ఉన్న వాటిలో 54 అధికారాలను తీసివేయడం అన్యాయం కాదా అని సూటిగా ఈ రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించడం జరుగుతోంది. గ్రామ సచివాలయాల గురించి ఇందాక సభలో ఒక ప్రశ్న వస్తే, మా మంత్రి గారు ఏమీ తెలియనట్టు అమాయకంగా మా మీద బురద జల్లేసి, గ్రామ సచివాలయాల గురించి తప్పించుకోవడం జరిగింది అధ్యక్షా.

మన రాష్ట్రంలో రాష్ట్ర ప్రభుత్వం ఎలా వుందో, దానికి ఆంధ్రప్రదేశ్ సచివాలయం ఎలా ఉందో అలాగే గ్రామ పంచాయతీలకు గ్రామ సచివాలయాలున్నాయి. అంటే 73వ రాజ్యాంగ సవరణ యొక్క స్ఫూర్తితో కేంద్రంలో కేంద్ర ప్రభుత్వం, రాష్ట్రంలో రాష్ట్ర ప్రభుత్వం, గ్రామాలలో గ్రామ ప్రభుత్వం ఉండాలని, కేంద్రంలో నార్త్ బ్లాక్, సౌత్ బ్లాక్‌లో కేంద్ర సచివాలయం ఎలా ఉందో, రాష్ట్రంలో రాష్ట్ర సచివాలయం ఎలా వుందో, అలాగే

గ్రామాలలో గ్రామ సచివాలయం ఉండాలి. అలాగే మండల పరిషత్తులు మండల సచివాలయం, జిల్లా పరిషత్తులో జిల్లా సచివాలయంగా మార్చాలని, కేంద్రంలో ప్రధాన మంత్రి గారు అన్ని శాఖలూ పెట్టుకుని ఎలా పని చేస్తున్నారో, రాష్ట్ర సచివాలయంలో ముఖ్యమంత్రి గారు అన్ని శాఖలూ పెట్టుకుని ఎలా పని చేస్తున్నారో .. ..

శ్రీ జె.సి. దివాకర రెడ్డి : సచివాలయం అంటే అర్థం చేసుకుని మాకు చెప్పండి. What is the meaning of Secretsriat? సచివాలయం అంటే ఏమిటి? నేను సంస్కృతం చదువుకోలేదు. తెలుగు మాత్రమే చదివాను. తెలుగులో సచివాలయం అనేది ఎక్కడా ఉందని నేను అనుకోవడం లే దు. దయచేసి ఉంటే దాని అర్థం చెప్పు.

శ్రీ బి. మోహన్ రెడ్డి : మంత్రులు ఉండే దానిని సచివాలయం అంటారు.

శ్రీ వై.వి.బి. రాజేంద్ర ప్రసాద్ : అధ్యక్షా, గ్రామ స్థాయిలో అన్ని శాఖల అధికారులు ఉండాలని దానిని గ్రామ సచివాలయం అని పేరు పెట్టడం జరిగింది అధ్యక్షా.

శ్రీ జె.సి. దివాకర రెడ్డి : ఎవరు పెట్టారు? Where is the G.O? Show me. సచివాలయం అనే మాట ప్రభుత్వం పెట్టలేదు అని ఉదయం ఆన్సర్ ఇచ్చాను. నువ్వు ఉందని అంటున్నావు. ఉంటే చూపించు. నేను కూడా ఒప్పుకుంటాను. సరైన సమాధానం ఇవ్వనందుకు క్షమాపణ కూడా కోరుకుంటాను.

( అన్ని వైపుల నుంచి గౌ. సభ్యులు ఒక్కసారిగా మాట్లాడటానికి ప్రయత్నించారు. )

శ్రీ జె.సి. దివాకర రెడ్డి : సభ్యులు చెప్పిన దానిని నేను అర్థం చేసుకుని సమాధానం చెప్పాల్సిన బాధ్యత నా మీద ఉంది. సచివాలయం అంటే నాకు అర్థం కావడం లేదు.

( అంతరాయం)

శ్రీ కె. రోశయ్య : అధ్యక్షా, మనం మామూలుగా బిఏసిలో రోజుకి ఒక సబ్జెక్టు మీద డిస్కస్ చేద్దామనుకున్నాం. అలాగే రిప్లయ్ తీసుకుందామనుకున్నాం. అది కావడం లేదు. నా రిక్వెస్టు, రాజేంద్ర ప్రసాద్ గారు మాట్లాడాలి. వారికి టైము ఇవ్వండి. మిగతా వాళ్లకు కూడా పూర్తి చేయడానికి ఒక్కొక్కరికి ఇంత టైము అని ఫిక్సు చేసి ఇవ్వండి. ఇద్దరు మంత్రులు చెప్పాల్సి ఉంటుంది. వారు లోపల రెడీగా ఉన్నారు. కనీసం ఒక్క ఇష్యూ మీద నైనా డిస్కషను పూర్తి చేసుకుని, రిప్లయ్ చేసి, ఇక్కడ ఆదర్శవంతంగా ఇక్కడ కార్యక్రమాలు జరుగుతున్నాయనే మాట తెచ్చుకునేలా ప్రయత్నిద్దాం.

శ్రీ దాడి వీరభద్ర రావు : అధ్యక్షా, సభ్యులను వారు చెప్పాల్సింది కంటిన్యూ చేయడానికి పర్మిషన్ ఇవ్వండి. దానిలో సభ్యులు మాట్లాడేక మినిస్టర్సు సమాధానం చెప్పడానికి అవకాశం ఉంటుంది. దయచేసి మధ్యలో డిస్టర్బు చేయకుండా చూడండి.

శ్రీ వై.వి.బి. రాజేంద్ర ప్రసాద్ : అధ్యక్షా, మంత్రి గారు సచివాలయం అంటే అర్థం కాలేదంటున్నారు. గత మూడున్నర సంవత్సరాల నుంచి చెబుతూనే ఉన్నాం. అర్థం అవుతూనే ఉంది. వాళ్ల ప్రభుత్వాన్ని సపోర్టు చేసుకోవాలి కాబట్టి అలా మాట్లాడుతున్నారు. ఓకే అధ్యక్షా. చాలా క్లుప్తంగా చెబుతాను.

మాకున్న 54 అధికారాలను తీసివేయడం వల్ల గ్రామ పంచాయతీలలో గ్రామ పంచాయతీలకు వెళ్లి స్టడీ సర్టిఫికెట్ గాని, నేటివిటీ సర్టిఫికెట్ గాని, డెత్ సర్టిఫికెట్ గాని ఏది కావాలన్నా అన్నీ గ్రామ పంచాయతీలలో గ్రామ సచివాలయం పేరు మీద నుంచి తెచ్చుకునే అవకాశం నిన్నటి వరకూ ఉండేది.

మ.12.30

~~ఈ~~నాడు అది వెనుకకు తీసుకోవడంవల్ల వి.ఆర్.ఓ., సంతకం పెట్టి ఆర్.ఐ.,కి తరువాత ఎం.ఆర్.ఓ.,కి అక్కడి నుండి సూపరింటెండెంట్‌కి అటు తరువాత ఎం.ఆర్.ఓ., దగ్గరకు వెళ్లాలి. అంటే నేటివిటి స్టడీ సర్టిఫికేట్ కోసం ఆరున్నర కోట్ల గ్రామ ప్రజలు రాష్ట్రంలో ఈ విధంగా ఆందోళన, ఇబ్బంది పడుతున్నారు. దీని గురించి ఆలోచించాలి. ఇదే కాదు, అనేక అన్యాయాలుగ్రామ పంచాయితీలకు రాష్ట్ర ప్రభుత్వం చేయడం జరిగింది.అందులో మొన్న జరిగిన శాసనమండలి ఎన్నికల్లో, సర్పంచులకు ఓటు హక్కు లేకుండా చేయడం జరిగింది. 1999లో తెలుగుదేశం ప్రభుత్వ ఆధ్వర్యంలో ఇసుక రేవులను తీసుకువెళ్లి మైనింగ్ నుంచి పంచాయితీరాజ్‌లకు అప్పచెప్పడం జరిగింది. ఈ రోజు రాష్ట్ర ప్రభుత్వం పంచాయితీరాజ్ నుండి వెనుకకు తీసుకువెళ్లి మైనింగ్‌కి ఇచ్చారు. ఇసుక కమిటీలు జిల్లాలో ఏర్పాటు చేశారు. సర్పంచ్, యం.పి.టి.సిని జిల్లా పరిషత్ ఛైర్మన్‌ని సభ్యులుగాపెడితే రాష్ట్ర ప్రభుత్వం వారిని వెనుకకుతీసి పూర్తిగా అధికారులకు అప్పచెప్పడం జరిగింది.

రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులను నమ్ముతోందా, ప్రభుత్వ ఉద్యోగులను నమ్ముతోందాఅని సూటిగా ప్రశ్నించడం జరుగుతోంది. స్టాంప్‌డ్యూటీ గ్రామ పంచాయితీలకు మూడు శాతం ఇస్తే, రెండు శాతం స్టాంప్ డ్యూటీకి దారుణంగా కోత విధించడం జరిగింది. నీటి తీరువ విషయంలో 1999లో తెలుగుదేశం ప్రభుత్వంలో గ్రామపంచాయితీలకు 10 శాతం ఇస్తే, రాష్ట్ర ప్రభుత్వం ఇప్పుడు నిలిపివేసింది. ఎస్‌జిఆర్‌వైని 19 జిల్లాల్లో ఆపడం జరిగింది. మిగతా మూడు జల్లాల్లో ఎస్‌జిఆర్‌వైకి ఇవ్వవలసిన బియ్యాన్ని కూడా నిలిపివేయడం జరిగింది. తెలుగుదేశం ప్రభుత్వం సమయంలో ఎంఆర్‌ఓ., ఆధ్వర్యంలో ఫించను, ఎండిఓ., దగ్గర, అక్కడ నుండి ఆ గ్రామ పంచాయితీ కార్యదర్శులకు సర్పంచుల ఆధ్వర్యంలో పెడితే కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తరువాత ఫించను మొత్తం తీసుకువెళ్లి మహిళా సంఘాలకు అప్పచెప్పడం జరిగింది. ఈ రోజు పేపర్లో చూశాము. ఫించనులను స్మార్ట్‌కార్డ్‌ల ద్వారా ఇవ్వడం జరుగుతుందని అన్నారు.

ఉపాధి హామీ చట్టంలో కేంద్ర ప్రభుత్వం గ్రామ పంచాయితీల ద్వారా ఈ చట్టాన్ని నడపమని అంటే పంచాయితీలకు ఎటువంటి సంబంధం లేకుండా ఎంఎల్‌ఏల ద్వారా , ఫీల్డ్ అసిస్టెంట్‌ని నియమించి అతని ద్వారా కార్యక్రమం నడపడం జరుగుతోంది. అంతేకాకుండా, ఆ ఉపాధి హామీ చట్టంలో ఇచ్చే వేతనాలు తీసుకువెళ్లి నిన్న మొన్నటివరకూ బ్యాంకులలో ఏటియం.,లకు ఇస్తారట. స్మార్ట్‌కార్డ్‌లకు ఇస్తారట. మహిళా సంఘాల ద్వారా ఇస్తారట. రాజ్యాంగబద్ధంగా ఎన్నికైన గ్రామ పంచాయితీలను గ్రామసర్పంచ్‌లను, ఎంపిటిసిలను, మండలపరిషత్తులనూ ఏ పనీ చేయకుండా ఖాళీగా కూర్చోబెట్టి, వీరు వేరేవేరే ఆలోచనలతో రాజ్యాంగానికి అతీతంగా చట్టానికి వ్యతిరేకంగా పని చేయడం జరుగుతుంది. గతంలో డి.ఇ.ఓ.,లు నాల్గైదు

పంచాయితీలకు ఒకరుండేవారు. పంచాయితీల అభివృద్ధి జరగడం లేదని ఆ రోజున మేము పోరాడి తెలుగుదేశం ప్రభుత్వంలో రద్దు చేయిస్తే, మరలా ఈ రోజు కాంగ్రెస్ ప్రభుత్వం మరల వారిని క్లస్టర్ విలేజెస్అని పెట్టి, క్లస్టర్ సెక్రటరీస్‌గా పెట్టి నాలుగైదు పంచాయితీలకు ఒక కార్యదర్శిని పెట్టాలని చూస్తున్నారు. దాని వల్ల ఆ కార్యదర్శి ఏ గ్రామంలో ఉంటారో, ఎక్కడ పని చేస్తారో తెలియక గ్రామాలలో ప్రజలు విఆర్ఓలతో ఇబ్బంది పడి నాలుగైదు గ్రామాలకు ఒకరు ఉండడంవల్ల రెవెన్యూ వ్యవస్థ గబ్బు పట్టింది. గ్రామ పంచాయితీ వ్యవస్థ పూర్తిగా భ్రష్టు పట్టిన విధానంలోకి దిగజారింది. ఇక తరువాత వచ్చేవారు ఇంతకన్నా ఎవరూ ఏమీ చేయలేరన్న స్థాయికి పంచాయితీరాజ్ వ్యవస్థను మొత్తం నిర్వీర్యం చేయడం జరుగుతుంది.

అంతేకాకుండా, ఈ పంచాయితీరాజ్‌ని రాష్ట్రప్రభుత్వం వచ్చిన మూడున్నర సంవత్సరాల్లో మూడు ముక్కలు చేయడం జరుగుతుంది. మూడు ముక్కలాట ఆడుకున్నారు. పంచాయితీరాజ్ నుండి గ్రామీణాభివృద్ధిని వేరు చేసి ఆ శాఖకు ఒక మంత్రినిపెట్టడం జరిగింది. నిన్నకాకమొన్న ఆర్‌డబ్లుఎస్ ప్రాథమిక విభాగాన్ని విడిదీసి ఆ శాఖకూ ఒక మంత్రిని పెట్టడం జరిగింది. ఇలా చూస్తూ ఊరుకుంటే , రేపు పంచాయితీరాజ్‌లో కూడా మురుగునీరుకు ఒక మంత్రి, దోమలకు ఇంకో మంత్రి ఉండే దారుణ పరిస్థితులు మంత్రుల పదవులు సృష్టించడం కోసం పంచాయితీరాజ్‌ను ఆ విధంగా నిర్వీర్యం చీసి చీలికలు చేసి చీల్చి చెండాడె విధంగా జరుగుతుంది.

ఆ విషయంలో మా పంచాయితీరాజ్ మంత్రిగారు బాధపడుతున్నారు. గతంలో పేపర్ స్టేట్‌మెంట్ ఇచ్చారు. గౌరవ వేతనం 30 నెలలది ఆపడం జరిగింది. గతంలో ఏమైనా నామినేషన్ పనులు ఉంటే, గ్రామ పంచాయితీ వర్క్స్ కమిటి ద్వారా చేసేవారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తరువాత ఉత్తర్వు నెం:10ని తీసుకువచ్చి వేరు వేరు ప్రైవేట్ వ్యక్తులకు ఆ నామినేషన్ మీద రు.5 లక్షల నుండి రు.10 లక్షలకు పొడిగించారు. అలా ఇచ్చుకునే అవకాశం కల్పించడం జరిగింది. మంత్రిగారు చెప్పారు. మేము ఇచ్చే నిధులన్నీ డైవర్షన్ చేస్తున్నారేమోఅని అంటే, డైవర్షన్ చేస్తున్నామని అంటూ, ఆ నిధులు గ్రామపంచాయితీల నుండి ఖర్చు పెట్టిస్తున్నాము, దానికి అధ్యక్షులు సర్పంచేకదాఅంటున్నారు. మొదట గ్రామ పంచాయితీల ద్వారా ఖర్చు పెట్టిస్తున్నామనేది సూత్రం. కాబట్టి వారు చెప్పింది మేము ఒప్పుకోవాలంటే, రేపు కేంద్ర ప్రభుత్వం, కూడా, ప్రధానమంత్రిగారు కూడా ఇచ్చే నిధులను రాష్ట్రంలోనే ఖర్చు పెడుతున్నామని , వేరే ఏజెన్సీ లేకపోతే గవర్నర్ ద్వారానో, మరొకరి ద్వారానో ఖర్చు పెట్టిస్తే, ఈ రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి, పంచాయితీరాజ్‌శాఖామాత్యులు ఎలా ఫీల్ అవుతారని అడుగుతున్నాను. ఆ విషయంలో పునఃపరిశీలించవలసిందిగా కోరుతున్నాను. అదే విధంగా, ఇందిరమ్మ కమిటీలలో సర్పంచ్ ఛైర్మన్ అన్నారు. నిజమే, సర్పంచ్ ఛైర్మనే.కానీ, ఆ కమిటీలలో నియమించే వ్యక్తులను అధికార పార్టీకి అనుకూలంగా ఉండే వ్యక్తులను నియమించుకోవడం జరుగుతోంది. వారు ఏది తీర్మానం చేస్తారో సర్పంచ్‌కి వ్యతిరేకంగా ఉండే వ్యక్తులను పెట్టడం వల్ల వారు ఇష్టం వచ్చినట్లు నడవడం జరుగుతుంది. విద్యా కమిటీలలో, సర్పంచులు అధ్యక్షులుగా ఉన్నా, అందులో అధికార పార్టీకి అనుకూలంగా ఉండే ఎంఎల్ఏ అనుచరులను పెట్టి వారి ద్వారా రాజ్యాంగాన్ని నడుపుతున్నారు. విద్యా వ్యవస్థకు ఈ రోజు వచ్చిన రు.1,400 కోట్లను, ఇటీవల జరిగిన కుంభకోణాల నిధులకు సంబంధించింది వస్తే, వాటిని వారి యొక్క కాంగ్రెస్ కార్యకర్తల ద్వారా నడిపించుకోవడం జరుగుతోంది.

నిన్నమొన్నటి వరకూ మూడు సంవత్సరాల వరకూ మా పంచాయితీరాజ్‌ని ఎంఎల్ఏ.,రాజ్‌గానే చేయడం జరిగింది. ఈ మూడు సంవత్సరాల తరువాత పంచాయితీరాజ్‌ని ఎంఎల్ఏరాజ్ నుండి కాంగ్రెస్‌రాజ్‌గా రాష్ట్ర ప్రభుత్వం చేయడం జరిగింది. అటువంటి దారుణ పరిస్థితులను గ్రామ సేవకులను తెలుగుదేశం ప్రభుత్వం తీసుకువచ్చి గ్రామపంచాయితీల, సర్పంచుల ఆధీనంలో పెడితే మళ్లీ వెనుకకు తీసుకొని రెవెన్యూకి అప్పచెప్పడం జరిగింది. స్టేట్ ఫైనాన్స్ కమీషన్‌లో సర్పంచ్‌కి ఒక మున్సిపల్ ఛైర్మన్‌కి సభ్యత్వాన్ని తెలుగుదేశం ప్రభుత్వం ఇస్తే, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తరువాత తీసివేయడం జరిగింది. ఈ విధంగా, కాంగ్రెస్ ప్రభుత్వంలో పంచాయితీరాజ్‌కి అన్ని తీసివేతలేకానీ, కూడికలు ఎక్కడైనా ఉన్నాయా? ఎక్కడయినా ఒక్కటయినా చేశామని చెప్పుకోవడానికి ఉందాని తమ ద్వారా రాష్ట్ర ప్రభుత్వాన్ని తమ ద్వారా కోరుతున్నాను. ఈ రోజు గ్రామపంచాయితీలకు, మండల పరిషత్తులకు, జిల్లా పరిషత్తులకు ఆర్‌డబ్లుఎస్., ఏఆర్‌డబ్లుఎస్., ఎంఎఫ్‌సి., ఎస్ఎఫ్‌సి, పిఎఫ్‌సి, ఇలా అనేక సంఘాలకు సంబంధించి నిధులు షుమారు రు.1200 కోట్లు డైవర్ట్ చేసి ఇందిరమ్మ పథకానికి మళ్లించడం జరిగింది. అదేమంటే, వాటిని తీసుకువెళ్లి గ్రామాలకు ఖర్చుపెట్టడానికి మీకు ఏమయిందని అడగడం జరుగుతుంది. మా గ్రామంలో ఖర్చు పెట్టాలంటే, మా సర్పంచులు, మా ఎంపిటిసిల ద్వారా జరిగితే మాకు సంతోషమే.

మా నిధులను తీసుకువెళ్లి అంటే సొమ్ము ఒకరిది, సోకు ఒకరిది, అత్త సొమ్ము అల్లుడు దానం అన్నట్లుగా, వారి ముఖ్యమంత్రి, ఇందిరమ్మ ఫోటో పెట్టుకొని వారు చేస్తూ ఉంటే, వారికి పేరు వస్తుంది కానీ, మా సర్పంచులు ఏమి చేయాలని అడుగుతున్నాను. రోడ్లు, డ్రైనేజ్, త్రాగునీరు ఏది అవసరమయినా సర్పంచులు చేయాలి, ఎవరి పని వారు చేయాలితప్ప ముఖ్యమంత్రి, ఎంఎల్ఏలు, మంత్రులు వచ్చి గ్రామాలలో రోడ్లు వేస్తామంటే సర్పంచుల వ్యవస్థపట్ల ఏమయిని ఉందాలని అడుగుతున్నాను. అందుకే, ఈ....

( అంతరాయం )

గ్రామాలలో ఈ సర్పంచ్ వ్యవస్థ గురించి సూటిగా ప్రశ్నిస్తున్నాను.

( అంతరాయం )

మ.12.40

మిస్టర్ ఛైర్మన్: ప్రజాస్వామ్యంలో ఉన్న ఫెసిలిటి , మెకానిజమ్ అది.

శ్రీ వై. వెంకట బాబు రాజేంద్ర ప్రసాదు: రాష్ట్ర ప్రభుత్వం 15 డిమాండ్సు పెడితే ఇప్పటి వరకు రెండు డిమాండ్సు అమలు చేయడం జరిగింది. మిగిలిన వాటి గురించి మంత్రిగారిని ఎన్నిసార్లు అడిగినా గౌరవ వేతనం ఇచ్చాము కదా సరిపోదా? ఎమ్‌పిటిసిలు చేసేది గౌరవ వేతనం కోసమా? గ్రామాలలో సేవ చేసే భాగ్యాన్ని , అవకాశాన్ని కల్పించాలని అంటున్నాము. కాబట్టి డిమాండ్సును వెంటనే అమలు చేయాలని అడుగుతున్నాము. విజయవాడలో మంత్రిగారు, పిసిసి ప్రెసిడెంటుగారు స్టేట్‌మెంట్ ఇస్తే , వాళ్లు అంతా భిక్షాటన చేసింది రాజకీయ లబ్ధిం కోసం ఈ నిధులు వరదలై పారిస్తున్నాము పంచాయితీరాజ్‌కి అని స్టేట్‌మెంట్ ఇచ్చారు. 19.1.2007న గాంధీభవన్‌లో కాంగ్రెసు ఎమ్‌పిటిసిలు మీటింగు పెడితే , వారెందుకు ఎదురు తిరిగారు? 29.9.2007న నందిగామలో కాంగ్రెసు సర్పంచ్‌లు మీటింగు పెడితే ఎందుకు తిరిగారు?

18.10.2007న విజయవాడలో జెడ్‌పిటిసిలు మీటింగు పెడితే ఎందుకు రియాక్ట్ అయ్యారో మంత్రిగారిని అడిగి తెలుసుకుందాము. విజయవాడలో .............

(అంతరాయం )

చాలా సంతోషం . ఈ రకంగా ఎవరు అధికారంలోకి వచ్చినా పంచాయితీరాజ్‌లో ఏమి మిగల్చకుండా చేయడం జరిగింది. గత సంవత్సరం ఏప్రిల్ 21న మణిశంకర్ అయ్యర్‌గారు మన రాష్ట్రానికి వచ్చినప్పుడు ముఖ్యమంత్రిగారిని మహాత్మ వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి అని సంబోధించడం జరిగింది. మహాత్మాగాంధీ గారి టైప్‌లో ఈయన నిధులు, విధులు , అధికారాలు ఇస్తారని చెప్పడం జరిగింది. ముఖ్యమంత్రిగారు, అయ్యర్‌గారు చేసిన ఒప్పందాన్ని 1848లో కార్ల్ మార్క్స్ కమ్యూనిస్టు ప్రణాళికతో పోల్చడం జరిగింది. కామ్రేడ్ అయ్యర్‌గారు, మహాత్మ వై.ఎస్. రాజశేఖర్ రెడ్డిగారు చేసిన ఒప్పందం ఎక్కడికి వెళ్లింది? 73వ రాజ్యాంగ సవరణ చేసిన రాజీవ్ గాంధీగారు ఎక్కడో పై లోకంలో ఉండి నా వారసులు అని చెప్పుకుంటున్న వాళ్లు , రాజ్యాంగానికి తూట్లు పొడుస్తున్నారని అక్కడ అనుకుంటున్నారు.

(కాంగ్రెసు సభ్యుల నుండి అంతరాయం )

మిస్టర్ ఛైర్మన్: ఇంతసేపు చెపుతుంటే మరల మొదటికి వస్తే ఎలా?

శ్రీ వై. వెంకట బాబు రాజేంద్ర ప్రసాదు: ఏమి చేశారో చెప్పనివ్వండి. శాసన మండలి సాక్షిగా ఒట్టు వేసి చెబుతున్నాను. పంచాయితీ రాజ్ పనులు జరిగాయంటే తెలుగుదేశం ప్రభుత్వంలో చంద్రబాబు గారి ఆధ్వర్యంలోనే పంచాయితీ రాజ్ పనులు జరిగాయని తెలియచేస్తున్నాను.

(కాంగ్రెసు సభ్యుల నుండి అంతరాయం )

మిస్టర్ ఛైర్మన్: మీకు ఇంత సేపు చెప్పినా మరల మొదటికి వస్తే ఎలా?

శ్రీ కె. రోశయ్య: రాజేంద్ర ప్రసాదుగారు పఛాయితీరాజ్ వ్యవస్థలో చాలా గణతికెక్కిన వారు. (ఈదశలో ఛైర్మన్‌గారు ఈవిధంగానా అనిఅంటే సభలో అందరూ నవ్వారు.) వారు మాట్లాడితే వినాలనే ఉద్దేశ్యముతో అసెంబ్లీకి వెళ్లకుండా కూర్చున్నాను. కాని కొన్ని విషయాలు చెప్పారు. వాటి గురించి సం బందిత మంత్రి చెబుతారు. ఈ సభలో సమస్య మీద పరిమితంగా మాట్లాడితే సభ సవ్యంగా జరుగుతుంది. ఎవరో ముఖ్యమంత్రిగారిని కాటన్ అని , మహాత్ముడని అంటే మీకంత కష్టం అక్కరలేదు. మీరు కూడా కంక్లూజన్‌లో చంద్రబాబు గురించి చెప్పారు. మీకు నచ్చిన వారిని మీరు ఆరాధిస్తారు. వారికి నచ్చిన వారిని వారు ఆరాధిస్తారు. ప్రపంచమంతా శ్రీరాముడిని దేముడని అంటుంటే, ఎవరో కొందరు శ్రీరాముడు దేవుడు కాదని అనేవారు ఉన్నారు.

శ్రీ పి. యాదగిరి: కేంద్రంలో మీ వాళ్లు రాముడు లేడని అన్నారు.

శ్రీ కె. రోశయ్య: ఉన్నారు కాబట్టే నేను చెబుతున్నాను. యాదగిరికి సొంతం తెలిస్తే , ఆ విషయం మీద చర్చించవచ్చు. దయచేసి అర్థం చేసుకోండి. సభను సవ్యంగా నడిపించడానికి మనందరం ప్రయత్నం చేయాలి. ఎవరికి నచ్చిన దేవుడిని వారు ఆరాధిస్తారు. సభలో సంబంధం లేని విషయాలు చర్చకు రావడం

వల్ల టైమ్ అంతా వేస్ట్ అవుతుంది. Let us establish certain norms. మనకు మనం సెల్ఫ్ డిసెప్లెయిన్డ్‌గా ఉండాలి. సమస్యల గురించి చర్చించండి. తిరిగి మాట్లాడే వారు మాట్లాడుతారు. అది తప్ప ఇతర విషయాల జోలికి వెళ్లవద్దని అందరికి విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ ఎమ్.భట్టి విక్రమార్క(ఖమ్మం): అధ్యక్షా, పంచాయితీ రాజ్ వ్యవస్థ, పంచాయితీలు అనేవి భారత దేశ చరిత్రలో అతి పురాతనమైన విషయాలని మనందరం అంగీకరించాలి. ఈ వ్యవస్థను ఈ దేశంలో రెండు వ్యవస్థలు నిర్వీర్యం చేశాయి. వలస పాలకులుగా చేసిన బ్రిటిషు వారు ఒకరు అయితే ఇంకొకరు తొమ్మిది సంవత్సరాలు పరిపాలన చేసిన తెలుగుదేశం పార్టీ వారు. గతంలో భారత దేశంలో ప్రతి గ్రామం కూడా it is autonomousగా ఉండే వాస్తవాన్ని ఆనాటి బ్రిటిష్ గవర్నర్‌గా ఉన్న ఛార్లెస్‌గారు చెప్పడం జరిగింది. ఆ తరువాత దాదాపు 200 సంవత్సరాలు పరిపాలన చేసి ఈ వ్యవస్థను పూర్తిగా నిర్వీర్యం చేస్తే ఆ వ్యవస్థను కాపాడడం కోసం దేశ స్వాతంత్ర్యం కోసం స్థాపించిన కాంగ్రెసు పార్టీ దేశ స్వాతంత్ర్యంతోపాటు గ్రామ స్వరాజ్యం కూడా కావాలని జాతికి పిలుపును ఇచ్చిన వాస్తవం మనందరికీ తెలిసిందే. అలాగే దీనిని పూర్తిగా చిత్తశుద్ధి సంకల్ప బలంతో అమలు పరచాలని 1908లో లాహోరులో ఎఐసిసి 24వ సెషన్‌లో పండిట్ మదన్ మోహన్ మాలవ్యగారు పంచాయితీలకు ఎన్నికలు జరపాలని, అధికారాలు ఇవ్వాలనే తీర్మానాన్ని వారు ప్రవేశపెట్టడం జరిగింది. అదేవిధంగా ఈ దేశంలో పంచాయితీరాజ్ వ్యవస్థను బలోపేతం చేయడానికి చిత్తశుద్ధితో ఉన్నామని చెప్పడానికి ఇది ఒక చక్కటి నిదర్శనమని తెలియచేస్తున్నాను.

మ. 12.50

జవహర్‌లాల్ నెహ్రూ 1952లో ఈ వ్యవస్థను బలోపేతం చెయ్యడం కోసం లక్ష మంది జనాభాని కలిపి ఒక బ్లాక్‌గా డెవలప్‌మెండ్ కోసం ఏర్పాటు చెయ్యడం జరిగింది. ఆ తరువాత దీనిని ఇంకా బాగా అభివృద్ధి చెయ్యాలనే ఉద్దేశ్యంతో 1952లో బల్వంత్‌రావు మెహతా గారిని నియమించి, వారి రిపోర్ట్‌ని తీసుకొని మూడంచెల విధానాన్ని ఏర్పాటు చెయ్యడం జరిగింది. ఈదేశంలో పంచాయతీ రాజ్ వ్యవస్థను బాగా బలోపోతం చెయ్యాలనే ఆలోచనతో కాంగ్రెస్ పార్టీ పనిచేసిందని తెలుపుతున్నాను. తరువాత వచ్చిన పరిణామ క్రమంలో దేశ వ్యాప్తంగావున్న ఈ పంచాయతీ వ్యవస్థను ఇంకా బాగా బలోపేతం చెయ్యాలనే ఉద్దేశ్యంతో నాటి ప్రధాని భారతరత్న రాజీవ్ గాంధి గారు 73,74 అమెండ్‌మెంట్లను 1993-94లో తీసుకురావడం జరిగింది. ఇది దేశంలో జరిగిన పరిణామ క్రమం అయితే రాష్ట్రానికి వచ్చేసరికి 1994లో ఏ.పి పంచాయతీ రాజ్ యాక్ట్‌ను తీసుకొచ్చి తద్వారా రాష్ట్రంలో పంచాయతీ రాజ్ వ్యవస్థను బలోపేతం చేసి పంచాయతిరాజ్ సిస్టమ్‌ని గ్రామీణప్రాంతంలో ఉన్న ప్రజానీకానికి కావలసిన స్వయంసమృద్ధితో ఒక ప్రణాళికను తయారు చేసుకునే విధంగా ఒక యాక్‌ను తీసుకురావడం జరిగింది. దురదృష్టం ఏమిటంటే, 1994 యాక్ట్ వచ్చినతరువాత పరిపాలన చేసినటువంటి తెలుగుదేశం ప్రభుత్వం తొమ్మిది సంవత్సరాలలో ఈ యాక్ట్ ద్వారా 11th scheduleలో 29 అధికారాలను బదలాయింపు చెయ్యాలనే ఆలోచన వస్తే ఒక్క అధికారాన్ని కూడా తెలుగుదేశం ప్రభుత్వం బదిలీ చెయ్యకపోతే, అప్పటివరకూ ఉన్న పరిపాలనా సౌలభ్యాన్ని దెబ్బ తీసే విధంగా జన్మభూమి, నోడల్ ఏజెన్సీ అనే విధానాలను ప్రవేశపెట్టి పంచాయతీరాజ్ వ్యవస్థను పూర్తిగా నిర్వీర్యం చేసింది. ఇది ఆనాడు బ్రిటీష్ వాళ్లు దేశం మొత్తం మీద ఏవిధంగా అయితే స్థానిక సంస్థలను నిర్వీర్యం చేశారో ఈ ఆంధ్రరాష్ట్రంలో తెలుగుదేశం ప్రభుత్వం పంచాయతీరాజ్ వ్యవస్థను పూర్తిగా నిర్వీర్యం చేశారు. దానికి ఉదాహరణ నోడల్ వ్యవస్థ, జన్మభూమి. దీనికి మరొక ఉదాహరణ ఏమిటంటే, చంద్రబాబు నాయుడు గారు స్వంతగా మనసులో మాట అని ఒక పుస్తకం రాసారు. అందులో పంచాయతీ వ్యవస్థ ఉపయోగం లేని వ్యవస్థ

అని రాసారు. ఆనాడు జాతీయ కాంగ్రెస్ నాయకులు ఏ విధంగా ఈ దేశంలో పంచాయతీరాజ్ వ్యవస్థను బలోపేతం చెయ్యాలని ఆలోచన చేశారో అదే విధంగా కాంగ్రెస్ పార్టీ రాజశేఖర రెడ్డి గారి ఆధ్వర్యంలో 2004 ఎలక్షన్స్‌కి ముందు ఒక మ్యానిఫెస్టోని తీసుకొచ్చారు. అందులో 134 హామీగా పంచాయతీరాజ్ వ్యవస్థను బలోపేతం చెయ్యాలని ఉంది. ఈ హామీకి అనుగుణంగా, అధికారంలోకి వచ్చినతరువాత కాంగ్రెస్ పార్టీ వెంటనే చర్యలు తీసుకొని పంచాయతీ రాజ్ వ్యవస్థను బలోపేతం చెయ్యడం కోసం కావలసిన కార్యక్రమాలను చేపట్టడంజరిగింది. అందులో భాగంగా 40/2005 యాక్ట్ ప్రకారం నవంబర్,17,2005న డి. పి.సిలను ఏర్పాటు చెయ్యడం జరిగింది. డి.పి.సి అనేది జిల్లాస్థాయిలో విప్లవాత్మక మార్పుగా నేను భావిస్తున్నాను. డి.పి.సి జిల్లా స్థాయిలో జిల్లాపరిషత్ ఛైర్మన్‌గారి అధ్యక్షతన, ఆ జిల్లాకు కావలసిన వనరులు, పనులన్నిటినీ అక్కడే స్థానికంగా చెప్పి, సమావేశంలో చర్చించి, వాటికి కావలసిన విధంగా ప్రణాళికలు తయారుచేసుకొని పనిచేస్తారు. ఈ డి.పి.సి అనేది ఒక హిస్టారికల్ స్టెప్. ఈ డి.పి.సి గతంలో చంద్రబాబు నాయుడి గారి టైంలో 93,94 అమెండ్‌మెంట్‌ల ద్వారా తరువాత వచ్చినటువంటి పంచాయతిరాజ్ యాక్ట్ ద్వారా ఇది ఏర్పాటుచెయ్యవలసి ఉన్నప్పటికీ ఏర్పాటు చెయ్యకుండా తాత్సారం చేసి పక్కన పెట్టారు. ఆనాటి ప్రభుత్వంలో చంద్రబాబు నాయుడు గారు రాజ్యాంగ విరుద్ధంగా పనిచేశారు. ఇది రాజ్యాంగ విరుద్ధమని చెబుతున్నాను.

( శ్రీ వై.బి. రాజేంద్రప్రసాద్ చే అంతరాయం )

అధ్యక్షా, ఆ తరువాత పంచాయతీరాజ్ యాక్ట్ ద్వారా 29 అంశాలను 11వ షెడ్యూల్‌లో అతి ముఖ్యమైన అంశాలుగా ఉన్నటువంటి పది అంశాలు తీసుకొని వాటిని గ్రామ పంచాయతీలకు బదిలీ చేయడం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయం చెయ్యడం, దాని ప్రాసెస్ మొదలవడం కూడా జరిగింది. ఇప్పటికే ఒక జీవోను కూడా ఇవ్వడం జరిగింది. 1994, మే,30న పంచాయతీరాజ్ యాక్ట్ ఏ.పి.పి.ఆర్ ద్వారా వచ్చిన హామీలను తీసుకొని ప్రభుత్వం ఇప్పటికే ఒక యాక్ట్‌ను ఇవ్వడమే కాకుండా ఇంకొక పది విషయాలను పైప్‌లైన్‌లో ఉంచింది. అందులో గృహనిర్మాణం పదవ అంశం, త్రాగునీరు 11వ అంశం, రహదార్లు 13వ అంశం, విద్యుత్ 14వ అంశం, ప్రాథమిక విద్య 17వ అంశం, ఆరోగ్యం, పారిశుధ్యం 23వ అంశం, స్త్రీ, శిశు సంక్షేమం 27వ అంశం, సాంకఘిక సంక్షేమం 26,27వ అంశాలు. దీనితోబాటు ఉపాధి హామి పథకం ద్వారా కొన్ని అంశాలను గ్రామ పంచాయతీలకు బదిలీ చెయ్యడం కోసం ఆలోచన చేసిన విషయాన్ని సభకు తెలియజేస్తున్నాను. భూ అభివృద్ధి రెండవ అంశం, నీటిపారుదల 3వ అంశం, సామాజిక వనరులు 6వ అంశం, దారిద్ర్య నిర్మూలన 16వ అంశం, బలహీన వర్గాల సంక్షేమం 27వ అంశం, సామాజిక ఆస్తుల నిర్వహణ 29వ అంశం. ఇలాంటి అంశాలను బదిలీ చెయ్యడానికి నిర్ణయం చెయ్యడం జరిగింది. అంతేకాకుండా 2007-08 నుండి పదమూడు జిల్లాలలో మొదలైన టిఆర్‌జిఎఫ్ పథకం కూడా గ్రామసభలో, మండల పరిషత్‌లో నిర్ణయం చేసి వాళ్లు ప్లాన్ చేసే విధంగా , డి.పి.సి అమలు పరిచే విధంగా ప్రభుత్వం నిర్ణయించడం జరిగింది. ఈ విధంగా గ్రామ పంచాయతీలు, మండల ప్రజాపరిషత్తులు, జిల్లా పరిషత్ స్థాయిలో ఎన్నికైన వారందరూ ప్రొటోకాల్ కర్టసీస్ ఎక్స్‌టెండ్ చేసే విధంగా కూడా జీవోలు ఇష్యూ చెయ్యడం జరిగింది. డి.ఆర్.డి.ఎలకు జిల్లా స్థాయిలో గతంలో కలెక్టర్ గారు ఛైర్మన్‌గా ఉండేవారు, ఇప్పుడు జిల్లా పరిషత్ ఛైర్మన్ డి.ఆర్.డి.ఎ ఛైర్మన్‌గా ఉండే విధంగా జీవోలు తీసుకురావడం జరిగింది.

అధ్యక్షా, గ్రామ పంచాయతీ స్థాయి నుండి జిల్లా పరిషత్ స్థాయి వరకూ అన్నీ కూడా ఎన్నికైన ప్రజాప్రతినిధులు పనిచేసే విధంగా లేకుండా కేవలం నోడల్ వ్యవస్థ, స్పెషల్ ఆఫీసర్‌ను పెట్టి మొత్తం నడిపించారు. ఇందులో ఎక్కడా తేడా లేదు. ఇసుక రెవెన్యూ గురించి రాజేంద్రప్రసాద్ గారు మాట్లాడారు.

రాబడి అంతా గ్రామపంచాయతీల దగ్గర ఉంది. రాబడి ఎక్కడా తక్కువగా లేదు. యాభై శాతం మండల ప్రజాపరిషత్తులకు, ఇరవై అయిదు శాతం జిల్లా పరిషత్తులకు ఇస్తున్నారు. ఆ విధంగానే కొనసాగుతుంది. సెప్టెంబర్, 2007లో జీవో 324 ద్వారా ఆరోగ్య నిర్వహణ అధికారాలను కూడా బదిలీ చెయ్యడం జరిగింది. గ్రామ పంచాయితీలన్నీ ఉత్సవ విగ్రాహాలుగా ఉన్నాయి, పని లేనటువంటి పంచాయతీలుగా ఉన్నాయని రాజేంద్రప్రసాద్ గారు చెప్పారు. పనికి ఉపాధి పథకం గురించి కూడా వారు చెప్పారు. ఎంప్లాయ్‌మెంట్ గ్యారెంటీ స్కీమ్ అనే కార్యక్రమం గ్రామ పంచాయతీలో సర్పంచ్ గారి ఆధ్వర్యంలో సెలక్షన్ గ్రామసభలో పెట్టి వారిని సెలక్ట్ చేసి పనికి పంపిస్తున్నారు. కూలీలందరికీ ఎక్కడా అవినీతికి ఆస్కారం లేకుండా స్మార్ట్ కార్డ్ పోస్టాఫీసులలో అకౌంట్ ఓపెన్ చేసి వారికి డబ్బు చేరే విధంగా ప్రభుత్వం చేసింది. గ్రామ పంచాయితీలకు, సర్పంచ్‌లకు అవమానం కలిగేలా ఎక్కడా చెయ్యలేదు. గతంలో గ్రామపంచాయతీలలో జన్మభూమి పేరు పెట్టి పనికి ఆహార పథకం క్రింద బియ్యం పంపిణీ చేసినప్పుడు, ఆ బియ్యం కూలీలకు చేరకుండా మొత్తం దళారుల చేతులలోకి వెళ్లాయి. అది దృష్టిలో పెట్టుకొని ఈరోజు ప్రభుత్వం మంచి మార్గాన్ని ఏర్పాటుచేసింది.
మ.1.00

అలాగే గ్రామాల్లో గ్రామ పంచాయితీ సర్పంచి అధ్యక్షుడిగా ఉండి అక్కడ ఉన్న అర్హత గల నిరుపేదను వారే ఎంపిక చేసి ఆ లిస్టును గ్రామ సభ ద్వారా ప్రభుత్వానికి పంపితే ఆ లిస్టులన్నిటిని ప్రభుత్వం క్లియర్ చేస్తున్నది. పంపిణీ చేసే కార్యక్రమం కూడా ఆ గ్రామంలో ఉన్న గ్రామ సమాఖ్యలో, గ్రామ పంచాయితీ ఆఫీసులో సర్పంచి సమక్షంలో పంపిణీ చేస్తున్నారు తప్ప గౌరవ సభ్యులు చెప్పినట్లు బయట ఎక్కడో పంపిణీ జరగడం లేదు. ఇదంతా కూడా పేద వారికి ట్రాన్స్‌పరెంట్ గా జరగాలనే ఉద్దేశంతో ఈ రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న కార్యక్రమం. ఏ విధంగా చూసినా గానీ ఈ రోజు డిపిసి ఏర్పాటు జరిగింది. 26 అంశాల్లో 10 అంశాలకు సంబంధించి రెండు 'జి.ఓ.' లు ఇచ్చారు. మిగతా 'జిఓ' లు అన్ని నవంబరు 14 కల్లా ఇవ్వాలనే ఆలోచనలో ఈ రాష్ట్ర ప్రభుత్వం ఉంది. ఇవన్నీ ఆనాటి నుంచి నేటి వరకు గ్రామ పంచాయితీలను అభివృద్ధి చేయాలని ఉద్దేశంతో ఈ దేశంలో, ఈ రాష్ట్రంలో కాంగ్రెసు ప్రభుత్వం మాత్రమే పని చేసింది. తెలుగుదేశం ప్రభుత్వం ఎక్కడా చేయలేదు. ఉన్న వాటిని కూడా భూస్థాపితం చేసి నోడల్ వ్యవస్థను నాశనం చేసారు. వారికి ఈ పంచాయితీ రాజ్ వ్యవస్థ మీద మాట్లాడే నైతిక హక్కు లేదని మీ ద్వారా సభాముఖంగా వారికి తెలియచేస్తున్నాను.

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు : అధ్యక్షా, స్థానిక సంస్థల మీద షార్ట్ డిస్కషన్ అనుమతించారు. ఇందులో రెండు విభాగాలు. ఒకటి 73rd Amendment ద్వారా వచ్చిన పంచాయితీ రాజ్ వ్యవస్థ. రెండవది 74th Amendment.

మిస్టర్ ఛైర్మన్ : టైము చాలా తక్కువగా ఉంది. please complete in 10 minutes.

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు : పది నిముషాలలో పూర్తి చేస్తాను.

MR.CHAIRMAN : I know you can complete in 10 minutes.

SRI PUVVADA NAGESWARA RAO: I will tell only points. I don't waste your time and my time.

MR.CHAIRMAN : Today we are completing because there are other subjects listed for tomorrow.

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు : స్వపరిపాలన కావాలని గ్రామ పరిపాలన నుంచి జిల్లా పరిషత్తుల వరకు, మునిసిపాలిటీల దగ్గర నుంచి కార్పోరేషన్ వరకు 'రాజీవ్ గాంధీ' 73, 74 వ రాజ్యాంగ సవరణలు ఆ లక్ష్యంతోనే తెచ్చారని నేను భావిస్తున్నాను. రాజీవ్ గాంధీ గారు తెచ్చారు కాబట్టి ఇది ఆయన సొంత సొత్తు అని లేదా కాంగ్రెసు పార్టీ వారు తెచ్చారు అని మనం వ్యతిరేకించాల్సిన అవసరం లేదు.

ఉత్తర భారత దేశం కంటే దక్షిణ భారత దేశం లో ముఖ్యంగా మన రాష్ట్రంలో ఎవరు పరిపాలించినా సరే ఈ స్థానిక సంస్థలను బ్రతికించడానికే కొద్దోగొప్పో ప్రయత్నం జరిగింది. ఇతర రాష్ట్రాలతో పోల్చి చూస్తే ఈ విషయం మనకు అర్థమవుతుంది. స్థానిక సంస్థలకు పూర్వం సకాలంలో ఎన్నికలు జరగలేదు. 11 ఏళ్ల తరువాత కాంగ్రెసు హయాములో అంజయ్య గారు ఎన్నికలు పెట్టారు. అప్పటికింకా వేరే పార్టీలు పుట్టలేదు. ఆ సందర్భంలో మేము 1981 లో ఈ సభకు స్థానిక సంస్థల కోటా నుంచి వచ్చాము. లోకల్ బాడీస్‌కి ఆ తరువాత ఎన్నికలు జరుగలేదు.

NTR గారి హయాములో 1987 లో అధికారం లోకి వచ్చాక 1992 లో ఎన్నికలు జరుగ వలసి ఉండగా రాజ్యాంగ సవరణ వచ్చిన తరువాత I know pretty well Sir. నేను అప్పటి సభ లో మెంబరుగా ఉన్నాను. ఆర్థిక మంత్రి రోశయ్య గారు ఉన్నారు. సమర సింహారెడ్డి was the Minister for Panchayat Raj, He moved the Bills. We had a very lengthy discussion. ఎందుకంటే త్రీ టైర్, టూ టైర్ అనే దాని మీద చాలా ఇబ్బంది ఇప్పటికి పడుతు న్నాము. మిత్రులు కొంత మంది చెబుతూ ఉంటారు. ఎంపీటీసీలకు అధికారం లేదు. పంచాయితీ ప్రెసిడెంట్ లేదా జిల్లా పరిషత్ ఛైర్మన్ కి ఎక్కువ పవర్స్ ఉండేవి. వీళ్లు వచ్చిన తరువాత ఎంపిటీసిల అధికారం నిర్వీర్యమై పోయిందని చెబుతూ ఉంటారు. Whether it is a three tier system or a two tier system, దీన్ని పరిపుష్టిగా నడపటమనేది ప్రధానమైన అంశము. నాకు తెలిసినంత వరకు 1992 నుంచి 1995 మధ్య కాలంలో టిడిపి హయాములో ఎన్నికలు జరిగాయి. 1995 తరువాత 2001 లో మళ్లీ ఎన్నికలు జరిగినాయి. తరువాత మళ్లా జరిగిన ఎన్నికల్లో కాంగ్రెసు పార్టీ వారు అధికారంలోకి వచ్చిన తరువాత ఎన్నికలు పెట్టారు. We are guided by certain Acts. వెనుకటికి ఆ యాక్ట్స్ లేవు. Damocles Sword లాగా పైన వేలాడుతూ 5 సంవత్సరములు పూర్తవుతుంటే అది పరిపూర్తి చేయాలని చట్టములో పెట్టారు. That is the crux of the issue. It is a valid point.

ప్రతి 5 సంవత్సరములకు శాసనసభ లకు, పార్లమెంటుకు ఏ విధంగా ఎన్నికలు జరుగుతున్నాయో అట్లే పంచాయితీ రాజ్ సంస్థకు కూడా 5 సంవత్సరములకు ఒక సారి ఎన్నికలు జరగాలి. ఎందుకంటే చట్టబద్ధమైన బాడీస్‌ను ఏర్పాటు చేయడానికి 73, 74 అమెండ్‌మెంట్స్ వచ్చాయి. మనకు స్టేట్ ఎలక్షన్ కమీషన్ ఏర్పాటు చేసారు. 5 సంవత్సరములు అయిపోతే ఎన్నికలు జరుగుతాయి. కానీ ప్రస్తుతం ఎన్నికలు ఖరీదు అయ్యాయి. డెమోక్రసీ లో స్వపరిపాలన అనుకొన్నాము. స్థానిక సంస్థల ఎన్నికల్లో లక్షలు, కోట్లు పెట్టే

పరిస్థితి రావటం దురదృష్టకరమైన విషయం. దీని కోసం చాలా చోట్ల నుంచి డబ్బు తెచ్చి పెట్టడం, మళ్లీ ఆ డబ్బును సంపాదించడానికి ఆలోచనలు చేయడం ఇవన్నీ దురదృష్టకరం.

ఆంధ్రప్రదేశ్‌లో కాంగ్రెసు హయాంలో, టిడిపి హయాంలో స్థానిక సంస్థలను ప్రజాస్వామ్యయుతంగా ఉంచటానికి ఎన్నికలకు ప్రయత్నం జరిగినా, చట్టాన్ని మార్చటానికి ప్రయత్నం జరిగినా అప్పటికి దీనిలో మార్పు రాలేదు. ఇది కూడా దురదృష్టకరం. దీన్ని ఆమోదించలేక పోతున్నాను. కొన్ని సందర్భాల్లో భవిష్యత్తులో ఎన్నికల్లో పాల్గొన గలుగుతామా లేదా అని చాలామందికి అనుమానాలు వస్తుంటాయి. Everybody will accept now that money has to be poured in every election by all. అన్‌లెస్ సమ్ బ్లాక్ మనీ, బలపరిచే వాళ్లుంటే తప్పు. ఈ ఎన్నికలు చట్ట పరంగా అసలే లేని పాకిస్తాన్ కంటే ఎన్నికలు ఉన్న భారత దేశాన్ని తప్పనిసరిగా అభినందిస్తాము.

60 ఏళ్ల కాలంలో మన దేశంలో ప్రజాస్వామ్యం ఉండడం వలన ఎంతో కొంత అభివృద్ధి జరిగింది. దీనిలో తప్పులు ఉంటే మనం సరి చేయాల్సిన అవసరం ఉంది. అయితే స్వపరిపాలన ఉండాలంటే స్థానిక సంస్థలను పరిపుష్టం చేయాలి. కాంగ్రెసు గానీ, టిడిపి గానీ ఎంతో కొంత పరిపుష్టి చేయక పోతే అసలు ఈ సంస్థలు ఉండేవి కావు. కానీ పూర్తిగా వీటికి కావలసిన జవసత్వాలు ఇచ్చామా లేదా అని మనమంతా ఆలోచన చేయాలి. రెట్రాస్పెక్టివ్ ఎఫెక్ట్ తోనే మనం ఆలోచన చేయాలి. అంతర్లీనంగా కూడా మనం పరిశోధన చేయాలి. స్థానిక స్వపరిపాలన సంస్థలకు పూర్తి అధికారాలు ఇవ్వటంలో మనం విఫలం అయ్యాము. ఎవరి హయాములో ఇది వచ్చినా ఎంత బాగా దీన్ని అభివృద్ధి చేసాము అనేది అవసరం. మిత్రుడు భట్టి చెప్పినట్లు మెహతా కమిటీ రిపోర్టులు మిగతా అన్నీ రిపోర్టులు ఉన్నాయి. కాంగ్రెసు హయాములో వారి దైనందిన పరిస్థితి మారి తీర్మానం చేసుకున్నారు. సోనియా గాంధీగారు వచ్చిన తరువాత పంచమఢి తీర్మానం పెట్టారు. There is some difference. It is a great thing. అప్పటి వరకు ఆచరించే విధానం నుంచి మనం కూడా సంకీర్ణం వైపు పయనం చేయాల్సొస్తుందనేది గొప్ప విషయం.

73, 74 అమెండ్‌మెంట్స్ ను ఎంత బాగా అమలు చేసి అంత తొందరగా ఈ అధికారాల్ని బదలాయించటానికి ప్రయత్నిస్తే అంత మంచిది. కాంగ్రెసు ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మూడున్నర ఏళ్లు అయింది. చట్ట ప్రకారమే పోయిన సంవత్సరం ఎన్నికలు జరిగాయి. It took full 1 ½ years. డిపిసి లు పెట్టామని చెబుతున్నారు. డిపిసిలు పెట్టిన తరువాత మేమంతా MLC అయిన తరువాత మొదటి సమావేశం వారం రోజుల క్రితం ఖమ్మం జిల్లాలో జరిగింది. ఇప్పటికైనా సమావేశం పెట్టినందుకు నేను సంతోషిస్తున్నాను, వారిని అభినందిస్తున్నాను. ఎందుకు ఇంత లేటవుతున్నది? వెంట వెంటనే జరగవలసిన సమావేశాలు జరగక పోవడం వలన నష్టాలు, కష్టాలు వస్తున్నాయి. జనాభాలోని 28 శాతం పట్టణాల్లో ఉన్నారు.

మునిసిపల్ శాఖా మాత్యులు మన కార్పొరేషన్ల గురించి మునిసిపాలిటీల గురించి నోట్ ఇచ్చారు. కొన్ని అభివృద్ధి కార్యక్రమాల వైపు ప్రయాణం చేస్తున్నారు. కానీ ఇంకా పట్టణ ప్రాంతాల్లో అట్టడుగున ఉన్న ప్రాంతాల్లో మురికి వాడలు ఉన్నాయి. ఈ మురికి వాడలను ఎప్పుడు అభివృద్ధి చేస్తారు? కొన్ని పేటలకు వెళితే మంచి నీళ్లు లేవన్న విషయం తెలుస్తుంది. అక్కడ మంచి నీళ్లు కావాలి, శానిటేషన్ అభివృద్ధి కావాలి. పట్టణాలన్నిటికీ అండర్ గ్రౌండ్ డ్రైనేజీ స్కీములు కావాలి. గతంలో రెండు, మూడు ఉన్న కార్పొరేషనులు ఉంటే ఇప్పుడు 15 అయ్యాయి. మంచిది. ఈ 15 కార్పొరేషన్లకు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ స్కీములు వచ్చాయా? ఈ పని జరగాలి.

మంచి నీళ్లు ఇవ్వటం, రోడ్లు వేయడం, విద్యుత్తు సరఫరా చేయడం, వైద్యసదుపాయాలు ఏర్పాటు చేయడం ప్రాథమిక అవసరాలు. కావున వాటిని ఏర్పాటు చేయాలి.
మ. 1.10

అనుమానం లేకుండా కొన్ని అభివృద్ధి కార్యక్రమాల వైపు ప్రయాణం చేస్తున్నాయి. కాని ఇంకా పట్టణ ప్రాంతాలలో మురికి వాడలున్నాయి. ఈ అట్టడుగున వున్న ప్రాంతాలను, మురికివాడలను ఎప్పుడు డెవలప్ చేస్తాము? అక్కడ మంచినీరు లేదు. ఇట్ ఈజ్ ఎ ఫాక్ట్. మనందరం కలిసి చెప్పుకుంటున్నాము. అక్కడ వారికి మంచినీరు కావాలి. సానిటేషన్ డెవలప్ కావాలి. అన్నింటికి అండర్‌గ్రౌండ్ డ్రెయినేజి వచ్చిందా? మనం కార్పోరేషన్లు చేశాము. రెండు, మూడు కార్పోరేషన్లు ఉంటే ఇప్పుడు వాటిని 15 కార్పోరేషన్లుగా చేశాము. It is a good thing. ఈ పదిహేను కార్పోరేషన్లలో అండర్‌గ్రౌండ్ డ్రెయినేజి స్కీమ్ వచ్చిందా? మంచినీరు, ఎలక్ట్రిసిటీ, వైద్యం మొదలైన సదుపాయాలు ఏర్పాటు చేయడమనేది ప్రాథమికమైన అవసరాలు. ఈ అవసరాలు మనం పూర్తి చేయకపోతే మనం వెనకబడిపోతాము. సిటీలు అప్‌లిఫ్ట్ అయ్యాయి, ఫేస్ లిఫ్ట్ అయ్యాయి. హైదరాబాదు, ఇతర పట్టణాలలో మెయిన్ రోడ్డు వెడల్పు చేయడం జరిగింది కాని ఇన్నర్ రోడ్లు డెవలప్ కాలేదు. వాటీజ్ హ్యాపెనింగ్? ఇప్పటికీ అక్కడ దోమల వల్ల చాలా ఇబ్బంది పడుతున్నారు. అందుకని మున్సిపాలిటీలకు ఆ పనులను పూర్తి చేయడానికి పరిపుష్టి ఉన్నదా లేదా అని ఆలోచించాలి. కొన్ని మున్సిపాలిటీలకు జీతభత్యాలు ఇవ్వడానికి కూడా అవకాశం లేదు. వారి పరిపాలనలో అదే పరిస్థితి. వీరి పరిపాలనలో కూడా అదే పరిస్థితి కొనసాగుతుంది. ఎక్కడ రిటైర్ అయిన వాళ్లకు అక్కడ పెన్షన్ ఇవ్వాలి. కాని పెన్షన్ సక్రమంగా ఇస్తున్నారా? ఉద్యోగస్తులు పెన్షన్ రాకపోతే చాలా ఇబ్బంది పడుతున్నారు. కాబట్టి మున్సిపాలిటీలకు నిధుల పరిపుష్టి గురించి మనం ఆలోచన చేయాలి. దానిలో 29 అంశాలున్నాయి. ఇప్పుడు మనం 29 అంశాల గురించి కాదు, నిధుల పరిపుష్టి గురించి మాట్లాడాలి. తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు కూడా 29 అంశాల గురించి చెప్పాము. టిడిపి వారు అధికారంలో ఉన్నప్పుడు డెవల్యూషన్ ఆఫ్ పవర్స్ అని అన్నారు. వారు ఏదో జన్మభూమి అని , మీరు ఇందిరమ్మ పాలన అని పేరు పెట్టారు. Money has to be pooled by somebody. దానికి మార్గాలు చెబుతున్నారు. వీటికి డబ్బులు కావాలి. మాకున్న అధికారాలు కోల్పోతున్నామని అభిప్రాయం స్థానిక సంస్థలలో వస్తుంది, పరిపాలకులలో వస్తుంది. మాకు ఇంకా కొత్త అధికారాలు ఇస్తే ఇంకా ఏదో చేస్తామని అభిప్రాయం వస్తే తప్పు కాదు. ఎందుకంటే క్రింది వర్గాలు కొన్ని వేల వర్గాలు ప్రజాస్వామ్య ప్రక్రియలో ఇన్‌వాల్వ్ అవుతారు. వారు వార్డు మెంబర్స్, కౌన్సిలర్స్, కార్పోరేటర్స్ , ఎమ్‌పిటిసి, జెడ్‌పిటిసిలను ఇన్‌వాల్వ్ చేస్తున్నాము. అందులో స్త్రీలకు 1/3 బిసిలకు 1/3 ఉండాలని చట్టంలో మార్పులు తెచ్చాము. We are following it. It is a good thing. ఈ మురికి వాడలను అభివృద్ధి చేయడానికి ఇంకా బాగా ఆలోచన చేయాలి. ఖమ్మంలో ఇరవై రెండవ వార్డులో ఒక స్లాటర్ హౌస్ ఉంది. అది మార్పించడానికి కాంగ్రెసు హయాంలోను, టిడిపి హయాంలోను ప్రయత్నించాము. కాని కాలేదు. అక్కడే అన్ని అరాచకాలు జరుగుతున్నాయి. మురికి కూపంగా ఉంది ఆ ప్రదేశము. మనమంతా , బయట ప్రపంచంలో బ్రహ్మాండంగా ఉందని చెబుతున్నాము. కాని మురికివాడల వైపు వెళితే చాలా ఇబ్బందిపడతాము. కాబట్టి మురికి వాడలను అభివృద్ధి చేయడానికి , దోమలను కంట్రోల్ చేయడానికి, మంచినీరు అందించడానికి , వారికి ఆరోగ్యవంతమైన జీవితం స్వపరిపాలన ద్వారా మంచి పరిపాలన అందిస్తే మంచి ఫలితాలు వస్తాయి. వి ఆర్ హ్యాపీ. మంత్రిగారు ఇచ్చిన నోట్ చూశాను. మండల గ్రామ స్వరాజ్యం నుండి మండలపరిషత్‌లు, జిల్లా ప్రజాపరిషత్‌లు ఇవన్నీ పరిపుష్టం చేయడానికి కావలసిన ఆలోచన చేయాలి. రాజేంద్ర ప్రసాదుగారు ఒక విమర్శ చేశారు. The original thing is the devolution of powers. ఇంకా

డివల్యూషన్ ఆఫ్ పవర్స్ గురించి విధులు, నిధులు కావాలి. ఈ రెండూ ఇవ్వవలసింది రోశయ్యగారే. నిధులు మున్సిపాలిటీలకు , పంచాయితీరాజ్ వ్యవస్థకు కావాలి. We will be very happy. అడిగిన వాళ్లకు చేయగలిగిన శక్తి రావాలి. అందుకని అంతా బ్రహ్మాండంగా ఉందా, లేదు. కావలసినవి ఇవ్వడానికి అధికంగా ఆలోచన చేయాలి. చివరికి ఇసుక పాటలు కూడా మేము పెట్టలేకపోతున్నాము. ఎవరో పెడతారు, మైనింగ్ వచ్చేసింది. మేము చూస్తూ ఉంటాము. విజయవాడ వద్ద కొండపల్లి రేవు ఒకటి ఉన్నది. రోజుకు ఐదు వేల లారీలు అక్కడికి వస్తూ, పోతూ ఉంటాయి. ఆ టైమ్‌లో మేము బయలుదేరాలంటే చాలా భయం వేస్తుంది. లారీలు చాలా స్పీడుగా వస్తాయి. పెద్ద పెద్ద కాంట్రాక్టర్లు వేల వేల కోట్ల రూపాయలు సంపాదిస్తున్నారు. కాంట్రాక్టర్ల ఇసుక సామ్రాజ్యం నడుస్తుంది. వాళ్లకి చాలామంది పెద్దవారు వెనుక ఉంటారు. ఎందుకంటే ఇసుక గ్రామీణ ప్రాంతాలలోను, పట్టణ ప్రాంతాలలోను వేలం పాటల ద్వారా పాడి పొందవలసి ఉంటుంది. పెద్ద వెస్టెడ్ ఇంట్రస్ట్ ఉన్న వారి చేతిలోకి వెళుతున్నాయి. మా చేతిలో ఉన్నదా అధికారం అంటే? మాచేతిలో లేదు. వారి చేతిలో అధికారం ఉంది. మనం పెడితేనే ఆ పాట తీసుకుంటున్నారా? ఆడబ్బు మనకు వస్తుంది. ఎవరు అధికారంలో ఉంటే కాంట్రాక్టర్లు వారిని కంట్రోల్ చేస్తారు. వారికి కావలసినట్లు నడుపుకుంటారు. ఆ కాంట్రాక్టర్సు కూడా ఎవరు పవర్‌ఫుల్ అయితే వారితోనే ఉంటారు. అల్టిమేట్‌గా నాకు కావలసినది మహాత్మాగాంధీగారు మరియు ఇతర మహనీయులు కోరినట్లు ఈ స్వపరిపాలన సుపరిపాలనకు ఉపయోగపడుతుందా? సుపరిపాలన అంటే అన్ని వర్గాల ప్రజలకు వారికి కావలసినటువంటి పేదరిక నిర్మూలన కార్యక్రమం. ఇతర వైద్య, విద్య, ఆరోగ్య కార్యక్రమాలు పరిపుష్టం చేయడానికి ఈ విభాగాలు పని చేస్తున్నాయా, లేదా? ఆ పని చేస్తున్నవారికి డబ్బు ఇస్తున్నామా, లేదా? నాకు తెలిసినంత వరకు ఇంకా పరిపుష్టం కావాలి. అయామ్ నాట్ శాటిస్‌ఫైడ్. ఈ పరిణామాలు అన్నిటినీ సాధించడానికి కావలసిన డబ్బు ఉందని నేను అనుకోవడం లేదు. మంత్రులు పక్కనుంటే వేరే విధంగా ఉంటుంది. ఇటీజ్ ఎ ఫ్యాక్ట్. స్థానిక సంస్థలకు ఎక్కడ అవసరమైతే వాటిని అక్కడ సమకూరిస్తే మీకే లాభం చేకూరుతుంది. ఈ రోజు మీరు అధికారంలో ఉన్నారు. కాబట్టి ఆ క్రెడిట్ మీకే దక్కుతుంది. అందుకే నిజమైన డిస్కషన్ చేసుకొనే ప్రయత్నం చేస్తే మంచి ఫలితాలు వస్తాయి.

మ.1.20

శ్రీ సిహెచ్.సీతారాములు: అధ్యక్షా, ఇప్పటివరకు స్థానిక సంస్థలకు సంబంధించిన విషయాలు చర్చకు వచ్చింది. నా విజ్ఞప్తి ఏమంటే ఒకర్నిఒకరు విమర్శించుకోకుండా స్థానికసంస్థలకు తగిన అధికారాలు నిధులు ఇవ్వడంలో జరిగిన జ్యాప్యానికి కారణాలు ఏమిటి? అవి వాస్తవం కాదా? ఇప్పటికైనా మనం ఏమి చేయాలి? ఎట్లా స్థానికసంస్థలను బలోపేతం చేయవలసిన అవసరం వున్నది. చర్చలో తగిన విధంగా పాల్గొని ఏమైనా నిర్ణయం తీసుకుంటే మంచిదని నాకు ఉన్న అభిప్రాయం . అయితే దురదృష్టం ఏమంటే ఈ 73,74 రాజ్యాంగ సవరణలు 1992లో జరిగాయి. తరువాత 1994లో రాజ్యాంగ సవరణను దృష్టిలో పెట్టుకుని పంచాయితీరాజ్ చట్టంలో మార్పులు చేశారు. అందులో 29 అంశాలలో 10 అంశాలను మార్చి 2007 లోపు అమలు చేస్తామని కేంద్ర పంచాయితీరాజ్ శాఖ మంత్రి మణిశంకర్‌అయ్యర్‌గారు మన రాష్ట్ర ముఖ్యమంత్రి సంతకాలు చేశారు. అది కూడా ఏప్రియల్ 2006 వరకు ఒప్పందం చేసుకుంటామని, 1992 రాజ్యాంగ సవరణ జరిగితే 2007 దాకా అంటే ఒక 15 సంవత్సరాలు దీని మీద చర్చలు జరుగుతున్నాయి. నీవు చేయలేదు, నీవు చేయలేదు అనుకుంటున్నాము తప్ప 15 సంవత్సరాలు కాలయాపన ఎందుకు జరిగింది. ఇప్పటికైనా బయటకు వెళ్లడానికి మన ప్రయత్నాలు ఏమిటి అనే విషయాన్ని సీరియస్‌గా ఆలోచించాలి నాకు ఉన్నటువంటి అభిప్రాయం . ముఖ్యంగా స్థానికసంస్థలు బలోపేతం కావడం అంటే గ్రామ స్వరాజ్యం , గ్రామాలు తగిన విధంగా అభివృద్ధి

కావడం ఉద్దేశ్యం ముఖ్య ఆధారంగా వున్నది. అది గాంధీగారు కలలు కన్నా ఇంకొకరు కన్నా దాని సెన్సు అది. కాని జరుగుతున్నది ఏమంటే ఇన్ని సంవత్సరాలు అయినా అమలు జరగకపోవడంవల్ల గ్రామాలు సమగ్రాభివృద్ధి జరగడంలేదు. గ్రామాల్లో కోరికలు వేరైతే మంజూరులు వేరే వస్తున్నాయి. దానివల్ల ప్రజలు కోరుకున్న విధంగా నిధులు రాకపోవడం వచ్చినా ప్రాధాన్యతా క్రమంలో ఖర్చు పెట్టకపోవడంవల్ల తగిన విధంగా అభివృద్ధి కావడం లేదు. మా జిల్లా పరిషత్తు ఛైర్మన్ టూరు మీద కేరళ రాష్ట్రానికి వెళ్లి వారి అనుభం చెబుతున్నారు. ఒక గ్రామానికి సంవత్సరానికి కోటి 70 లక్షల రూపాయాలు నిధులు వస్తే గ్రామ స్థాయిలో ఒక సమగ్రమైన ప్రణాళికను తయారు చేసుకొని సమగ్రమైన పద్దతి ద్వారా ఖర్చు పెట్టుకోవడం ద్వారా 5 సంవత్సరాలలో ఆ గ్రామం అన్ని రంగాలలో అభివృద్ధి కావడానికి అవకాశం వున్నది. అట్లాంటి వ్యవస్థ మన రాష్ట్రంలో తీసుకురావడం అవసరం అని చెబుతు ఉన్న పరిస్థితులు ఉన్నాయి. తిరిగి వచ్చినటువంటి వాళ్ల అనుభవాలు చెబుతున్నారు, అవసరాలు ఉన్నాయి. అదే విధంగా స్థానికసంస్థలకు అధికారాలు బదలాయించే దగ్గర ఎవరికి వారు ఆత్మవిమర్శ చేసుకోవాలి. మనం క్రింద స్థాయిలో అధికారాలు బదలాయించడానికి సుముఖంగా ఉన్నామని,స్థానికసంస్థలకు అధికారాలు ఇచ్చే దగ్గర ఎవరికి వాళ్లు ఏదో ఒక రకంగా బ్రేక్‌వేసే పద్దతులు అనుసరిస్తున్నాయి. గ్రామం పంచాయితీలను నిర్వీర్యం చేసే పరిస్థితి. ఇప్పుడు ఎంపిటిసిలు, సర్పంచులు, వాళ్లు జనరల్ బాడీ సమావేశాలకు పోతే నాకు ఏమి అధికారాలు, నిధులు ఉన్నాయి, ఈ పంచాయితీలు తీర్చలేక చూస్తున్నాము మేము, ఏమి చేయాలో అర్ధం కావడంలేదు. వాస్తవం వాళ్లు అడిగేది, ఎన్నికలప్పుడు జనం దగ్గరకు పోయినప్పుడు రకరకాల వాగ్దానాలు చేశారు. అధికారం వచ్చింది, ప్రజలు అడుగుతున్నారు ఏమి నిధులు లేవు, మా ఊరు గ్రామ పంచాయితీకి 7 వేలరూపాయలు డబ్బులు వచ్చాయి. 7 వేలరూపాయలు వస్తే గ్రామం ఏ విధంగా అభివృద్ధి అవుతుంది. ఇది చాలా ఆంధోళనకరమైన అంశం .ఇప్పుడు సుమారు 799 కోట్ల రూపాయలు దారి మళ్లించారని అసలు వాస్తవమేనా, వాస్తం అయితే వాస్తవాలు అంగీకరించాలి, ఈ నిధులు అన్నిటిని గ్రామ పంచాయితీలకు ఎప్పటివరకు బదలాయిస్తారు. వాటిని ఎట్లా ఖర్చు పెడతారు చెప్పడం మంచిది. నిన్న గనులు శాఖ మంత్రి 600 కోట్ల రూపాయలు మేము గ్రామ పంచాయితీలకు అందించామని, గౌరవ పంచాయతీరాజ్ శాఖా మంత్రివర్యులు నాకు తెలియదని అంటున్నారు. సభలో ఒకే దగ్గర ఇద్దరు మంత్రులు ఉన్నారు. వారు మాత్రం 600 కోట్ల రూపాయలు ఇచ్చామని చెప్పినారు, గౌరవ పంచాయతీరాజ్ శాఖా మంత్రివర్యులు నాకు తెలియదు అంటున్నారు. మేము ఎవరికి చెప్పుకోవాలి మా బాధను. ఇక్కడ పరిస్థితి ఇట్లా వుంటే అసలు క్రింద పరిస్థితి ఏమిటో ఒకసారి పరిశీలించాల్సిన అవసరం వున్నది. ఇంకో విషయం ఏమంటే ఇప్పుడు డబ్బులు అన్ని ఇందిరమ్మ పథకం క్రింద పెట్టారని అంటున్నారు. సర్పంచులకు, ఎంపిటిసిలకు ఏమైనా విలువ వున్నదా? లబ్దిదారుని ఎంపిక చేసే దగ్గర కాని ఖర్చు పెట్టే దగ్గర కాని ప్రతిపాదనల దగ్గర కాని ఏమాత్రం విలువ ఇవ్వకుండా ఎంపిడిఓలు ఆర్డర్ వేస్తున్నారు. గ్రామ సర్పంచులకు, ఎంపిటిసిలకు తెలియనే తెలియదు. మండలాధ్యక్షులకు ఎంపిడిఓలు సమాధానం చెప్పడం లేదు.

(అంతరాయం)

నేను నా అనుభవంతో చెబుతున్నాను, ఈమధ్య నేను 15 మండల పరిషత్తు జనరల్ బాడీసమావేశములకు హాజరైనాను. ఇక్కడ మీరు మేము అనే ప్రశ్న కాదు మనందరం కూడా సిగ్గ పడాలి 15 సంవత్సరాలు క్రితం రాజ్యాంగ సవరణ అయినది, న్యాయం జరగడం లేదు, వాళ్లను కూడా మేము మంచి అని అనడం లేదు. ప్రతిపక్షంలో రాజశేఖరరెడ్డిగారు ఉన్నప్పుడు స్థానిక సంస్థలకు అధికారాలు ఇవ్వమని వాళ్లని నిలబెట్టిన వాళ్లే, ఇప్పుడు బట్టి విక్రమార్కు చేప్పారు ఎన్నికల ప్రణాళికలో పంచాయితీలకు సంబంధించి 134 వాగ్దానం అని, వాగ్దానాలలోనే 134 వచ్చింది. అంటే అధికారం లేనప్పుడే ఈ సంస్థల కోసం , అధికారల కోసం, నిధుల కోసం

చాలా పెద్ద ఉద్యమం నడిపించారు, మేము కూడా బలపర్చినాము. కాని ఇవాళ ఎందుకు ఆ స్థితి వస్తుంది, ఎందుకు జిఒలు ఇవ్వడంలేదు. ఎందుకు నిధులను గ్రామ పంచాయితీలకు అందించడం లేదు, ఎందుకు వైఫల్యం చెందుతున్నారు. అంటే చిత్తశుద్ధి లేకనా సర్కార్ తల్చుకుంటే ఏ పని అయినా చేస్తుంది, ఎంత పెద్ద మంజూరులైనా ఇస్తుంది, అడగకుండా కూడా ఎందుకు ఇచ్చివేస్తున్నారు, ప్రజలు కోరకుండా కూడా వాగ్దానాలు చేస్తున్నారు. ఇన్నాళ్లు నుంచి ఉన్న ఈ పనిని ఎందుకు ప్రభుత్వం అమలు చేయడంలేదు? ఇది బాధకరమైనటువంటి విషయం . ఇది వాస్తవం కాదా? అందరు పరిశీలించాలి, తగిన విధంగా జాగ్రత్తలు తీసుకోవలసిన అవసరం వున్నది. రాష్ట్ర ప్రభుత్వ ఆదాయంలో 34.29 శాతం నిధులు ఇవ్వాలని ఆర్థిక శాఖ సిఫార్సు చేస్తే 2004-05లో 4.21 శాతం, 2005-06లో 4.52 శాతం, 2006-07లో 4.15 శాతం, 2007-08లో 3.10 శాతం నిధులు ఇచ్చిరాని లెక్కలు చెబుతున్నాయి. ఈ విధంగా నిధులు ఇస్తే ఎట్లా గ్రామ పంచాయితీలు అభివృద్ధి అవుతాయి? ఎట్లా గ్రామ స్వరాజ్యానికి అవకాశం కల్గుతుంది ఇవి అన్ని పరిశీలించి తగిన విధంగా గ్రామ పంచాయితీలను స్ట్రెంథన్ చేయడానికి ప్రయత్నం చేయాలని ఒకరికి ఒకరు సమాధానం చెప్పుకోవడం కాదు స్థానికసంస్థలను బలోపేతం చేయడానికి ఇప్పుడైనా తగిన చర్యలు తీసుకోవలసిందిగా ఈ సందర్భంగా నేను విజ్ఞప్తి చేస్తున్నాను.

మ. 1.30

శ్రీ రాయపాటి శ్రీనివాస్ (గుంటూరు): అధ్యక్షా, స్థానిక సంస్థలను పటిష్టం చేయాలని, నిధులూ విధులూ మరిన్ని ఇవ్వాలనేటటువంటిది కాంగ్రెసు పార్టీకి ఏ రాజకీయ పార్టీ గాని, ఏ వ్యక్తులు గాని బాధ్యతలు గుర్తు చేయాల్సిన అవసరం లేదని నా అభిప్రాయం. మా నాయకుడు దివంగత రాజీవ్ గాంధీ గారు తను ఉన్నపుడు దేశ వ్యాప్తంగా 4 చోట్ల ప్రాంతీయ సమావేశాలు ఏర్పాటు చేసి, స్థానిక సంస్థలను పటిష్టం చేయడానికి కావలసిన కార్యక్రమాలను తీసుకోవడం జరిగింది. దానిలో భాగంగానే ఆయన ప్రధాన మంత్రిగా ఉన్నపుడు 1988–89లో జిఆర్‌వై ఫండ్సు అంతకు ముందు ఎన్ఆర్ఇజిపి, ఆర్ఇజిపి ల పేరుతో మండల పరిషత్తులకు, జిల్లా పరిషత్తులకు ఇచ్చే నిధులలో 80 శాతం జెఆర్‌వై ద్వారా నేరుగా దేశ వ్యాప్తంగా గ్రామ పంచాయతీలకు పంపిణీ చేసిన ఘనత రాజీవ్ గాంధీ గారి హయాములో జరిగింది.

మన రాష్ట్రంలో స్థానిక సంస్థలకు సంబంధించి నిర్వహణ కొంత మెరుగ్గా ఉన్న ప్పటికీ, పెద్దలు నాగేశ్వర రావు గారు చెప్పారు, 70లోనో ఎప్పుడో 11 సంవత్సరాల పాటు ఎన్నికలు జరగని పరిస్థితి. అదే విధంగా భారతదేశంలో అనేక రాష్ట్రాలలో చాలా సంవత్సరాల పాటు కంటిన్యూస్‌గా ఎన్నికలు జరగని సందర్భం ఉంది. రాజీవ్ గాంధీ గారు రూపకల్పన చేసిన పద్ధతి ప్రకారమే పి.వి. నరసింహారావు గారి హయాములో 1973–74లో రాజ్యాంగ సవరణ జరిగింది. దాని ప్రకారమే దేశవ్యాప్తంగా చట్ట సభలకు ప్రతి 5 సంవత్సరాలకు ఒకసారి ఎన్నికలు జరుగుతున్న విధంగా చట్ట సభలకు ఎన్నికలు జరగాలన్న విధానం, అదే విధంగా రిజర్వేషన్సు విధానాన్ని అన్నిటా అమలు చేసి, దానికి కార్యరూపం తెచ్చిన వ్యక్తి రాజీవ్ గాంధి. శ్రీ పి.వి. నరసింహారావు గారి హయాములో చట్టం అయిందని చెబుతూ, 1994లో దీనికి సంబంధించి చట్ట కార్యక్రమం పూర్తి అయిన తర్వాత మన రాష్ట్రానికి అప్పటి నుంచి ఎవరు ముఖ్యమంత్రిగా ఉన్నారో, ప్రభుత్వం ఎవరిదో అందరికీ తెలిసిన విషయమే. వివరాల జోలికి పోను గానీ, మన గౌరవ ముఖ్యమంత్రి డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డి గారికి రెండు విధాలుగా, ఒకటి కాంగ్రెసు నాయకులు రాజీవ్ గాంధీ రూపకల్పన చేసిన స్థానిక సంస్థలను పటిష్టం చేసే కార్యక్రమం అమలు చేయాల్సిన బాధ్యత, రెండవది, గౌరవ ముఖ్యమంత్రి డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డి గారు అంతకు ముందు పి.సి.సి. అధ్యక్షులుగా ఉన్నపుడు గాని, సిఎల్‌పి నాయకులుగా ఉన్నపుడు గాని, స్థానిక

సంస్థలను ఆనాటి ప్రభుత్వ హయాములో నిర్వీర్యం చేస్తున్నారని, వాటిని పటిష్టం చేయాల్సిన బాధ్యత మా మీద ఉందని చెప్పిన డా.వై.ఎస్. రాజశేఖర రెడ్డి ఆనాడు ప్రతిపక్ష నాయకులు. అందువల్లనే ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టేక డిస్ట్రిక్ట్ ప్లానింగ్ కమిటీ (డిపిసి)ని ఫార్మేషను చేయాలని, స్థానిక సంస్థలకు సంబంధించి అది మంచి కార్యక్రమం అని అందరూ ఆమోదించాల్సిన కార్యక్రమం. ఇప్పటికీ కొన్ని రాష్ట్రాలలో డిపిసి ఫార్మ్ చేస్తే దానికి జిల్లా కలెక్టరు అధ్యక్షులుగా ఉన్నారు. కొన్ని చోట్ల రాష్ట్ర మంత్రి అధ్యక్షులుగా ఈనాటికీ ఉన్నారు. కాని మన రాష్ట్రంలో జడ్‌పి ఛైర్మన్‌లను అధ్యక్షులుగా పెట్టి, సభ్యులుగా మునిసిపల్ కార్పొరేటర్సును గాని, కౌన్సిలర్సును గాని, జడ్‌పిటిసి మెంబర్సును గాని పెట్టి, జిల్లాకు సంబంధించిన ప్రణాళికలను రూపొందించే కార్యక్రమం డిపిసి అమలు జరపబోతోంది. పంచాయతీరాజ్ తరపున మంత్రి శ్రీ జె.సి. దివాకర రెడ్డి గారు రాజశేఖర రెడ్డి గారి సహాయంతో మన రాష్ట్రంలో డిపిసి నెలకొల్పడం ఒక మంచి కార్యక్రమంగా చెబుతూ, అదే విధంగా, స్థానిక సంస్థలను పటిష్టం చేయాలని, క్రింది స్థాయిలో అధికారాలు ఇవ్వాలని చెబుతూ, ఇందిరమ్మ పథకంలో నిధులు డైవర్టు చేశారని చెబుతున్నారు.

ఈవేళ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ పథకం తీసుకోండి. ఈ పథకంలో గ్రామానికి సర్పంచి కమిటీకి అధ్యక్షులుగా ఉన్న మాట వాస్తవం. ఎంపిటిసిలు ఏ పార్టీ వారైనా కానివ్వండి వారు సభ్యులుగా ఉన్నారు. ఒక్కొక్క గ్రామంలో గృహ నిర్మాణ కార్యక్రమంలో 200 లేక 300 ఇళ్ల నిర్మాణం జరుగుతూ వుంటే దాదాపు కోటిన్నర వరకు ఆర్థిక పరమైన సహాయం అమలు జరుగుతోంది. ఏదో గ్రామ అధికారులు లిస్టులు తయారు చేస్తే సంతకాలు పెట్టడం, లేదా సంతకాలతో పని లేకుండా చేస్తున్నారనేది వాస్తవం కాదు. ఇందిరమ్మ పథకంలో గ్రామ సర్పంచికి, ఎంపిటిసి లకు ప్రధానమైన పాత్ర ఉందని సభా ముఖంగా చెబుతూ, కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఎన్‌ఆర్ఇజిపి కార్యక్రమం ప్రారంభించి రాష్ట్ర వ్యాప్తంగా కోట్లాది రూపాయలు గత సంవత్సరం 13 జిల్లాలలో అమలు చేయడం జరిగింది. ఈ సంవత్సరం మరో 6 జిల్లాలలో అమలు చేస్తూ, పేద ప్రజలకు, రైతాంగానికి సంబంధించి పని దినాలను కల్పిస్తూ హక్కు కల్పిస్తూ చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం చేసింది. గ్రామ పంచాయతీల ద్వారా ఎన్‌ఆర్ఇజిపి పనులకు సంబంధించి ప్రణాళిక తయారు చేసి, మండల పరిషత్తు, జిల్లా పరిషత్తుల ద్వారా అమలు చేసే విధానం ఉందని, పెద్ద ఎత్తున గ్రామాలలో ఎన్‌ఆర్ఇజిపి పనులు గాని, ఇందిరమ్మ కు సంబంధించిన పక్కా గృహాల పనులు గాని, పెన్షన్ల కార్యక్రమం గాని, రక్షిత మంచి నీటి పనులు గాని, లేదా స్కూలు భవనాల నిర్మాణానికి సంబంధించిన పనులు గాని, మహిళకు కావలసిన భవనాల గురించి గాని ఇందిరమ్మ కార్యక్రమం ద్వారా అమలు జరుగుతోంది. ఇదేదో నిధులు డైవర్టు చేస్తున్నారని కాదు. మూడు అంచెలుగా ఫస్టు ఫేజ్, సెకండ్ ఫేజ్, థర్డ్ ఫేజ్‌ల ద్వారా అన్ని గ్రామాలలో, పట్టణ ప్రాంతాలలోని అన్ని ఏరియాలలో సమగ్రమైన అభివృద్ధి చేయాలనే సంకల్పంతో డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డి గారు ఈ కార్యక్రమం చేపడుతున్నారని సభా ముఖంగా చెబుతున్నాను.

అదే విధంగా కొన్ని జీవోలు ఇష్యూ చేయడం జరిగింది. మెడికల్ అండ్ హెల్త్‌కి సంబంధించి గుంటూరులో చాలా ప్రతిష్ఠాత్మకమైన టీచింగ్ హాస్పిటల్ ఉంది. మెడికల్ కాలేజి. గవర్నమెంటు హాస్పిటల్‌కు సంబంధించిన ఎడ్వయిజరీ కమిటీకి గతంలో జిల్లా కలెక్టరు ఛైర్మన్. ఈవేళ జిల్లా పరిషత్తు ఛైర్మన్ దానికి ఛైర్మన్. అదే విధంగా మండల స్థాయిలో ప్రైమరీ హెల్తు సెంటర్సు అభివృద్ధి కమిటీకి మండల పరిషత్ అధ్యక్షులు ఛైర్మన్‌గా నియామకం చేస్తున్న పరిస్థితి. అదే విధంగా వ్యవసాయ శాఖ సంక్షేమానికి సంబంధించి అనేక జీవోలు ఇష్యూ చేయడం జరిగింది. ఈ దిశగా డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డి నాయకత్వంలో చేపడుతున్న కార్యక్రమాలకు సభాముఖంగా అభినందనలు తెలియజేస్తూ, సభ్యు లందరూ కోరుకునేది స్థానిక సంస్థలను

పటిష్టం చేయాలని, నిధులు ఇవ్వాలని, రాబోయే రోజులలో మిగతా కార్యక్రమాలను మరింత త్వరితగతిని చేయాలని ప్రార్థిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

మిస్టర్ ఛైర్మన్ : చర్చలో చాలా విషయాలు వచ్చాయి. మినిస్టరు గారు స్టేట్‌మెంటు ఇస్తారు. తర్వాత మీరు క్లారిఫికేషన్సు అడుగుదురు గాని.

శ్రీ కె. దిలీప్ కుమార్ : మాకు అవకాశం ఇవ్వండి. మా పార్టీకి అవకాశం ఇవ్వాలి.

( శ్రీ బి. మోహనరెడ్డి తమకు కూడా మాట్లాడే అవకాశం కల్పించాలని కోరారు.)

శ్రీ కె. దిలీప్ కుమార్ : ఐదు నిమిషాలు ఇవ్వండి. ఒక రాజకీయ పార్టీగా మా అభిప్రాయం చెప్పడానికి మాకు అవకాశం ఉంది.

శ్రీ కె. రోశయ్య : అధ్యక్షా, రెండు గంటల లోపు రిప్లయ్ కూడా అవుతుందని అనుకుంటే కంటిన్యూ చేయండి. లేకపోతే, మాకు 4 గంటలకు క్యాబినెట్ ఉంది. అందరి సలహాలు తీసుకుంటూ వారిని మాట్లాడించండి.

( శ్రీ కె. దిలీప్ కుమార్, శ్రీ బి. మోహన రెడ్డి తమకు అవకాశం ఇవ్వాలని కోరారు.)

శ్రీ కె. రోశయ్య : వారికి కూడా అవకాశం ఇవ్వండి.

మ.1.40

వారు అన్నట్లు కేవలం టీచర్స్, సమస్య మీద మాట్లాడడం కాదు. ఒక్కసారి ఎన్నికయిన తరువాత వారితో సమానమే వీరు కూడా. ఈ రోజు ఈ సబ్జక్ట్ పూర్తి కాదు కాబట్టి ఈ రోజుకు వాయిదా వేసి రేపు వారందరి చేత మాట్లాడించి జవాబు చెప్పించండి.

( అంతరాయం )

MR. CHAIRMAN : Now, the House is adjourned to meet again at 10-00 AM tomorrow.

**( The House then adjourned at 1-41 AM to meet again at 10-00 AM on Wednesday the 14th of November, 2007)**